సంపుటి : 78 సంచిక : 06 పుటలు : 52

# జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు మార్గశిర శుద్ధ చవితి
24-30 నవంబర్ 2025
వెల : ₹20/-



# ఉగ్రవాదానికి 'వైద్య' సేవలు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.




# శరణు ఘోషతో తెరుచుకున్న శబరిమల ఆలయం

నవంబర్ 17 ఆదివారం మండల, మకరవిళక్కు (మకర జ్యోతి) తీర్థయాత్రలో భాగంగా శబరిమలపై కొలువైన అయ్యప్ప స్వామి దేవస్థానం తలుపులు తెరుచుకున్నాయి. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు ప్రధాన అర్చకుడు కందరారు మహేశ్ సమక్షంలో ఆలయ తలుపులను తెరిచారు. ఆలయ పూజారి అరుణ్‌కుమార్ నంబూద్రి మూలవిరాట్టుకు ప్రారంభ పూజ చేశారు. సంప్రదాయబద్ధంగా పూజ ప్రారంభమైన తర్వాత శ్రీకోవిల్(గర్భగుడి) నుంచి తీసుకొనివచ్చిన జ్వాలను ఉపయోగించి పవిత్రమైన 18 మెట్ల వద్ద అధి(పవిత్రమైన అగ్ని)ని వెలిగించారు. ఆదివారమే ఆలయాన్ని తెరిచినప్పటికీ నవంబర్ 18 సోమవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి భక్తులను ఆలయంలోకి అనుమతించారు. 41 రోజుల మండల పూజ డిసెంబర్ 27న ముగుస్తుంది. అదే రోజు రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు. మళ్లీ డిసెంబర్ 30న మకరజ్యోతి కోసం ఆలయాన్ని తెరుస్తారు. జనవరి 14, 2026 న మకరజ్యోతి దర్శనం ఉంటుంది. అదే నెల 20న ఆలయాన్ని మూసివేస్తారు.

భక్తుల సమక్షంలో గర్భగుడిని తెరవడంతో ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. భక్తుల రద్దీని నియంత్రించడానికి అధికారులు వర్చువల్ క్యూ పద్ధతిని రోజువారీ యాత్రీకుల సంఖ్యను 70వేల నుంచి 90 వేలకు, స్పాట్ బుకింగ్ ద్వారా 20వేలకు పరిమితం చేశారు. మండలపూజా మహోత్సవం, మకరజ్యోతి సమయంలో ఆలయం తెల్లవారుజామున 3 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు తెరిచి ఉంటుంది. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది.









రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్
శతాబ్ది ఉత్సవాలు
నిర్వహించుకుంటున్న సందర్భంగా
స్వయంసేవకులందరికి శుభాకాంక్షలు

భారత రాజ్యాంగం
75 సంవత్సరాలు
పూర్తి చేసుకుంటున్న సందర్భంగా
శుభాకాంక్షలు

## తెలంగాణ రాష్ట్ర న్యాయవాద మిత్రులారా!

నమస్కారం.

మూడు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ సామాజికి అంశాలపట్ల అవగాహనతో నిరంతరం సామాజిక కార్యక్రమాలలో పాలు పంచుకుంటున్నన నేను కొద్ది రోజులలో జరగబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేయబోతున్నానని మీతో తెలియజేయుటకు సంతోషిస్తున్నాను.

మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా 5 మార్లు, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ తెలంగాణకి రెండవ పర్యాయం అధ్యక్షునిగా కొనసాగుతున్న నేను న్యాయవాద సంక్షేమం కొరకై 200 కోట్ల రూపాయలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సాధించేందుకు ప్రయత్నిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు, న్యాయవాద రక్షణ చట్టం అమలుకు మరియు సెక్షన్ 35(3) - బిఎన్ఎస్ఎస్ (41ఏ-సిఆర్‌పిసి) అమెండ్‌మెంటుకు నేను చేస్తున్న పోరాటం మీకందరికీ తెలిసిందే.

**మిత్రులారా!**

గతంలో జాతీయ భావాలతో మమేకమై విద్యార్థి దశనుండే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో పనిచేసిన అనుభవం, సామాజిక అంశాలపై కలిగిన అవగాహనతోనే నేడు ఈ సమస్యలపై పోరాడే శక్తిని, యుక్తిని పొంది అనేక విజయాలను సాధించాను. కావున అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులకు సేవ చేయాలనే బలమైన సంకల్పంతో రాబోవు స్టేట్ బార్ కౌన్సిల్ ఎలక్షన్స్‌లో పోటీ చేస్తున్నాను. మీ సంపూర్ణ మద్దతుతో విజయం సాధిస్తాననే నమ్మకం బలంగా వున్నది. కాబట్టి మీ అమూల్యమైన ఫస్ట్ **(1-ONE)** ప్రిఫరెన్షియనల్ ఓటు వేసి నన్ను గెలిపించగలరని కోరుతున్నాను.
















## అనంత రెడ్డి, అడ్వకేట్

మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్
ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ తెలంగాణ ప్రెసిడెంట్
Phone: 9440352682, 9848577771

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | – |
| సబ్ ఎడిటర్ : | – | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000    సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140535, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

**ఎన్**డీఏకు భారీ ఓట్లు, సీట్లు అన్న గణాంకాల కోణం నుంచి బిహార్ ఫలితాలను చూడడం హ్రస్వదృష్టి అనిపించుకుంటుంది. 243 స్థానాలకు గాను ఎన్‌డీఏకు 202 స్థానాలు ఇచ్చిన బిహార్ ఓటర్, విపక్షానికి 35 స్థానాలు పడేసి నోరెత్తకుండా చేశాడు. ఎన్నికలు సర్వేలు వేసిన అంచనాలకు ఫలితాలు సుదూరంగా ఉన్నాయి. కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్ చెట్టపట్టాలేసుకుని నడిపిస్తున్నది మహాగఠ్ బంధన్. కానీ అందులో లేనిదే బంధం. ఢిల్లీ పీఠం రాహుల్‌కీ, బిహార్ పీఠం తేజస్వికీ దక్కాలన్న ఒకే ఒక్క దురాశ తప్ప మరొక ఎజెండా దుర్భిణీ వేసినా కానరాదు. ఈ అవినీతి కూపాలకి, ఈ రాజకీయ పాపాల కలయికకి కమ్యూనిస్టులు మద్దతు ఇవ్వడం మరొక వికృతి. ఇవన్నీ ప్రగతిశీల శక్తులట!

ఫలితాలకు ముందు ఓట్‌చోరీ, అవి వెలువడినాక ఓట్‌చోరీ. ఆ పాచి పాటే పాడుతున్నారు బీజేపీ వ్యతిరేకులు. నిజం ఏమిటి? కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్ బిహార్‌ను మూడు దశాబ్దాలు వెనక్కి నెట్టాయి. అయోధ్య రథయాత్రను రాష్ట్ర సరిహద్దులలో నిలిపివేసిన వీర సెక్యులర్‌నని అనుకోవడం మొదలు, ఈ ఎన్నికల ప్రచార వేళ ఛాత్‌పూజను విమర్శించడం వరకు ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్‌యాదవ్ బుజ్జగింపు బురదను బాహాటంగా పూసుకుంటూ తమాషా చేస్తూనే ఉన్నారు. అత్యవసర పరిస్థితి కాలంలో జేపీ సంపూర్ణ విప్లవంలో పాల్గొని, తరువాత సంపూర్ణ అవినీతిపరుడిగా నిలబడిన అధమాధమ రాజకీయవేత్త లాలూ. ముస్లిం–యాదవ కూడికతో అధికారం సాధించడం శాశ్వత సూత్రమని నమ్ముకున్న మూఢుడు. ఈయన రాజకీయ వారసుడే తేజస్వీ యాదవ్. కాంగ్రెస్ వంటి జాతీయ తోక పార్టీ కూడా తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించడానికి బేజారెత్తిపోయిందంటేనే వీళ్ల ఘనత అర్థమవుతుంది. తేజస్వీ రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా జనం నమ్మలేదు. బిహార్ ఓటరు సరైన నిర్ణయం తీసుకోలేదంటూ కాంగ్రెస్ తింగరి మాటలు మాట్లాడినా బిహార్ ఓటర్లకు వారి భయం వారికి ఉంది. ఇప్పటికే 'ఉద్యోగానికి– భూమి' కేసు నడుస్తున్నది. లాలూ తనయుడే కాబట్టి రేపు కూడా ప్రతి ఉద్యోగానికి భూమి అడిగి తీరతారని గాఢంగా నమ్మినట్టే ఉంది బిహార్ జనత. మద్య నిషేధం తొలగిస్తానని ప్రకటించిన ఘనుడు కూడా తేజస్వీయే.

**శాలివాహన 1947 శ్రీ విశ్వావసు మార్గశిర శుద్ధ చవితి**

## లోపలి పేజీలలో...




6లో

ముఖపత్ర కథనం

**ఉగ్రవాదానికి 'వైద్య' సేవలు**

ధారావాహిక నవల

**గణపతిదేవుడు**

– మత్తి భానుమూర్తి



20లో

తీర్పు

**ఎన్‌డీఏ గెలుపు సహజ పరిణామం**



12లో

# జాగృతి

## సంపాదకీయం


# అనివార్య ఓటమి

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ‘జంగిల్ రాజ్‌ను ఎన్నుకుంటారా? తుపాకీ రాజ్యం మళ్లీ తెచ్చుకుంటారా?’ అంటూ సంధించిన ప్రశ్న ఓటర్లను ఎక్కడ తాకాలో అక్కడే తాకింది. పొరపాటున ఆర్‌జేడీ నెగ్గితే ముఖ్యమంత్రి పీఠం అధిరోహించే అవకాశాలు ఉన్నది తేజస్వీకే. కానీ భూమికి ఉద్యోగం, దాణా అవినీతి వంటి ఎన్నో కేసులలో ఇప్పటికీ తేజస్వి సహా, ఆయనను కన్న పుణ్యదంపతులు, మాజీ ముఖ్యమంత్రులు లాలూ, రబడీదేవి కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. అయినా వీళ్లకే ముఖ్యమంత్రి పీఠం అర్హత ఉందని మిగిలిన చిల్లర పార్టీలు నమ్మడానికి కారణం, బీజేపీ ఎడల వారికి ఉన్న గుడ్డి వ్యతిరేకత. ఇంకా, అద్వాణీ రథయాత్రను ఆపేసిన వీర సెక్యులరిస్టులని నమ్మడం. పార్లమెంట్‌లో, అసెంబ్లీలో లాలూ కూసిన కూతలు, పదవులలో సాగించిన మేతలు జనం మరచిపోరు. ‘గడ్డి’ తిన్నందుకు లాలూకు ఐదేళ్లు, మరొక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రముఖుడు జగన్నాథ్ మిశ్రా, జేడీయూ మాజీ ఎంపీ జగదీశ్ శర్మకు నాలుగేళ్ల వంతున జైలు శిక్ష పడింది. అయినా బెయిల్ మీద బయటకు వచ్చి నిస్సిగ్గుగా రాజకీయాలు నడుపుతున్నారు లాలూ. మహిళా బిల్లులో జరిగిన దారుణ జాప్యానికి కారణం పార్లమెంటుకు నరకం చూపించిన యాదవ ద్వయం (లాలూ, ములాయం) కారణమని ఎవరైనా చెప్పగలరు.

నిజానికి బీజేపీ గెలుపుపై ధీమాతో మాత్రమే ఉంది. కానీ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి పార్టీ ఓటమి గురించి ఉన్న అంచనాలు బీజేపీ గెలుపు ధీమా కంటే వేయి రెట్లు ఎక్కువగా కనిపించాయి. ఓట్‌చోరీ అంటూ ఆయన వేసిన వీరంగం ఎంత జుగుప్సాకరం! ఈ సంవత్సరం ఆగస్ట్ 17న మొదలుపెట్టి 17 రోజుల పాటు, 20 జిల్లాల వరకు ఈ ఓట్ చోరీ యాత్ర లేదా ఓటర్ అధికారి యాత్ర నిర్వహించారాయన. ఎన్ని నీచమైన ఆరోపణలు చేశారు? ఇంత చేసినా కనీసం ఒక్క ఓటరు కూడా ఆయన ఆయాసాన్ని గమనించనే లేదని ఫలితాలు ఢంకా బజాయిస్తున్నాయి. కాంగ్రెస్ లేదా మహాగఠ్ బంధన్ విజయం సాధించలేవు కాబట్టి, రాష్ట్రంలో బిహార్ యువత జెన్‌జెడ్ అల్లకల్లోలం ఆలస్యం లేకుండా దిగుమతి చేయాలని, చేస్తారని దింపుడు కళ్లం ఆశతో చూసిన పచ్చి భారత వ్యతిరేకి రాహుల్. ఎస్ఐఆర్‌ను ఎందుకు ప్రతిఘటిస్తున్నారో ఈనాటికీ స్పష్టమైన వివరణ ఇవ్వలేని కిరాయి ఆందోళనకారుడు. తన భారత వ్యతిరేక ధోరణిని ప్రజలు గమనించలేదని రాహుల్ అనుకుంటూ ఉంటే, అదెంత పొరపాటో ఈ ఎన్నికలు మళ్లీ రుజువు చేశాయి. గాంధీ–నెహ్రూ కుటుంబ మహోన్నత వారసత్వం తీసుకున్న రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ చూసిన 95వ ఓటమిగా బిహార్ ఫలితాలు వినుతికెక్కాయి.

భారీగా పారితోషికాలు స్వీకరించి రాజకీయ పార్టీలకు అలవోకగా గెలుపు చిట్కాలు రాల్చగలరే గానీ, సొంత పార్టీ జనసురాజ్ నెగ్గడానికి ప్రశాంత్ కిశోర్ పథకాలు రచించలేకపోయారు. ఆయన నిబద్ధత వజ్రసదృశమైనదని భావించాలి. తన పార్టీ గెలుపు కోసం తనకు తాను పారితోషికం సమర్పించుకోలేరు కాబట్టి గెలుపు వ్యూహాలు ఊడిపడలేదనే అనుకోవాలి.

ఈ ఎన్నికలు అవినీతి బురద గుంటలకీ, నదుల స్వచ్ఛత ఉద్యమానికీ నడుమ జరిగిన పోటీ. ఆటవిక న్యాయానికీ, అందరికీ న్యాయం నినాదానికీ మధ్య జరిగిన సమరం. కుటుంబమే పరమావధిగా ఉన్న యాదవ–ముస్లిం ఓట్ల బావి కప్పలకీ, ఆకాశమే హద్దుగా దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న శక్తులకీ నడుమ జరిగిన సమరం. ఇందులో కులోన్మాదశక్తులు, దేశ వ్యతిరేక శక్తులు మట్టి కరిచాయి. ఇది చాలదని అనిపిస్తున్నది. రాహుల్‌కు ఇంతకు మించి, ఇంతకంటే భిన్నమైన గుణపాఠం అవసరం. రాహుల్ ఓట్‌చోరీ తమాషాలు కట్టిపెట్టి నిజమైన విపక్షనేతగా వ్యవహరించడం మొదలుపెట్టాలి. బిహార్‌లో ఎన్‌డీఏ విజయం నిర్మాణాత్మకమైనదని గుర్తించాలి. ★

24 నవంబర్ 2025, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



40లో

కథ

**పందు చేప**

– దాట్ల దేవదానం రాజు

వ్యంగ్యం





| | | |
|---|---|---|
| దేశాన్ని కుదిపేస్తున్న “వైట్‌కాలర్” ఉగ్రవాదం (జాతీయం) | - | 14 |
| నోటు పోయే.. ఓటూ పాయే! (తెలంగాణ) | - | 18 |
| ప్రవాస భారతీయుల జోరు.. ట్రంప్ బేజారు..! (అంతర్జాతీయం) | - | 24 |
| నటప్రపూర్ణిమ (మహిళ) | - | 26 |
| ఆర్థిక పాలనకు సరైన నమూనా కావాలి! (ప్రతిపాదన) | - | 28 |
| ఆర్ఎస్ఎస్ వారిది నిస్వార్థ సేవ (ఆర్ఎస్ఎస్–100) | - | 29 |
| నాటి బిర్సా కృషే నేటి గిరిపుత్రులకు లబ్ధి (ఆంధ్రప్రదేశ్) | - | 36 |
| మన్ను నుంచి మిన్ను దాక... (అందెశ్రీకి నివాళి) | - | 37 |
| భారత క్రికెట్ రాణి... శ్రీచరణి! (క్రీడ) | - | 39 |
| కాంతి విహీనంగా ‘కాంత’ (సినిమా) | - | 43 |



నవంబర్ 10న దేశ రాజధానిలో ఎర్రకోట దగ్గర సంభవించిన పేలుడు అనూహ్యమైన కొన్ని డెసిబల్స్‌ను దట్టించుకుని జాతిని ఉలిక్కిపడేటట్టు చేసింది. ఇందుకు కారణం– దాదాపు దశాబ్దకాలంగా దేశంలో పేలుళ్లు వినపడలేదు. అందుకే ఎర్రకోట పేలుడు మరింత భయానకంగా చెవులను




ఎర్రకోట నుంచి ఏటా ఆగస్ట్ 15 సందర్భంగా ప్రధాని ప్రసంగించే చోటుకు సమీపంలోనే, ఒకటో నెంబర్ గేటు దగ్గర పేలుడు సంభవించింది. ఈ పేలుడు వెనుక జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ ఉందని నిర్ధారణ అయ్యింది. పాకిస్తాన్ హస్తం గురించి స్పష్టం కావలసి ఉంది. పేలుడుకు బాధ్యత తమదేనని ఏ సంస్థా ప్రకటించుకోలేదు. భూటాన్‌లో ప్రధాని ఇచ్చిన ప్రకటనలో ‘కుట్రదారులు’ అన్న పదం ఉపయోగించారు. అమెరికా, ఇరాన్, భూటాన్, శ్రీలంక తదితర దేశాలు ఈ పేలుడు కుట్రను ఖండించి, మృతుల కుటుంబాల వారికి సానుభూతి ప్రకటించాయి. ఐ20 కారులో అమర్చిన ప్రాణాంతక పేలుడు సామగ్రి పేలి 15 మంది (నవంబర్ 18 వరకు) చనిపోయారు, 20 మంది వరకు గాయపడ్డారు. ఈ ‘ఆపరేషన్’ యావత్తు ఒక వైద్యుడి నిర్వాకమే. పది అగ్నిమాపక యంత్రాలు వచ్చి, సమీపంలోని కార్లను చుట్టుముట్టిన మంటలను ఆర్పవలసి వచ్చింది. తీవ్రత, తీరుతెన్నులు పాత



తాకింది. ఆ రోజు సాయంత్రం, సుభాష్ మార్గ్‌లో 6.52 ప్రాంతంలో జరిగిన పేలుడుతో పాటు చాలా కొత్త కోణాలు వినిపించాయి. ఇంకా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. తవ్విన కొద్దీ అవి కనిపిస్తూనే ఉన్నాయి. పేలుడు శకలాలంత పదునైన కొత్త పదాలు ఎగిరొచ్చి జాతిని తాకాయి. అందులో మొదటిది 'వైట్‌కాలర్ టెర్రర్'. అంటే చదువుకున్న ఉగ్రవాదులు. ఇంతకాలం చదువుకోని మొరటు మతోన్మాదులు రక్తపాతం సృష్టిస్తే, ఇప్పుడు ఇస్లాం మతోన్మాదం తలకెక్కిన విద్యావంతులు ఆ విధ్వంసక కార్యక్రమాన్ని వాళ్ల చేతులలోకి తీసుకున్నారు. హరియాణాలో మైనారిటీ సంస్థగా పేరున్న అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం లోని వైద్య కళాశాల ఉగ్రవాదులను తయారు చేసే కర్మాగారంగా యథేచ్ఛగా పనిచేస్తున్న సంగతి బయటపడింది. పర పురుషుడి కంటపడకుండా నిరంతరం తమ స్త్రీలను బురఖాల వెనుక ఉంచే ముస్లిం మతోన్మాద ఛాందసులు, ఇప్పుడు వారికి ఎదుటి మతస్థులను వెంటాడి చంపే పద్ధతులలో తర్ఫీదు ఇస్తున్నారు.

# దానికి 'వైద్య' సేవలు



పేలుళ్లకి చాలా భిన్నంగా ఉన్నట్టు వార్తలు వచ్చాయి.

**పట్టించిన శ్రీనగర్ పోస్టర్**

ఫరీదాబాద్ ముస్లిం వైద్య విశ్వవిద్యాలయం అల్ ఫలాహ్ కేంద్రంగా జరిగిన ఈ దారుణ కుట్ర బయటపడిన తీరు విస్మయం కలిగిస్తుంది. శ్రీనగర్‌లో కనిపించిన జైషే మహమ్మద్ అనుకూల పోస్టర్లు ఈ కుట్ర మూలాలను పట్టించాయి. ఈ సంవత్సరం అక్టోబర్ మధ్యలో జైషే పేరుతోనే శ్రీనగర్‌లోని నవగావ్‌లో కొన్ని పోస్టర్లు కనిపించాయి. భద్రతా దళాల మీద, కశ్మీరీయేతరుల మీద దాడులు జరుగుతాయంటూ బెదిరించే రాతలు వాటిలో ఉన్నాయి. దీనితో నిఘా వ్యవస్థలు అప్రమత్తమై సీసీ ఫుటేజ్ క్షుణ్ణంగా పరిశీలించి ఆరిఫ్ నిసార్ దార్, యూసిర్ ఉల్ అష్రాఫ్, మసూద్ అహమ్మద్ దార్ అనే ముగ్గురిని అరెస్టు చేశారు. వీళ్లని ప్రశ్నించిన తరువాత మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్‌ను అరెస్టు చేశారు. ఎర్రకోట కారు పేలుడులో ఉన్న డాక్టర్ ఉమర్‌ను ఉగ్రవాదిగా మార్చినవాడు ఇతడే. సోఫియాన్‌కు చెందిన ఇతడు







డాక్టర్ ఉమర్

పారా మెడికల్ ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ చేశాడు. ప్రస్తుతం ముస్లిం మత గురువుగా, ఉగ్రవాద మూకల ప్రచారం కార్యక్రమాలు జమిలీగా నిర్వహిస్తున్నాడు. ఇతడి దగ్గర దొరికిన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర అధునాతన పరికరాలు, సమాచారం చూశాక జాతీయ అంతర్జాతీయ స్థాయి కుట్ర జరుగుతున్నట్టు ఆధారాలు దొరికాయి. దీనితో దర్యాప్తు శ్రీనగర్ నుంచి హరియాణాలోని ఫరీదాబాద్‌కు విస్తరించవలసి వచ్చింది. అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో 2900 కిలోల పేలుడు పదార్థాలు (అమ్మోనియం నైట్రేట్, పొటాసియం నైట్రేట్, సల్ఫర్) పట్టుబడ్డాయి. ఇదే జాతిని కలత పెట్టింది.

అయోధ్యలో బాబ్రీ కట్టడం కూలి 32 సంవత్సరాలు అయింది కాబట్టి, 32 పాత కార్లలో పేలుడు పదార్థాలు ఉంచి దేశం నలుమూలలా విస్ఫోటనాలు జరిపించాలన్నదే మరొక వినూత్న విధ్వంసక యోచన. అందులో మొదటి ప్రయత్నం ఈ ఆగస్ట్ 15న విఫలమయింది. రెండో ప్రయత్నం జనవరి 26న జరపాలని అనుకుంటున్న తరుణంలో కుట్రంతా బయటపడింది.

**బాబ్రీ కూల్చివేతకు ప్రతీకారం కూడా**

అయోధ్యలో బాబ్రీ కట్టడం కూలి 32 సంవత్సరాలు అయింది కాబట్టి, 32 పాత కార్లలో పేలుడు పదార్థాలు ఉంచి దేశం నలుమూలలా విస్ఫోటనాలు జరిపించాలన్నదే మరొక వినూత్న విధ్వంసక యోచన. అందులో మొదటి ప్రయత్నం ఈ ఆగస్ట్ 15న విఫలమయింది. రెండో ప్రయత్నం జనవరి 26న జరపాలని అనుకుంటున్న తరుణంలో కుట్రంతా బయటపడింది. ఈ పథకానికే డి-6 అని పేరు. ఆగస్ట్ 15న విఫలమయినది, ప్లాన్ ఎ. ఇప్పుడు విఫలమైనది- ప్లాన్ బి. అరెస్టులు జరుగుతూనే ఉన్నాయి. కొత్త విషయాలు బయటపడుతున్నాయి. ప్రతి విషయం ఒక విస్ఫోటన శకలమే. ఉగ్రవాదులు నోరు విప్పుతుంటే ఉదారవాదులు నోరు వెళ్ల బెట్టవలసి వస్తున్నది. ఉగ్రవాదం ఏదైనా దానికి మతం లేదన్న వెర్రిమొర్రి వాదనలకు ఇక శాశ్వతంగా తెర పడక తప్పదు. బాబ్రీ కట్టడం కూల్చివేత 32 ఏళ్ల సందర్భాన్నే వాళ్లు ఎందుకు ఎంచుకున్నారు? ఈ కేసుతో సంబంధం లేదని ఇప్పటికి అనుకున్నా, హైదరాబాద్‌లో అరెస్టయిన డాక్టర్ ఒకరు ఆముదం గింజల ద్వారా తయారు చేసిన విషం ప్రయోగించాలనుకున్నది ఎక్కడ? మంచినీటిలో, హిందూ దేవాలయాలలో తయారు చేసే ప్రసాదాలలో. ఇవన్నీ విన్న తరువాత కూడా సెక్యులర్ దివాంధులు ఉగ్రవాదానికి మతం కోణం లేదని వాగితే పాకిస్తాన్ భక్తులుగానే చూడవలసి వస్తుంది. అంటే ఈ దేశానికి హితులు కారనే చెప్పడం. ఫరీదాబాద్ అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం ఈ కుట్రదారులందరికీ స్వర్గ ధామంగా పనిచేసింది. దీని నిర్మాతల గత చరిత్ర కూడా ఎంతో ఘనమైనది. ఇప్పుడు సర్వం కోల్పోయింది. విద్యార్థుల భవిష్యత్తు పూర్తిగా చీకటితో నిండింది.

**హమాస్ బాట పడుతున్న జైష్**

నవంబర్ 17న జాతీయ దర్యాప్తు సంస్థ మరొక కశ్మీర్ వాసిని ఈ కేసుకు సంబంధించి అరెస్టు చేసింది. ఇతడి పేరు జసీర్ బలాల్ వానీ. ఇతడినే దానిష్ అని కూడా పిలుస్తారు. అనంతనాగ్ జిల్లాలోని ఖ్వాజీగుండ్ ప్రాంతం వాడు. ఇతడు వెల్లడించిన వివరాలు మరీ ప్రమాదకరంగా ఉన్నాయి. భారత్ మీద పగబట్టిన ఇస్లామిక్ తీవ్రవాదులు హమాస్ (పాలస్తీనా ఉగ్రసంస్థ) బాట పట్టబోతున్నారని అర్థమవుతుంది. డ్రోన్ల సాయంతో ఉగ్రదాడులు నిర్వహించాలని పథకం వేశారని ఇతడు వెల్లడించాడు. ఎర్రకోట కారు పేలుడు నిర్వహించిన డాక్టర్ ఉమర్ ప్రధాన అనుచరుడు ఇతడు. డ్రోన్‌లకు చిన్నవే అయినా శక్తిమంతమైన బాంబులు, కెమేరా, బ్యాటరీ అమర్చి జనసమ్మర్దం కలిగిన ప్రదేశాలలో పేల్చి వేస్తారు. అయితే ఈ ప్రయత్నం కూడా ఫరీదాబాద్ వైద్యుల అరెస్టుతో విఫలమయింది. ఇప్పుడు చాలామంది పరారీలో ఉన్నారు.

**నాలుగేళ్లుగా సాగుతున్న కుట్ర**

ఈ కుట్ర నాలుగేళ్లుగా సాగుతోందని అరెస్టయిన వైద్య శిఖామణులు బయటపెట్టారు. 32 కార్లతో విధ్వంసానికి అదనంగా కాబోలు, దేశవ్యాప్తంగా ఆరు నగరాలలో పేలుళ్లు ఏకకాలంలో జరపాలన్నది కూడా ఉగ్ర వైద్యుల మరొక కుట్రగా తెలిసింది. దీనికి ఆద్యుడు ఎర్రకోట వద్ద కారు పేలుడులో చనిపోయిన డాక్టర్ ఉమర్ నబీ. పుల్వామా ప్రాంతానికి చెందిన ఇతడు శ్రీనగర్‌లో ఒక క్లినిక్ నడిపేవాడు. అక్కడికే తన కుమారుడిని తీసుకుని

ఇమామ్ ఇర్ఫాన్ అహమ్మద్ వైద్యం కోసం ఆ క్లినిక్‌కు వచ్చాడు. పరిచయం పెరిగి ఇర్ఫాన్ డాక్టర్ ఉమర్‌ను ఉగ్రవాదం వైపు నెట్టాడు. శ్రీనగర్ నుంచి ఫరీదా బాద్‌లోని అల్ ఫలాహ్ వైద్య కళాశాలలో చేరి, తోటి వైద్యులను కూడా ఉగ్రవాదులుగా మార్చాడు. మహిళా డాక్టర్ షాహీన్ సహా, ఆ వైద్యులంతా 2021లో కశ్మీర్‌లోనే జైషే మహమ్మద్ నెట్‌వర్క్ సభ్యులను కలుసుకున్నారని వీరి డైరీలు, డిజిటల్ వివరాల ద్వారా వెల్లడైంది. ఆ మరుసటి ఏడాది టర్కీ వెళ్లి జైషే మహమ్మద్ విదేశీ కార్యకలాపాలు నిర్వహించే అబూ ఉక్సాను కలుసుకున్నారు. ఆ సంవత్సరమే హవాలా ద్వారా రూ. 20 లక్షల సేకరించారు. ఎట్టకేలకు డిసెంబర్ 6న విధ్వంసానికి తేదీ నిర్ణయించుకున్నారు.

ఈ కుట్ర మూలాలు కశ్మీర్‌లోనే ఎక్కువ బయటపడ్డాయి. అక్టోబర్‌లోనే డాక్టర్ అదిల్ అహ్మద్ రాథేర్ కూడా అరెస్టయ్యారు. ఈయనను ప్రశ్నించినప్పుడే ఫరీదాబాద్ వైద్య కళాశాలలో పనిచేసే ముజామ్మిల్ గనీ పేరు బయటకు వచ్చింది. ముజామ్మిల్ అరెస్టుతోనే 2900 కిలోల పేలుడు పదార్థాల వివరాలు తెలిశాయి. ఇతడి కారులో దొరికిన ఏకే 47 తుపాకీ డాక్టర్ షాహీన్ షాహిదీ గురించిన కూపీ ఇచ్చింది. ఈమె అరెస్టయిన కొద్దిసేపటికే డాక్టర్ ఉమార్ ఉన్ నబీ ఐ20 కారులో పేలుడు పదార్థాలు వేసుకుని, ఫరీదాబాద్ నుంచి ఢిల్లీ వచ్చాడు. ఈయన కూడా అల్ ఫలాహ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నవాడే. డాక్టర్ షాహీన్‌తో పరిచయం కలిగిన కాన్పూర్ హృద్రోగ నిపుణుడు డాక్టర్ ఆరీఫ్‌ను కూడా తరువాత అరెస్టు చేసి ప్రశ్నించారు. ఇంకొక అనుమానితుడు డాక్టర్ నిసార్ ఉల్ హసన్. ఇతడిని జమ్ముకశ్మీర్ ప్రభుత్వ యంత్రాంగం బహిష్కరిస్తే, అల్ ఫలాహ్ ఆశ్రయం ఇచ్చింది. ప్రస్తుతం ఇతడు ఆఫ్ఘనిస్తాన్‌కు పారిపోయి ఉంటాడని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. ఆ క్రమంలో హసన్‌పై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని కోరుతూ జమ్మూ కశ్మీర్ పోలీసులు ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించారు. అల్ ఫలాహ్ వైద్య కళాశాలలో ఇంతవరకు దర్యాప్తు సంస్థలు 70 మందిని ప్రశ్నించారు. ఇందులో రెసిడెంట్ డాక్టర్లు, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు కూడా ఉన్నారు. డాక్టర్ ఉమర్ ఉన్ నబీ, డాక్టర్ గనీ ఎప్పుడూ కళాశాలలో కనిపించేవారే కాదని, వాళు అసలు వైద్యులేనా అని ప్రశ్నించుకోవలసి వచ్చేదని, బోధనకు సంబంధించి ఎలాంటి నైపుణ్యం వాళ్లలో ఉండేది కాదని నాలుగో సంవత్సరం వైద్య విద్యార్థి ఒకరు చెప్పారు. ఇందుకు కుట్ర కూడా ఈ కళాశాలలోనే 17 నెంబర్ భవనంలో 13వ నెంబర్ గదిలో జరిగిందని తేలింది. ఇంత నీచత్వంతో నడుస్తున్న ఈ కళాశాలకు మిగిలిన అనుమతులు, వ్యవహారాలు సజావుగా ఉన్నాయా అని, ఇది చట్టబద్ధంగా నడిచే సంస్థేనా అని ప్రశ్నించుకోవడం వ్యర్థం. అన్నీ లొసుగులే.

**డాక్టర్లు ఉగ్రవాదులయ్యారా?**

'ఇవాళ ముస్లింలకు ప్రధానంగా ఎవరి వల్ల హాని జరుగుతున్నదంటే ముస్లిం ఉగ్రవాదుల వల్లనే. మల్లెపూల వంటి దుస్తులలో కనిపించే వైద్యులు కూడా మతోన్మాదులుగా మారిపోగలరు. చదువుకున్న వాళ్లు కూడా ఉగ్రవాదులుగా మారిపోతున్నారు'. నవంబర్ 10 ఢిల్లీ పేలుడు వెనుక వైద్యుల రూపంలో ఉన్న ఉగ్రవాదులు ఉన్నారని వెల్లడి కావడంతో ప్రవాసంలో గడుపుతున్న బాంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ చేసిన వ్యాఖ్యలివి. ముస్లింలలో చదువుకున్న వారు కూడా ఉగ్రవాదులుగా మారగలరని ఆమె అన్నారు.

**ఉమర్ 'షూబాంబర్' కావచ్చు**

ప్రాణాంతక పేలుడు పదార్థాలతో కారు నడిపి పదమూడు మందిని పొట్టన పెట్టుకున్నవాడే డాక్టర్ ఉమర్ మహమ్మద్. ఇతడే ఉమరన్నబి. ఇతడి డీఎన్ఏ, తల్లి డీఎన్ఏతో సరిపోయింది. కశ్మీర్ లోయలో పుల్వామా దగ్గరి కోలి అనే గ్రామంలో ఉన్న డాక్టర్ ఉమర్ ఇంటిని భద్రతాదళాలు కూల్చి వేశాయి. అయితే ఇది అన్యాయమని, కుటుంబ సభ్యులన క్షోభ పెట్టరాదని పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మొసలి కన్నీరు కార్చారు. కానీ ఢిల్లీ పేలుడులో బయటపడిన ఒక ఆధారం కొత్త వ్యూహం గురించి బయటపెట్టింది. ఉమర్ 'షూబాంబర్' అయి ఉంటాడా అన్న ప్రశ్న దర్యాప్తు బృందాలకు వచ్చింది. ఇలాంటి ప్రయత్నం పారిస్ నుంచి



ఘటనాస్థలిలో అమిత్‌షా

ఇంకా ఆమె, విజ్ఞానశాస్త్రం చదువుతున్నా కూడా వారిలో మానవత్వం అంకురించడం లేదు. ఎందుకంటే విజ్ఞానశాస్త్రంతో పాటుగా ఖురాన్ కూడా చదువుతారు. విజ్ఞానశాస్త్రం ప్రాణాలు రక్షించమంటుంది. ఇస్లాం ప్రాణాలు తీయమని చెబుతుంది. విజ్ఞానశాస్త్రం ఇహలోకంలో విలాసాలకు హామీ ఇస్తుంది. కానీ ఇస్లాం పరలోకంలోని సౌఖ్యాల గురించి భ్రమలు గుప్పిస్తుంది. అసలు మరణానంతర జీవితమే ఘనమైనదని బోధిస్తూ ఉంటుంది. ఇదీ, ఆమె వ్యాఖ్య. నిజమే, పదుల సంఖ్యలో వైద్యులే కాదు, ఈ కుట్రలో వైద్య, ఇంజనీరింగ్ చదివిన 22 మంది వృత్తి నిపుణుల పాత్ర ఉందని తేలింది. ముస్లింలంతా ఉగ్రవాదులు కారు. దీనిని అంగీకరిద్దాం. కానీ ఏ ఉగ్రవాద కుట్ర బయటపడినా, ఉగ్రవాద చర్య జరిగినా దాని వెనుక కనిపిస్తున్నది మాత్రం ముస్లింలేనన్నది ప్రపంచం ఒప్పుకోవాలి.

మియామీ వెళుతున్న విమానంలో రిచర్డ్ రీయడ్ అనే వాడు చేశాడు. టీఏటీపీ అనే పిలిచే ప్రాణాంతక పదార్థాలను పేల్చడానికి అతడు ప్రయత్నించినా విఫలమయింది. ఢిల్లీలో పేలిన కారు సీటు కింద దొరికిన బూటులో లోహంతో చేసిన ఒక పరికరం కనిపించింది. అదే పేలుడుకు ఉపయోగించి ఉంటాడని దర్యాప్తు సంస్థలు అనుమానం. ఈ పేలుడుకు అదే ట్రిగ్గర్‌లా పని చేసి ఉంటుందని అనుకుంటున్నారు. దీనికి తోడు పేలుడు తర్వాత అతడి కాలిచీలమండ తెగిపడి ఉండటంతో అతడు షూబాంబర్‌గా వ్యవహరించాడనే నిర్ధారణకు దర్యాప్తు అధికారులు చేరుకున్నారు.

వేల సంఖ్యలో మరణాలను కోరుకున్న ఈ దారుణ మారణకాండకు వ్యూహమంతా ముస్లింలే నడిపే వైద్య కళాశాల కేంద్రంగా జరిగింది. హరియాణాలోని ఫరీదాబాద్‌కు సమీపంలోని ఉన్న



ఈ కళాశాలలోనే డాక్టర్ ముజుమ్మల్ అహ్మద్ గనాయ్, డాక్టర్ అదీల్ రాథర్‌లను ఉమర్ కలుసుకున్నాడు. ప్రస్తుతం ఈ వైద్య, ఇంజనీరింగ్ కళాశాల వ్యవహారాలన్నిటిని నిఘూవర్గాలు వెలికి తీస్తున్నాయి. వైద్య వృత్తిలో ఉన్న ముస్లింలను ఉగ్రవాదులుగా మార్చే కుట్ర ప్రబలంగానే జరుగుతున్నట్టు ఈ ఘటనతో వెల్లడయింది.

**ఉగ్రవాదం వైపునకు ముస్లిం మహిళలు?**

మహిళలకు ఇస్లాం హక్కులు ఇవ్వదు. కానీ జిహాద్‌లో సగభాగం ఇవ్వడానికి ఇప్పుడు సిద్ధపడింది. అల్ ఫలాహ్ (ఫరీదాబాద్ కాలేజీ)లోనే పనిచేస్తున్న డాక్టర్ షాహీనా షాహిద్ ఇందుకు ఉదాహరణ. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే జైష్ ఏ మహమ్మద్ ఉగ్ర సంస్థ మహిళా విభాగంతో ఈమెకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఢిల్లీ పేలుడుతో సంబంధం ఉన్న ఉగ్రవాద ముఠాకు రూ. 20 లక్షలు విరాళాలు సేకరించిపెట్టినదామె. ఈమె నేపథ్యం పరిశీలిస్తే తస్లీమా మాటలు ఎంత వాస్తవమో బాగా అర్ధమవుతుంది. మతోన్మాదం ఈమెలోని మానవత్వాన్ని హరించింది. ఈమె మాజీ భర్త డాక్టర్ జఫార్ హయత్ మాటలు విచిత్రంగా అనిపిస్తున్నాయి. అసలు ఆమె బురఖా ధరించడానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేది కాదంటున్నాడాయన. ఆ ఇద్దరు 2003 నుంచి 2012 వరకు కాపురం చేశారు. షాహీనాలో ఏనాడూ ఉగ్రవాద లక్షణాలు కనిపించలేదట. విడాకులు తీసుకున్న చాలాకాలం వరకు పిల్లలతో అనుబంధం కొనసాగించారట. యూరప్‌కు లేదా ఆస్ట్రేలియాకు వెళ్లి మరింత సంపాదించాలన్న ఆమె ఆశయాన్ని మాత్రం భర్త అంగీకరించలేదు. నవంబర్ 10న ఈమె అరెస్టయ్యారు. జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్వాత్ అల్ హింద్ ఉగ్ర మూకలతో ఈమెకు సంబంధాలు ఉన్నాయని దర్యాప్తులో తేలింది. ఈమె జైషే మహమ్మద్ మహిళా విభాగం జమాత్ ఉల్ మొమినాత్‌కు నాయకత్వం కూడా వహిస్తున్నారు. ఈ నవంబర్ 8–10 మధ్య ఈ ఘటనలు జరిగాయి.

**భయంతోనే కారు పేలుడు?**

హరియాణా రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఒక తెల్ల హ్యుండాయ్ ఐ20 కారు 10వ తేదీ ఉదయం 8 గంటల ప్రాంతంలో ఢిల్లీలో ప్రవేశించింది. చాలాచోట్ల చక్కర్లు కొట్టి, మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఎర్రకోట మెట్రోస్టేషన్ దగ్గర సుహేరీ మసీదు వద్ద ఆగింది. సాయంత్రం 6.20 ప్రాంతంలో ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గరకు నెమ్మదిగా చేరుకున్నాక పేలుడు సంభవించింది. పుల్వామా, జమ్మూకశ్మీర్‌లతో



సంబంధం ఉన్నవారే దీనికి పాల్పడ్డారని అర్థమవుతూనే ఉంది. ఆ కారు ఏడు చేతులు మారింది, చివరికి పేలుడుకు ఉపయోగపడింది. ఇప్పటి వరకు వినిపించిన పేర్లను బట్టి ఇది ముమ్మాటికీ ఉగ్రదాడే నన్న అనుమానం కలగకమానదు. జైష్, అన్సార్ గజ్వత్ ఉల్‌హింద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగిన ఏడుగురు వ్యక్తులు, వారి వద్ద నుంచి 2900 కిలోల బాంబు తయారీ పదార్థాలు స్వాధీనమైన కొన్ని గంటలకే ఈ విస్ఫోటం సంభవించింది. వరస అరెస్టుల తరువాత ఆ పేలుడు పదార్థాలను ఎక్కడ దాచాలో తెలియక అలాంటి తొందరపాటు చర్యకు పాల్పడ్డారన్న వాదన ఉంది. అలాగే ఆ అరెస్టులకు ఇది ప్రతీకారమనే ఎక్కువ మంది అనుమానిస్తున్నారు. ఆ పేలుడు పదార్థాలను ఎక్కడెక్కడ అమర్చ వలసి ఉంటుందో విధ్వంసకులకు సమాచారం అందవలసిన తరుణంలో అరెస్టులు జరిగాయి. ఆ విధంగా పెద్ద విపత్తు నుంచి దేశం బయటపడింది. వైట్‌కాలర్ ఉగ్రభూతంగా చెబుతున్న ఈ కుట్రలో ఎక్కువ మంది వైద్యులు. కేసు జాతీయ దర్యాప్తు సంస్థ చేతికి ఇచ్చారు. ఢిల్లీ దాడికి బాధ్యుడు పుల్వా మాకు చెందిన డాక్టర్ ఉమర్ మహమ్మద్ అని, ఐఎస్ఐ పథకంతో జైషే నిర్వహించిందని జమ్ముకశ్మీర్ మాజీ పోలీసు డైరెక్టర్ జనరల్ ఎస్‌పీ వైద్ నిర్మొహ మాటంగా ప్రకటించారు. దీనిని బట్టి కశ్మీర్ ఉగ్రవాదం కొత్త పుంతలు తొక్కుతున్నదని దీనితో జాతీయ భద్రతకు పెను ముప్పేనని ఆయన హెచ్చరించారు కూడా. అమోనియం నైట్రేట్ ఫ్యూయిల్ ఆయిల్, డిటొనేటర్ల సాయంతో ఈ పేలుడు జరిపారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

ముస్లిం ఉగ్రవాదానికి ఉన్న రూపు, తత్త్వం, తీవ్రత ఘటన ఘటనకు మారుతున్నాయి. ఒకప్పుడు అవిద్యతో కొందరు ముస్లింలు ఉగ్రవాదాన్ని ఆశ్ర యిస్తున్నారని బుద్ధితక్కువ మేధావులు నిరంతరం నమ్మించే ప్రయత్నం చేశారు. అది తప్పని తేలి పోయింది. ఢిల్లీ, అలీఘడ్ ముస్లిం విశ్వ విద్యాల యాల నుంచి నేరుగా కశ్మీర్‌లో ఉగ్రవాదానికి వెళ్లిన వారు ఉన్నారు. మరి ఇప్పుడు! ముస్లిం వర్గానికి చెందిన వైద్యులు ఉగ్రవాద కార్యకలాపాలలో నేరుగా పాల్గొన్నారు. ఒక మతానికీ, ఉన్నత విద్యకీ ఇంతకు మించి సిగ్గుచేటయిన విషయం మరొకటి ఉంటుందా? దేశంలో వాతావరణం మారాలి. ఆలోచనా విధానం మారాలి. ఇది ప్రభుత్వ వైఫల్యం, నిఘా వర్గాలు నిద్ర పోతున్నాయా? అంటూ విరుచుకు పడేవారు ఇలాంటి నరహంతక రాక్షస క్రీడలు ఆపాలని ఉగ్రవాద ముఠాలకు కూడా చెప్పరేమి? దాదాపు ముప్పయ్ రోజుల నుంచి ఈ ఉగ్రముఠా కలుగులు కనిపెట్టి 2900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నది ఎవరు? నిఘా వర్గాలు కాదా? క్షణాలలో ఇంతమంది కుట్ర దారులకు సంకెళ్లు



వేయించగలిగినది వారు కాదా? దేశం నలుమూలలా విధ్వంసం సృష్టించాలని మతోన్మాదులు ఎదురు చూస్తున్న తరుణంలో వరసగా అరెస్టులు కూడా జరిగాయి. అక్టోబర్ 24న భోపాల్, ఢిల్లీలలో ఉగ్రవాద శిక్షణ ఇస్తున్న, ఐఎస్ఐతో సంబంధం ఉన్న వ్యక్తులను అరెస్టు చేశారు. అంతకు కొంచెం ముందు పంజాబ్ పోలీసులు బబ్బర్ ఖాల్సా అంతర్జాతీయ ముఠాను జలంధర్‌లో అరెస్టు చేశారు. వీళ్ల దగ్గర నుంచి ఆర్‌డీఎక్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అల్ కాయిదాతో సంబంధాలు ఉన్న పుణే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జుబేర్ హంగర్గేకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. జైషే మహమ్మద్ సంస్థతో సంబంధం ఉన్న ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలకు చెందిన ఇద్దరు వ్యక్తులను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. ఆధిపత్య ధోరణితో, అయోధ్యకు ప్రతీకారం పేరుతో ఈ విధ్వంసం ఇంకా ఎన్నాళ్లు సాగిస్తారు? అయోధ్యలో రామమందిర నిర్మాణం ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఫలితం. న్యాయపోరాటం ద్వారా సాధించుకున్నది.

ఎర్రకోట కారు పేలుడులో ఇంకా సమాధానాలు దొరకవలసిన ప్రశ్నలు చాలా ఉన్న మాట నిజం. కానీ ఒకటి స్పష్టమైంది. ముస్లిం మతోన్మాదంతో కూడిన ఉగ్రవాదం కొత్త కోరలతో మళ్లీ సిద్ధమవుతున్నది. దీనికి మత కోణం ఒక వాస్తవం. అదే ప్రధానం. ఉదారులు తమది మానవ జన్మే అని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిజంగానే దేశంలో మత సామరస్యం వెల్లివిరియాలంటే ముస్లింలు మతోన్మాదాన్ని వీడాలని ఆ రక్తపిపాసులకు సెక్యులరిస్టులు చెప్పగలగాలి. లేకుంటే చానళ్లలో నోరు పారేసుకోవడం మానాలి. సామాజిక మాధ్యమాలు కట్టేసి నోరు మూసుకుని కూర్చోవాలి. ఇన్నేళ్లుగా ఇంత జరిగాక కూడా తప్పంతా హిందువులదేనని ఇంకా మాట్లాడితే హిందువుల నుంచి పర్యవసానాలు తీవ్రంగానే ఉంటాయి.

**– జాగృతి డెస్క్**





# ఎన్డీఏ సహజ

ఇది బిహార్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని సంచలనం. రీపోలింగ్ లేకపోవడం విశేషం. హింస లేదు. రాహుల్‌గాంధీ ఓట్‌చోరీ ఎంతటి డొల్ల ప్రచారమో ఓటర్లు తిరుగులేకుండా నిరూపించారు. కాంగ్రెస్ మీద రాష్ట్రీయ జనతాదళ్‌కు, ఆర్‌జేడీ మీద కాంగ్రెస్‌కు నమ్మకమే లేదు. కలసి ఎన్నికలలో పోరాడడం కంటే, ముఖ్యమంత్రి పీఠాన్ని ఎలా పంచుకోవాలన్నదే ఆ పార్టీల నాయకుల ధ్యేయంగా కనిపించింది. లాలూప్రసాద్ యాదవ్ కులరాజ్యం, ఆటవిక వ్యవస్థ పట్ల బిహార్ ప్రజానీకం నిజంగానే భయభ్రాంతులకు గురైంది. ఫలితమే మొత్తం విపక్షాలకు 35 స్థానాలు మాత్రమే ఇచ్చి, నోరు నొక్కి ఉంచింది. అత్తెసరు మార్కులతో బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని అత్యధిక భాగం ఎగ్జిట్ పోల్స్ ఢంకా బజాయించి చెప్పాయి కానీ, సామంత రాజు అవుతుందనుకున్న ఎన్‌డీఏ ఏకంగా చక్రవర్తి అయి బిహార్ లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మొత్తం 243 స్థానాల బిహార్ శాసనసభలో 202 స్థానాలు ఎన్‌డీఏకి రావడం నిజంగా ఒక రికార్డే.

ఎన్‌డీఏలో ప్రధాన పక్షమైన బీజేపీకి 89 స్థానాలు, నితీశ్ కుమార్ నాయకత్వంలోని జనతాదళ్ (యు)కు 86 స్థానాలు రావడం మరో విశేషం. ఇక, అయిదవసారి ముఖ్యమంత్రి పదవిని చేపట్ట బోతున్న నితీశ్ కుమార్ కూడా సుదీర్ఘ కాలం ముఖ్య మంత్రిగా ఎన్నికవుతున్న వ్యక్తిగా చరిత్రకెక్కుతున్నారు. నిజానికి, ఎన్‌డీఏకి సైతం ఈ భారీ విజయం సంభ్రమాశ్చర్యాలు కలిగించే విషయం. అన్నిటికన్నా మించి కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్ నాయకత్వంలోని మహాగఠ్ బంధన్ ఘోరాతిఘోరంగా పరాజయం పాలు కావడం ఆ కూటమి నాయకులను ఇప్పటికీ దిగ్భ్రాంతి పరుస్తోంది.

ప్రధాన భాగస్వామ్య పక్షమైన జనతాదళ్ (యు)ని మించి బీజేపీ ఇక్కడ సీట్లు సంపాదించి అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించడం ఏ పార్టీకీ మింగుడుపడని విషయమే అయినప్పటికీ, నితీశ్ కుమార్‌కే మళ్లీ పెద్ద పీట వేయక తప్పనిసరి అవుతోంది. బిహార్‌కు సంబంధించినంత వరకూ నితీశ్ కుమారే ఎన్‌డీఏ కూటమిలో తిరుగులేని నాయకుడని ఆయన పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, వృద్ధాప్యం, అనారోగ్యం, కొద్దిపాటి ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా నితీశ్‌పై ఓటర్లకు సందేహాలు పెరుగుతున్నాయని, అదే సమయంలో బీజేపీ మీదా, నరేంద్ర మోదీ నాయకత్వం మీదా ప్రజల్లో సందేహాలన్నీ నివృత్తి అవుతూ, నమ్మకం పెరుగుతోందనడానికి కూడా ఈ మారుతున్న సంఖ్యాబలం, సమీకరణాలు నిదర్శనం. బిహార్ ఫలితాలు కేంద్రం మీద కూడా ప్రభావం చూపిస్తాయి. వచ్చే పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల శాసనసభలకు జరగబోతున్న ఎన్నికల మీద కూడా వీటి ప్రభావం తప్పకుండా కనిపిస్తుంది.

**సమష్టి కృషికి విజయం**

బిహార్‌లో పాలనా దక్షతను కనబరచి సుశాసన్ బాబుగా పేరు తెచ్చుకున్న నితీశ్‌కుమార్‌ను ముఖ్య మంత్రి అభ్యర్థిగా చాలా ముందుగానే ప్రకటించి, ఎన్‌డీఏ మంచి పని చేసింది. నితీశ్ కుమార్ మీద ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావం పడకుండా ఉండడానికి ఎన్‌డీఏ మహిళా ఓటర్లను భారీ సంఖ్యలో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రకటించడంతో పాటు, వారి ఖాతాల్లో పదివేల రూపాయలు జమ చేస్తామని ప్రకటించడం ద్వారా ఎన్‌డీఏ మహిళా ఓటర్లను తమ వైపు ఆకట్టుకోగలిగింది. ఎన్నికలు ప్రకటించడానికి చాలాకాలం ముందు నుంచి ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలు ఒకే తాటి మీదకు వచ్చి పనిచేస్తూ గ్రామ స్థాయిలో, బూత్ స్థాయిలో ప్రచారం చేస్తుండగా, మహా గఠ్ బంధన్ కూటమిలోని పార్టీలు పరస్పర విరుద్ధ భావజాలంతో, ప్రచారాంశాలతో ప్రజల ముందుకు వెళ్లడం జరిగింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పని తీరు చాలా పేలవంగా కొనసాగింది. పార్టీ ప్రధాన ప్రచార సారథి రాహుల్ గాంధీ ప్రచారసరళి పార్టీ కార్యకర్తలను తీవ్రంగా నిరుత్సాహ పరిచింది. రాష్ట్రీయ జనతాదళ్‌లోనే తేజస్వి యాదవ్ నాయకత్వం పట్ల వ్యతిరేకత కొనసాగడం కూడా ఆ పార్టీ నమ్ముకున్న యాదవులు, ముస్లింలలో ఆ పార్టీ పట్ల అనుమానాలు రేకెత్తించింది. ప్రతిపక్షాల బలహీనతలు, అసత్య ఆరోపణలతో కూడిన ప్రచారాలు ఎన్.డి.ఏ, జనతాదళ్ బలాన్ని బాగా పెంచి, నితీశ్ కుమార్ ప్రభుత్వం మరో అయిదేళ్ల పాటు కొనసాగడానికి అవకాశం కల్పించాయి.



బిహార్ శాసనసభ ఎన్నికల్లో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించడంతో బీజేపీ ఉత్తరాది రాష్ట్రాలలో అత్యంత బలమైన పార్టీగా మారినట్టు కనిపిస్తోంది. రాజస్థాన్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ రాష్ట్రాలను కంచుకోటలుగా మార్చుకున్న బీజేపీకి చాలా ఏళ్లుగా బిహార్ ఒక మినహాయింపుగా మిగిలిపోయింది. ఆ పార్టీ బిహార్‌లో మాత్రం పూర్తి స్థాయిలో అధికారం చేపట్ట లేకపోయింది. ఇతర రాష్ట్రాల్లో సొంత బలంతోనో, మిత్రపక్షాల బలంతోనో అధికారంలో కొనసాగుతున్న బీజేపీ బిహార్‌లో మాత్రం ఒక భాగస్వామ్య పక్షంగా మాత్రమే ఉండాల్సి వస్తోంది. బిహార్‌లో ఏదో ఒక



# గెలుపు పరిణామం

పార్టీకి ఒక సహాయకారిగా ఉండడం జరుగుతోంది. ఒకప్పుడు జార్జ్ ఫెర్నాండెజ్, నితీశ్ కుమార్‌లు కలిసి లాలూప్రసాద్ నాయకత్వంలోని రాష్ట్రీయ జనతాదళ్‌కు పోటీగా ప్రారంభించిన సమతా పార్టీతో కలిసి బీజేపీ అధికారాన్ని పంచుకుంది. ఆ తర్వాత నితీశ్ కుమార్ నాయకత్వంలోని జనతాదళ్ (యు)తో కలిసి అధికారం పంచుకోవడం జరుగుతోంది. ఇటీవలి ఎన్నికలతో బీజేపీ ఈ జనతాదళ్ (యు)ని అధిగమించగలిగింది.

**ఆచితూచి నిర్ణయాలు**

ఎప్పుడు ఎక్కడ కూటములు ఏర్పడినా బీజేపీదే పైచేయిగా ఉండడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, రెండు దశాబ్దాలుగా బీహార్ రాష్ట్రంలో మాత్రం జనతాదళ్ (యు) ఆధిపత్యం చెలాయిస్తోంది. సోషలిస్ట్ నాయకుడైన నితీశ్ కుమార్ మొదటి నుంచి మండల్ రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుంటూ రాష్ట్రంలో బలమైన నాయకుడుగా అవతరించడం జరిగింది. ఆయన మందిర్ వ్యవహారాల కంటే మండల్ వ్యవహారాలకే ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. ఇక్కడ మందిర్ లేదా హిందుత్వ వ్యవహారాలకు మొదటి నుంచి అంతగా ప్రాధాన్యం లేదు. పైగా సోషలిస్ట్ రాజకీయాల కారణంగా లాలూ ప్రసాద్ హయాంలో రాష్ట్ర ప్రగతి దాదాపు స్తంభించిపోయింది. నితీశ్ కుమార్ అధికారంలోకి వచ్చే వరకూ ఈ సోషలిస్ట్ విధానాలే కొనసాగుతూ వచ్చాయి. ఆయనకు స్వయంగా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. ఆయన తప్పనిసరిగా బీజేపీ మీదే ఆధారపడాల్సి వస్తోంది. నిజానికి ఆయన బీజేపీతో చేతులు కలిపిన తర్వాతే రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోవడం ప్రారంభించింది. ప్రాథమిక సదుపాయాల కల్పన, పేదరిక నిర్మూలన పథకాలు, మహిళా సంక్షేమం వంటివి బీజేపీ కారణంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమలు జరగడం ప్రారంభించాయి.

విచిత్రమేమిటంటే, బీజేపీ కారణంగానే నితీశ్ కుమార్ నాలుగు పర్యాయాలు అధికారంలోకి రావడం, ఆయన ప్రభుత్వానికి గౌరవమర్యాదలు పెరగడం జరిగింది. ఆయనలో అనారోగ్య లక్షణాలు, వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తున్నప్పటికీ, బీజేపీ అట్టడుగు స్థాయి నుంచి సరికొత్త పథకాలతో పని చేయడం వల్ల, భారీగా నిధులు కేటాయించడం వల్ల బీజేపీ పట్ల ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పు రావడం మొదలైంది. ఆయన అనేక పర్యాయాలు బీజేపీతో తెగతెంపులు చేసుకున్నప్పటికీ, మోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించినందుకు నిరసన వ్యక్తం చేసినప్పటికీ, చివరికి ఆయన బీజేపీతో పొత్తు పెట్టుకోవడం వల్లే ఆయనకు విజయావకాశాలు మెరుగుపడుతూ వచ్చాయి. ఆయన 2014కు ముందు బీజేపీతో విడిపోయినప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతినడం ఆయనలో మార్పు తీసుకు వచ్చింది. ఇక 2015 తర్వాత ఆయన కాంగ్రెస్ తో సహా కొన్ని పార్టీలను కలుపుకుని మహాగఠ్‌బంధన్‌ను ఏర్పాటు చేశారు కానీ, కాంగ్రెస్ తోనూ, లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీతోనూ ఇమడలేక మళ్లీ బీజేపీతో చేతులు కలిపారు. బీజేపీ ఎంతో వివేకంతో, దూరదృష్టితో వ్యవహరించి ఆయనను మళ్లీ కూటమిలోకి తీసుకుని ఆయన విజయాలకు మార్గం సుగమం చేసింది.




**కొత్త వ్యూహాలతో ముందడుగు**

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. హోం మంత్రి అమిత్ షా పట్నాలోనే ఎక్కువ సమయం గడిపారు. ధర్మేంద్ర ప్రధాన్, వినోద్ తావ్డేలతో కలిసి ఎప్పటికప్పుడు వ్యూహాలు, ప్రచారాంశాలను మార్చుకుంటూ, అట్టడుగు స్థాయి నుంచి భాగస్వామ్య పక్షాల కార్యకర్తలను సామాన్య ప్రజలకు దగ్గర చేశారు. లోక్ జనశక్తి పార్టీ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌తో విభేదాలను పరిష్కరించుకున్న నితీశ్ కుమార్ సాఫీగా, హ్యాపీగా ఓట్ల బదిలీ జరగడానికి అవకాశం కల్పించారు.

ఈ ఎన్నికల్లో నితీశ్ కుమార్ ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కోవడం ఒక విశేషం కాగా, బీజేపీ తన బలాన్ని పెంచుకోవడం మరొక ప్రధానాంశం. వ్యక్తిగతంగా కూడా భారీ విజయాన్ని చేజిక్కించుకున్న బీజేపీ పాలక పక్షమైన జనతాదళ్ (యు)కు ఒక భాగస్వామ్య పక్షంగా మిగిలిపోతుందా లేక అధికారానికి వస్తుందా అన్న ప్రశ్నకు ఇప్పుడే సమాధానం దొరకకపోవచ్చు. కానీ, అందుకు మార్గం మాత్రం సుగమం అయింది. కేంద్రంలో చేపట్టే పథకాలతో పాటు, కేంద్రంలో జరిగే పరిణామాలు, చోటు చేసుకునే విధానాలు, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి చేసే అభివృద్ధి వగైరాల మీద అంతా ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో బీజేపీ నాయకత్వం తొందరపాటుతో కాక, దూరదృష్టితో వ్యవహరించే అవకాశం ఉంది.

ఎన్నికల ఫలితాలు ఇంత స్పష్టంగా ఉన్నా కాంగ్రెస్, ఆర్‌జేడీ వాటి పూర్వపు ధోరణి నుంచి బయటపడడం లేదు. బీహార్‌లో ఓటమికి కాంగ్రెస్ ఓటర్లను బాధ్యులను చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రకటన చేయడం ఎంత శోచనీయం! ఎన్నికల ఓటమిని లాలూ కుటుంబం భరించలేని తీరు మరీ హాస్యాస్పదంగా జుగుప్సాకరంగా ఉంది. కుటుంబంలోని ఆడపడుచుల మీద వీరంగం వేసినట్టు వార్తలు వెలువడి దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. మహిళా రిజర్వేషన్ బిల్లును చిరకాలం ఆపిన ఘనత ఉన్న నాయకుడి కుటుంబంలో మహిళలకు ఇంతకు మించి గౌరవం ఎలా లభిస్తుంది. బీజేపీ ఆరోపించినట్టు అచ్చంగా ఆ బీహార్ ప్రముఖ రాజకీయ కుటుంబంలో ఆటవిక న్యాయమే అధికంగా కనిపిస్తున్నది.



**జి.రాజశుక**
సీనియర్ జర్నలిస్ట్

**అన్ని రంగాలు సాంకేతిక పరిజ్ఞానం పుణ్యమాని సరికొత్త రూపును సంతరించుకుంటున్న విధంగానే, ఉగ్రవాదంలో కూడా కొత్త కోణం ఆవిష్కృతమవడం తాజా పరిణామం. 1990 తర్వాత టెక్నాలజీలో వేగంగా చోటుచేసుకున్న మార్పులు, ప్రపంచీకరణ, విద్యావంతుల్లో మారుతున్న ధోరణుల వల్ల ఈ తరహా ఉగ్రవాదం విస్తరిస్తోంది. ఫలితంగా సైబర్ ఉగ్రవాదం, ఆర్థికపరమైన మద్దతు, బయో టెర్రరిజం వంటి రూపాలను సంతరించుకుంటుండటం ప్రభుత్వాలను ఉలికిపాటుకు గురిచేస్తోంది. ఇప్పటివరకు ఉపాధి అవకాశాలు దొరకని, పెద్దగా చదువు అబ్బని యువతను మతఛాందస వాదం ముసుగులోకి లాగి వారిచేత విధ్వంసాలు సృష్టించడం మనం చూసాం. ఇప్పుడు సమాజంలో గౌరవ వృత్తులలో కొనసాగుతున్న విద్యావంతులు కూడా ఈ ఊబిలో కూరుకుపోవడం దారుణం మాత్రమే కాదు, సమాజానికి అత్యంత ప్రమాదకరం కూడా. దీన్నే మనం 'వైట్ కాలర్ ఉగ్రవాదం' అంటున్నాం.**

# దేశాన్ని కుదిపేస్తున్న "వైట్‌కాలర్" ఉగ్రవాదం




నిజానికి ఏ మతం కూడా మానవ హననాన్ని, జాతుల విధ్వంసాన్ని, హింసాకాండను ప్రోత్సహించదు. మతానికి తప్పుడు వ్యాఖ్యలు చెబుతూ, తప్పుదోవ పట్టించే ఛాందసులు, దుర్మార్గుల కారణంగా మంచివారు కూడా విధ్వంసాలకు పాల్పడుతూ తమకు, తమ కుటుంబాలకు, చుట్టుపక్కల సమాజానికి పెద్ద ఎత్తున చెరుపు చేస్తున్నారు. అత్యంత గౌరవప్రదమైన వైద్యవృత్తిలోని నిపుణులను, విద్యార్థులను, కొందరు మతోన్మాదులు ఉగ్రవాదంలోకి దింపి "వైట్ కాలర్ ఉగ్రనెట్‌వర్క్"ను నెలకొల్పగా వీరిలో ఒక డాక్టర్ ఆవేశం తట్టుకోలేక భద్రతా బలగాలను హెచ్చరిస్తూ వేసిన పోస్టర్లు మొత్తం ఉగ్ర నెట్‌వర్క్ గుట్టుమట్లను బయటపెట్టడానికి దోహదం చేయడం తాజా పరిణామం.

ఒక తెలివైన ఐపీఎస్ అధికారి చురుగ్గా స్పందించడంతో దేశవ్యాప్తంగా ఈ వైట్ కాలర్ ఉగ్రనెట్‌వర్క్ ఏవిధమైన విధ్వంస కాండకు పాల్పడాలనుకున్నదీ వెల్లడి కావడంతో దేశం యావత్తూ ఔరా అని ముక్కుమీద వేలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ ఆ డాక్టర్ పోస్టర్లను అంటించి ఉండకపోతే లేశమాత్రం అనుమానానికి కూడా ఆస్కారంలేని ఈ వైట్‌కాలర్ ఉగ్ర నెట్‌వర్క్ బయటపడి ఉండేది కాదేమో?

**గుట్టుమట్లను విప్పిన పోస్టర్లు**

కుల్గాంలోని వాన్‌పురాకు చెందిన డాక్టర్ ఆదిల్ అహమ్మద్ అక్టోబర్ నెలలో భారత భద్రతా బలగాలను బెదిరిస్తూ శ్రీనగర్, బాన్‌పొరా, నౌగామ్ సహా అనేక చోట్ల పోస్టర్లు వేయించడం కొనసాగించాడు. నిజానికి 2019 వరకు కశ్మీర్ ఉగ్రసంస్థలు సైనిక అధికార్లను బెదిరిస్తూ పోస్టర్లు వేసేవారు. సైన్యం అప్రమత్తత కారణంగా ఇది బాగా తగ్గిపోయింది. అక్టోబర్19న శ్రీనగర్‌లో రహస్యంగా తరలిస్తున్న ఈ జైషే మహమ్మద్ పోస్టర్లను ఐపీఎస్ ఆఫీసర్ సందీప్ గుర్తించారు. తక్షణమే సీసీటీవీ ఫుటేజీ తెప్పించి ముగ్గురు యువకులు పోస్టర్లను తరలిస్తున్న దృశ్యాలను గుర్తించారు. వారిని అరెస్ట్ చేసి విచారించగా షోపియాన్‌కు చెందిన మత గురువు ఇమామ్ ఇర్ఫాన్ అహమ్మద్ ఆధ్వర్యంలో జైషే కుట్ర జరుగుతున్నట్టు వెల్లడైంది. విచారణలో జమ్ము-కశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో ఉగ్రదాడులకు పథకం వేసినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీలో డాక్టర్లుగా పనిచేస్తున్న ముజమ్మిల్ షకీల్, ఆదిల్ అహమ్మద్ సహా ఎనిమిదిమందిని అరెస్ట్ చేశారు. వీరికి జైషే-మహ్మద్, ఘజ్వాత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధం ఉందని తేలింది. అరెస్టయిన ఎనిమిది మందిలో ఏడుగురు కశ్మీరీలే కావడం గమనార్హం. అరెస్టయిన వారిలో అరీఫ్ నిజార్‌దార్ అలియాస్ సాహిల్, యాసిల్ ఉల్ అష్రఫ్, మక్సూద్ అహ్మద్‌దార్ అలియాస్ షాహిద్ (నౌగమ్), మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్ (షోపియాన్), జమీర్ అహ్మద్ అహంగీర్ అలియాస్ ముత్లాషా(వకు రా), డాక్టర్ ముజామిల్ అహ్మద్ ఘనీ అలియాస్ ముసేబ్ (పుల్వామా), డాక్టర్ ఆదిల్ (కుల్గాం)లతో పాటు లక్నోకు చెందిన వైద్యురాలు షాహీన్ కూడా ఉంది. జమ్ముకశ్మీర్, హరియాణాలోని ఫరీదాబాద్, ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో జరిపిన విస్తృత దాడుల్లో పోలీసులు వీరిని అరెస్ట్ చేయడంతో ఉగ్రమాడ్యూల్ వ్యవహారం మొత్తం బయటపడింది. వీరిచ్చిన సమాచారంతో ఉత్తరప్రదేశ్, హరియాణా, జమ్ము కశ్మీర్ రాష్ట్రాల్లో పోలీసులు నిర్వహించిన ముమ్మర తనిఖీల్లో ఏకంగా 2913 కిలోల అమ్మోనియం నైట్రేట్, పొటాసియం నైట్రేట్, సల్ఫర్ అలాగే రెండు ఏకే-47 తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవలి కాలంలో ఇంతపెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను పై మూడు రాష్ట్రాల పోలీసులు స్వాధీనం చేసుకోవడం ఇదే తొలిసారి. అనంత్‌నాగ్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆదిల్‌కు చెందిన లాకర్‌లో ఏకే-47 రైఫిల్ లభించింది. ఇతడిని విచారించినప్పుడు ముజామిల్ ఘనీ షకీల్ అనే మరో వైద్యుడు సైతం ఈ ఉగ్రకుట్రలో భాగస్వామి అని వెల్లడైంది. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు విచారించి సేకరించిన సమాచారంతో ఫరీదాబాద్‌లో గత మూడేళ్లుగా అద్దె కడుతున్న ఒక లాడ్జ్‌లో తనిఖీలు చేసిన పోలీసులకు 8 పెద్ద, నాలుగు చిన్న సూట్‌కేసులు లభించాయి. వీటిల్లో ఏకంగా 2563 కిలోల ఐఈడీ పేలుడు పదార్థాలుండటంతో అవాక్కవడం పోలీసుల వంతైంది. ఈ షకీల్ స్వస్థలం పుల్వామాలోని కోలీ.

ప్రస్తుతం ఇతను హరియాణాలోని అల్‌-ఫలాల్‌ మెడికల్‌ అండ్‌ రీసెర్చ్‌ సెంటర్‌లో సీనియర్‌ డాక్టరుగా పనిచేస్తున్నాడు. ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్‌)లో మతకల్లోలాలు సృష్టించాలని పాకిస్తాన్‌ హ్యాండర్ల నుంచి తమకు ఆదేశాలందాయని విచారణలో షకీర్‌, ఆదిల్‌లు వెల్లడించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌ ప్రాంతంలో వైద్యులను ఎవ్వరూ అనుమానించరు కనుక, తమను ఈ ఉగ్ర కలాపాలకు ఎంచుకున్నారని కూడా వారు వెల్లడించారు. విచిత్రమేమంటే వీరు హ్యాండర్ల నుంచి ఆదేశాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో పట్టుబడటం ఒకరకంగా మన అదృష్టం. లేకపోతే దేశం ఎంతటి పెను విధ్వంసాన్ని చవి చూడాల్సి వచ్చేదో! తలచుకుంటేనే ఒళ్లు జలదరిస్తుంది. ఉగ్ర మాడ్యూల్‌కు పథక




రచన పాకిస్తాన్‌లో జరిగితే, ఆదేశాలు అక్కడి హ్యాండ్లర్లనుంచి అందుతాయి. 2018-21 మధ్య కాలంలో కశ్మీర్‌లో భద్రతా బలగాల కాల్పుల్లో గాయపడిన ఉగ్రవాదులకు చికిత్స చేసినట్టు కూడా వీరు విచారణలో అంగీకరించడం గమనార్హం.

**విధ్వంసాన్ని ఆపిన తెలుగు ఐపీఎస్‌ అధికారి**

ఈ భారీ హింసాకాండకు పథకం వేసిన జైషే మహమ్మద్‌ ఉగ్ర కుట్రను చిన్న పోస్టర్‌తో ఛేదించిన ఘనత కర్నూలు జిల్లాకు చెందిన డాక్టర్‌ జి.వి. సందీప్‌ చక్రవర్తికి దక్కుతుంది. ఈ పోస్టర్లను గుర్తించిన ఆయన సంబంధిత అధికార్లను అప్రమత్తం చేసి దేశాన్ని పెను విధ్వంసం నుంచి కాపాడారు. ఈయన మన తెలుగువాడు కావడం మనకు గర్వకారణం. ఈయన ఇప్పటికే ఆరుసార్లు రాష్ట్రపతి పోలీసు శౌర్య పతకం అందుకున్నారు. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రెసిడెంట్‌ మెడల్‌ అందుకున్నారు. ఇది ఆయనకు మరో అవార్డు కావడం విశేషం. ఈయన 2014లో సివిల్స్‌లో ర్యాంకు సాధించి ఐ.పి.ఎస్‌. అయ్యారు. ప్రస్తుతం శ్రీనగర్‌లో సీనియర్‌ ఎస్‌.పి. (ఎస్‌ఎస్‌పీ)గా సేవలందిస్తున్నారు.

**వరుస బాంబుపేలుళ్లకు కుట్ర**

బాబ్రీ మసీదును కూల్చేసిన తేదీన అంటే డిసెంబర్‌ 6న ఢిల్లీలో వరుస బాంబుపేలుళ్లకు పాల్పడాలని వైద్యుల ముసుగులో ఉన్న ఉగ్రవాదులు కుట్రపన్నినట్టు సమాచారం. ఆరు దశల్లో ఉగ్రదాడులు నిర్వహించేందుకు 32 కార్లను సిద్ధం చేసినట్టు కూడా ఎన్‌ఐఏ అధికార్లకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో వివిధ ప్రాంతాల్లో అనుమానిత కార్లకోసం జల్లెడ పడుతున్నారు. ఫరీదాబాద్‌లో అల్‌-ఫలాహ్‌ విశ్వవిద్యాల యం సమీపంలోని తన అద్దె ఇంట్లో పేలుడు పదార్థాలను దాచిపెట్టేందుకు ఉగ్రవాదులకు సహాయపడిన మతబోధకుడు మౌల్వీ ఇస్తియాఖ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈయన అల్‌-ఫలాహ్‌ విశ్వవిద్యాలయంలో తరచుగా మతపరమైన కార్యక్రమాలను నిర్వహించేవాడు. అలా ఉమర్‌, ఘనీ సహా పలువురు వైద్యులు, విద్యార్థుల మెదళ్లలోకి ఉగ్రవాద భావజాలాన్ని నింపినట్లు తేలింది. ఈ మౌల్వీ సహాయంతో గతంలోనే ఉగ్రమూకలు 200 ఐఈడీల తయారీలో నిమగ్నం కావడమే కాకుండా ఢిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్‌, కాన్‌స్టిట్యూషన్‌ క్లబ్‌, గౌరీశంకర్‌ ఆలయం, గురుగ్రామ్‌, ఫరీదాబాద్‌ సహా దేశంలోని పలు కీలక ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, మాల్స్‌ వద్ద పేలుళ్లు జరపాలని భారీ ప్రణాళిక వేసుకున్నట్టు తేలింది. పుల్వామా దాడుల వ్యూహకర్త ఉమర్‌ ఫారూక్‌ భార్య అఫీరా బీబీతో ఇటీవల ఫరీదాబాద్‌లో అరెస్టయిన డాక్టర్‌ షహీన్‌ సయీద్‌కి సంబంధాలున్నట్లు ఎన్‌ఐఏ అనుమానిస్తోంది. ఇటీవల ఏర్పాటైన జైషే మహమ్మద్‌ మహిళా విభాగం జమాత్‌ ఉల్‌ మెమినాత్‌లో అఫీరా బీబీది కీలక పాత్ర అని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. డాక్టర్‌ షహీన్‌ కేవ లం అఫీరా బీబీతో మాత్రమే కాదు, జైషే మహమ్మద్‌ చీఫ్‌ మసూద్‌ అజర్‌ చెల్లెలితో కూడా సంప్రదింపులు జరిపినట్టు ఎన్‌ఐఏ అనుమానిస్తోంది. ఫరీదాబాద్‌ పేలుడు పదార్థాల అక్రమ రవాణా కేసులో డాక్టర్‌ షహీన్‌ను నేషనల్‌ ఇన్వెస్టిగేషన్‌ ఏజెన్సీ అరెస్ట్‌ చేసింది. విచారణలో జైషే మహమ్మద్‌ మహిళా విభాగాన్ని ఇండియాలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నించినట్లు తేలింది.

**డైరీల్లో కీలక సమాచారం**

ఢిల్లీ కారుపేలుడులో మరణించిన డాక్టర్‌ ఉమర్‌ డైరీని పరిశీలించినప్పుడు అవాక్కవడం పోలీసుల వంతైంది. మొత్తం 8మంది ఆత్మాహుతి బాంబర్లతో దేశంలోని నాలుగు ప్రాంతాల్లో దాడులు జరిపేందుకు కుట్ర పన్నినట్లు తేలింది. అల్‌-ఫలాహ్‌ యూనివర్సిటీ 13వ నెంబరు గదిలో ఈ పేలుళ్లకు పథక రచన చేయగా, ఉమర్‌కు చెందిన 4వ నెంబరు గదిలో మూడు డైరీలు లభించాయి. ఆవిధంగా అల్‌-ఫలాహ్‌ యూనివర్సిటీ ఉగ్రకుట్రకు కేంద్రంగా మారింది. 13వ నెంబరు గది డాక్టర్‌ ముజమ్మిల్‌ షకీల్‌కు చెందినదిగా గుర్తించారు. పేలుళ్ల కుట్ర అమలుకు రూ.20లక్షలు సేకరించిన ఉమర్‌ గ్యాంగ్‌ గురుగ్రామ్‌, నూహ్‌ నుంచి పేలుళ్లకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేశారు. ఈ డైరీల్లో 25 పేర్లను పేర్కొనగా వీరిలో ఎక్కువ మంది జమ్ము-కశ్మీర్‌కు చెందిన వారే కావడం గమనార్హం. మిగిలినవారు ఫరీదాబాద్‌ పరిసర ప్రాంతాలకు చెందినవారు. నవంబర్‌ 8నుంచి 12 మధ్యకాలంలో దేశంలో పేలుళ్లకు పాల్పడాలని ప్రణాళిక వేసినట్టు అనుమానిస్తున్నారు. ఇందులో ఎనిమిదిమంది వరకు పాల్గొన్నట్టు అనుమానిస్తు



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్‌ జర్నలిస్ట్‌

న్నారు. కాగా పుల్వామాలోని డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని శుక్రవారం (నవంబర్ 14) ఉదయం అధికార్లు బుల్డోజర్లతో కూల్చివేయడం తాజా పరిణామం.

**అల్-ఫలాహ్ వర్శిటీ సభ్యత్వం రద్దు**

అల్-ఫలాహ్ యూనివర్శిటీలో కొందరు మీడియా సభ్యులు నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో అక్కడి విద్యార్థులు చెప్పిన వివరాలు డా. ఉమర్ నబీ ఎంతటి మతఛాందస వాదో స్పష్టంగా తెలియ జేస్తున్నాయి. ఆయన క్లాస్‌కు వచ్చినప్పుడు స్త్రీ, పురుష విద్యార్థులను వేర్వేరుగా కూర్చోబెట్టేవాడట! ముఖ్యంగా తాలిబన్ల శైలి పద్ధతులు అనుసరించడమే కాదు, కచ్చితంగా పాటింపజేసేవాడని అక్కడి విద్యార్థులు చెప్పినట్లు ఒక మీడియా కథనం వెల్లడించింది. అంతేకాదు, డా. ఉమర్ నబీ, డా. ముంజామిల్ సయీద్ గనాయ్ ఎవ్వరితో కలిసేవారు కాదని, కొత్తగా చేరినవారికి వీరెవరో కూడా తెలిసేది కాదని అక్కడి సిబ్బంది తెలిపినట్లు ఈ కథనం వివరించింది. ముఖ్యంగా డా. ఉమర్‌నబీ పూర్తి అంతర్ముఖుడిగా ఉంటూ, ఎవ్వరితో కలిసేవాడు కాదని కూడా వివరించింది. ఇప్పుడు ఢిల్లీ బాంబు పేలుడు సంఘటన తర్వాత అల్ ఫలాహ్ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య కూడా గణనీయంగా పడిపోయిందని సమాచారం. ప్రస్తుతం కళాశాల యజమాని డా. షహీన్ సయీద్ కూడా పోలీసుల అదుపులో ఉండటం గమనార్హం. ఈ మొత్తం ఉగ్రకుట్రల నేపథ్యంలో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ), అల్ ఫలాహ్‌కు ఇచ్చిన సభ్యత్వాన్ని తాత్కాలికంగా రద్దు చేసింది. యూనివర్సిటీకి చెందిన ఉగ్రవాద అనుమానితుల అరెస్ట్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**మరో దారుణ పథకం**

ఉగ్రవాదులు భారీ సంఖ్యలో మానవ హననానికి మరో పథకం కూడా పన్నినట్టు తేలింది. అహమ్మదాబాద్ ఏటీఎస్ పోలీసులు ఇస్లామిక్ స్టేట్ ఖురాసన్ ప్రావెన్స్ (ఐఎస్‌కేపీ)కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను అరెస్ట్ చేశారు. వీరిలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌కు చెందిన డాక్టర్ అహమ్మద్ మొయినుద్దీన్ సయ్యద్, ఉత్తరప్రదేశ్ షామ్లీ జిల్లాకు చెందిన ఆజాద్ సులేమాన్ షేక్, లక్ష్మీపూర్ ఖేరీ జిల్లాకు చెందిన మహమ్మద్ సుహైల్ సలీంఖాన్‌లు వున్నారు. వీరిని అధికార్లు ప్రస్తుతం వివిధ కోణాల్లో విచారిస్తున్నారు. ముఖ్యంగా ప్రమాదకరమైన మందు రిసిన్ ఎట్లా తయారుచేశారు? దాన్ని ఎక్కడ ఎలా వినియోగించాలి? ఈ మాడ్యూల్‌లో ఇంకా ఎవరైనా వున్నారా? తదితర అంశాలను ఆరా తీస్తున్నారు. రిసిన్‌ను ప్రసాదాల్లో పంచడం ద్వారా ఎక్కువ ప్రాణనష్టం కలిగించేలా ఆలోచన చేసినట్టు తెలుస్తోంది.

ఈవిధంగా ఉన్నత విద్యావంతులు, సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తుల్లో కొనసాగేవారిని కూడా మతమౌఢ్యంలోకి లాగడంతో రాబోయే కాలంలో ఎవరు ఉగ్రవాదో? ఎవరు కాదో? తెలుసుకోలేని దుస్థితి ఏర్పడవచ్చు. ఇది మానవ సమాజాన్ని మరింత అల్లకల్లోలం చేస్తుందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ★

ఉన్మాదంతో కొత్త పుంతలు తొక్కుతున్న ఉగ్రవాదులు అమాయక ప్రజల ప్రాణాలను బలిగొనడానికి వినూత్న పద్ధతులను అనుసరిస్తున్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించే భారత్‌లో భక్తులు స్వీకరించే ప్రసాదాల్లో సైనైడ్ కంటే ప్రమాదకర విషపూరిత 'రైసిన్' ద్రవాన్ని కలపాలనే భయంకర కుట్రలు పన్నడంతో యావత్ దేశం ఉలికిపడింది. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్‌కు అనుబంధంగా ఉన్న ఇస్లామిక్ స్టేట్ ఖురాసన్ ప్రావెన్స్ (ఐఎస్‌కేపీ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగున్న మతోన్మాదులు దేశంలో అరాచకాలు సృష్టించేందుకు పన్నిన వ్యూహాలను గుజరాత్ పోలీసులు విఫలం చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఇలాంటి ఉగ్ర కుట్రలకు హైదరాబాద్ వేదిక కావడంతో తెలుగు ప్రజలు భయంకపితులయ్యారు. ఉగ్రవాదులు భయంకర ఆలోచనలను పోలీసులు నవంబర్ 7వ తేదీన బహిర్గతం చేయడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు.



# ప్రసాదంలో విషం

గ్రేటర్ హైదరాబాద్ కేంద్రంగా 'రైసిన్' ఉగ్ర కుట్రలకు ఐసిస్ బీజం వేసింది. గుజరాత్ పోలీసులు అహ్మదాబాద్‌లో ముగ్గురు ఐసిస్ సానుభూతిపరులకు అరెస్టు చేస్తే రైసిన్ కుట్రలు బయటపడ్డాయి. హైదరాబాద్ నగరానికి చెందిన డాక్టర్ అహ్మద్ మోహియుద్దీన్ సయ్యద్, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అజాద్ సులేమాన్ షేక్, మహ్మద్ సుహెల్ సలీం ఖాన్‌లను గుజరాత్ పోలీసులు అహ్మదాబాద్‌లో అరెస్టు చేయడంతో ప్రమాదకరమైన రైసిన్ కుట్రలు వెలుగు చూశాయి. పట్టుబడ్డ ఈ ముగ్గురిలో మోహియుద్దీన్ రైసిన్ తయారీ నిపుణుడైతే, మిగతా ఇద్దరు అక్రమ ఆయుధాల సరఫరా నిందుతులు. లక్నో, ఢిల్లీ, అహ్మదాబాద్ నగరాల్లో దాడుల కోసం రెక్కీ నిర్వహించిన ఈ ముగ్గురు ఉగ్రవాదులు బాంబులు, ఆయుధాలతో కంటే 'రైసిన్' విష రసాయనంతోనే తీవ్ర ప్రాణ నష్టం చేయవచ్చనే దురాలోచనలతో పలు రద్దీ ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించారు. ఈ ఉగ్ర కుట్రల్లో హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ మోహియుద్దీన్ తయారుచేసిన 'రైసిన్' అత్యంత ప్రమాదకరమైన పదార్థమని పోలీసుల విచారణలో తేలడంతో కొత్తరకమైన ఈ ఉగ్రదాడి కుట్రలపై ప్రత్యేక దృష్టి పెట్టి కేసును పరిశోధిస్తున్నారు.

ఓ ఆముదం గింజలను ప్రాసెస్ చేసిన అనంతరం మిగిలే వ్యర్థాల నుండి సైనైడ్ కంటే ప్రమాదకరమైన 'రైసిన్' అనే విష రసాయనాన్ని తయారు చేసి దాని ద్వారా విధ్వంసం సృష్టించాలని ఉగ్రవాదులు కుట్రలు పన్నారు. దీనిని ప్రయోగిస్తే శరీరంలోని కణాలు చనిపోతాయి. ఒక మిల్లీ గ్రామ్ 'రైసిన్' ఒక వ్యక్తిని చంపగలదు. ఈ పదార్థానికి ఎలాంటి వాసన, రుచి ఉండదు. బాంబులతో పని లేకుండా సులభంగా విష పదార్థంతో భారీ స్థాయిలో ప్రజల ప్రాణాలను తీయడానికి ఈ పద్ధతిని ఉగ్రవాదులు ఎంచుకున్నారని పోలీసుల విచారణలో తేలింది. ఈ రసాయనాన్ని దేశంలోని పలు ప్రాంతాల్లోని ఆహార మార్కెట్లలోని పండ్లు, కూరగాయల్లో, దేవాలయాల వద్ద ప్రసాదాలు తయారు చేసే నీటిలో, మంచినీటి సరఫరా వ్యవస్థలో కలపాలనే దురాలోచనలతో ఉగ్రవాదులు పలు ప్రాతాల్లో రెక్కీ కూడా నిర్వహించి ఉగ్రదాడులకు సిద్ధమయ్యారు. ఆసియాలోనే అతి పెద్ద పండ్ల కూరగాయల మార్కెటైన ఢిల్లీలోని అజాద్‌పూర్ మండి, అహ్మదాబాద్‌లోని సరోడా పండ్ల మార్కెట్, లక్నోలోని సరుకుల మండీల్లో ఉగ్రవాదులు రెక్కీ నిర్వహించారు. మరోవైపు దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యంగా లక్నోలోని సంఘ కార్యాలయంలో కూడా దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఐఎస్‌కేపీ సూచనలు మేరకు 'రైసిన్' విషాన్ని సిద్ధం చేసిన స్థానిక ఉగ్రవాదులు దాన్ని ఎక్కడ ఎప్పుడు ప్రయోగించాలో అఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఐసిస్ ఉగ్రవాది అబూ ఖదీజా ఆదేశాల కోసం ఎదురు చూస్తుండగా గుజరాత్ పోలీసులకు పట్టుబడడంతో దేశం పెద్ద ప్రమాదం నుండి బయటపడింది.





# కక్కుతున్న ఉగ్రవాదం

ఈ విష పదార్థాన్ని రూపొందించిన మొహియుద్దీన్‌కు యూనానీ వైద్యంలో పట్టుండడంతో అతడికి ప్రకృతిలో లభించే పదార్థాలతో చికిత్స చేయడంపై అవగాహన ఉంది. ఇన్‌స్టాగ్రాం ద్వారా పరిచయమైన అబూ ఖదీజా ప్రేరణతో మొహియుద్దీన్ ఐఎస్‌కేపీలో చేరి తన యూనాని అనుభవాన్ని దుర్వినియోగం చేశాడు. ఖదీజా నాన్ టెరిటోరియల్ టెర్రరిజం (ఎన్‌టీటీ) పేరుతో ఒక టీం ఏర్పాటు చేసి ఉగ్ర కుట్రలకు తెరలేపడంతో ఇందులో మొహియుద్దీన్ కూడా పాలుపంచుకున్నాడు. ఖదీజా ప్రేరణతో మొహియుద్దీన్ ఎన్‌టీటీ ద్వారా ఐఎస్‌కేపీ నెట్‌వర్క్ విస్తరించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌తో పాటు పలు నగరాలు, రాష్ట్రాల్లోని విద్యావంతులతో సంప్రదింపులు జరిపి ఉగ్రకుట్రలకు తెరలేపారు. మొహియుద్దీన్ కొత్తగా ఉగ్రవాదులను తయారుచేయడానికి నియామకాలు చేపట్టేవాడు, నిధులు సేకరించేవాడు, ఈ నిందితులందరూ 'ఎన్‌క్రిప్టెడ్' యాప్స్ వినియోగించి రహస్య కోడ్‌లో చర్చించేవారు. టెలిగ్రాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులతో మొహియుద్దీన్ తరచూ సంభాషించేవాడు. ప్రమాదకరమైన 'రైసిన్' తయారీ కోసం మొహియుద్దీన్ యునానీ పరిజ్ఞానానికి ఖదీజా పంపిన కొన్ని పత్రాల అంశాల వివరాలు కూడా తోడైనాయి. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో నివసిస్తున్న మొహియుద్దీన్ ఆన్‌లైన్ ద్వారా రసాయనాలు తెప్పించుకొని ఇంట్లోనే ప్రమాదకరమైన ప్రయోగాలు చేశాడు. అతని ప్రవర్తనపై కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి ప్రశ్నిస్తే తాను ఖరీదైన రసాయనాలను తయారుచేస్తున్నానని నమ్మబలికేవాడు. వ్యాపార నిమిత్తం పేరుతో కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబాయి ప్రాంతాలకు తరచూ వెళ్తు ఉగ్రవాద కార్యకలాపాలపై దృష్టి సారించేవాడు. ఈ నేపథ్యంలోనే అహ్మదాబాద్‌లో గుజరాత్ పోలీసులకు తన అనుచరులతో సహా చిక్కాడు.

తెలంగాణకు చెందిన మొహియుద్దీన్ ఖమ్మం, వరంగల్‌లో విద్యాభ్యాసం చేసి హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. 2007లో చైనాకి వెళ్లి ఎంబీబీఎస్ చేసిన ఈయన నగరంలో పలు ప్రయివేట్ ఆసుపత్రుల్లో డాక్టర్‌గా పనిచేశాడు. వైద్యానికి సంబంధించి ఆన్‌లైన్ కన్సల్టెన్సీ నిర్వహించాడు. ఈ క్రమంలోనే ఆయనకు ఉగ్రవాదులతో పరిచయం ఏర్పడింది. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ పాతబస్తీలోని కార్వాన్ సమీపంలో ఓ హోటల్ నిర్వహించిన ఈయన తర్వాత జ్యూస్ దుకాణం పెట్టాడు. రాజేంద్రనగర్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఇప్పుడు మొహియుద్దీన్ పట్టుపడడంతో ఆయన నిర్వహించిన వ్యాపారాలు, కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు ఆయనకు ఎవరెవరితో సంబంధాలున్నాయి. అందులో ఉగ్ర కుట్రలూ ఉన్నాయా అనే కోణాల్లో విచారణ జరుపుతున్నారు.

ఉగ్రవాద కోణంతో 'రైసిన్' వంటి భయంకర విష పదార్థాన్ని నగరం నడిబొడ్డున తయారు చేస్తున్నా కనిపెట్టడంలో స్థానిక పోలీసుల నిఘా వైఫల్యం చెందడం ఆందోళనకరమైన విషయం. ఇప్పటికైనా హైదరాబాద్ నగర పోలీసులు ఉగ్ర కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రసాదాల్లో, నీటిలో 'రైసిన్' విషం కలపాలనే ప్రయత్నాలు చూస్తే నా చిన్ననాటి ఘటన గుర్తుకొస్తోంది. 1991లో అయోధ్య ఉద్యమం సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలో కర్ఫ్యూ విధించిన సమయంలో మంచినీటి సరఫరా ట్యాంకుల్లో విషం కలిపారనే ప్రచారంతో ఒక రోజంతా మేము నీళ్లు తాగకుండా బిక్కుబిక్కుమంటూ గడిపిన భయంకరమైన ఘటన కళ్లముందు మెదిలింది.

ఉగ్రవాదానికి మతం ఉండదని కుహనా మేధావులు, సెక్యులరిస్టులు నిత్యం వల్లె వేస్తుంటారు. వీరి వాదన తప్పని మరోసారి రుజువైంది. దేశంలో సనాతన ధర్మాన్ని అనుసరించే మెజార్టీలను లక్ష్యంగా చేసుకొని భగవంతుడి ప్రసాదంలో ప్రమాదకరమైన విషం కలిపి భారీస్థాయిలో ప్రాణాలను బలిగొనాలని ఉగ్రవాదులు ప్రయత్నించడంలో మతం కోణం లేదని మేధావులు చెప్పగలరా? లౌకికవాదం పేరుతో బుజ్జగింపులకు పాల్పడుతూ ఓట్ల రాజకీయాలకు ప్రాధాన్యతిచ్చినంత కాలం ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టలేమని 'రైసిన్' విష వంటి ప్రయోగాలు రుజువు చేస్తున్నాయి.

**– శ్రీపాద**



# నోటు పోయే... ఓటూ పాయే!

**హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం ఉప ఎన్నిక సరికొత్త అనుభవానికి వేదికయ్యింది. రెండు ప్రధాన పార్టీలు (కాంగ్రెస్, బీఆర్ఎస్) అపారంగా డబ్బును వెదజల్లాయి. మీటింగ్‌ల నుంచి పోలింగ్ బూత్ వరకు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అవి అడుగు పెట్టని వీధి లేదు, తాకని గడప లేదు, పట్టని చేయి లేదు. పని కన్నా ప్రచారమే పెద్దగా కనిపించింది. పోలింగ్ శాతం చూస్తే 50శాతాన్ని కూడా చేరుకోలేదు.**

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో పోల్ మేనేజ్ మెంట్, మనీ మేనేజ్ మెంట్ అద్భుతంగా చేశామని, ఓటింగ్ శాతం ఎంత నమోదైనా గెలుపు తమదంటే తమదని అధికార విపక్షాలు కాంగ్రెస్, బీఆర్ఎస్ ధీమా వ్యక్తం చేశాయి. ఓటర్లందరినీ కవర్ చేశామని ఒక పార్టీ అంటే.. ఓటర్ల జాబితా పక్కన బెట్టుకొని మరీ 80 శాతం మందికి పంపిణీ పూర్తయ్యిందని చెప్పుకున్నారు. కానీ పోలింగ్ నాటి రాత్రి నుంచే ఆ పార్టీల నేతల్లో ఒకరకమైన నైరాశ్యం అలుముకుంది. కాలనీలు, మురికివాడలనే తేడా లేకుండా పెద్ద ఎత్తున నగదు పంపిణీ జరిగింది. తీరా 48.8 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైంది. ఇది గత మూడు ఎన్నికల కంటే ఎక్కువ అయినా, పార్టీలు ఆశించిన దానికంటే తక్కువే. ఈ ఉప ఎన్నికలో దాదాపు రూ. వంద కోట్ల దాకా పంపిణీ చేశామని కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకులు అనధికారిక చర్చల్లో చెప్పుకున్నారు.

పోలింగ్ పూర్తయ్యాక కొన్ని ప్రాంతాల్లో పంపిణీ చేసిన డబ్బులు, ఆ ప్రాంతంలో ఓట్లేసిన వారి లెక్కలను సమీక్షించుకున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా అధికార, ప్రధాన ప్రతిపక్షాల పోల్ మేనేజ్ మెంట్, మనీ మేనేజ్ మెంట్ బిత్తర చూపులు చూడాల్సి వచ్చింది. పోలింగ్‌కు ముందురోజు కూడా నియోజకవర్గంలో కనీసం 80 శాతం ఓటర్లను కవర్ చేశామని, ఓటింగ్ శాతం ఎంత నమోదైనా గెలుపు తమదేనని ఆయా పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఇతర ఓటర్ల సంగతి ఎలా ఉన్నా, డబ్బులు తీసుకున్న వాళ్లయినా ఓటేస్తారనుకుంటే.. వారిలో సగం మంది కూడా పోలింగ్ కేంద్రాల ముఖం చూడక పోవడం ఆయా పార్టీల నేతలను కంగు తినిపించింది. ముఖ్యనేతల నుంచి బస్తీ నాయకుల దాకా ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేక పోయారు.

డబ్బులు విచ్చలవిడిగా పంపిణీ చేసిన పార్టీలకు ఓటర్లు ఝలక్ ఇచ్చారు. 58 మంది బరిలో ఉంటే, మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల తర్వాత అత్యధికంగా ఓట్లు వచ్చినది 'నోటా'కు కావడం విశేషం. సాధారణంగా ఏ ఎన్నికల్లోనూ నోటాకు పెద్దగా ఓట్లు రావు. అందులోనూ తక్కువ శాతం ఓట్లు పోలయ్యే చోట అది మరీ తక్కువగా ఉంటుంది. అయితే, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితి అందుకు భిన్నం. 924 మంది ఓటర్లు తమకు ఏ ఒక్క అభ్యర్థి నచ్చలేదని తేల్చిచెప్పారు.

డబ్బు, బహుమతుల ఎరతో గెలుద్దామనుకున్న వారు ఆ షాక్ నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు. వార్డు స్థాయి, బస్తీ స్థాయి నాయకులు ఓటర్ల జాబితాను పక్కన పెట్టుకొని ఆ ప్రాంతంలో ఓటు వేసిన వాళ్లెవరు? వేయని వాళ్లెవరు? అనే లెక్కలు తీస్తూ.. డబ్బులు తీసుకొని కూడా ఓటు వేయడానికి ఇంటి నుంచి బయటకు రాని వాళ్లను గుర్తించి తాము పంపిణీ చేసిన డబ్బులు, బహుమతులు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేసే అవకాశమూ ఉందంటున్నారు. అంతేసి మొత్తం తేరగా ఎందుకిస్తాం? తీసుకున్న డబ్బులు ఇవ్వాల్సిందే అని ఆయా పార్టీల నేతలు అంటుండగా, 'మేం డబ్బులు అడిగామా? మీరెందుకు ఇచ్చారు' అంటూ ఓటర్లు కూడా అదే స్థాయిలో నిలదీసిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఓటు వేయడం, వేయక పోవడం తమ ఇష్టమని, తమకు చెప్పడానికి మీరెవరంటూ ప్రశ్నిస్తున్నారట. మొత్తానికి ఫలితాలు వెలువడిన తర్వాత చూస్తే.. ఆ రెండు పార్టీలు డబ్బుల పంపిణీతో పోటీ పడినట్లు అర్థమయ్యింది.

మరోవంక, డబ్బు పంపిణీ కానీ కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు పోలింగ్ రోజు మొరాయించారు. తమకు డబ్బులు గానీ, బహుమతులు గానీ అందనప్పుడు ఓటు ఎందుకు వేయాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను నిలదీశారు. పక్క వాడలో, పక్క డివిజన్‌లో తమకు తెలిసిన వాళ్లకు పెద్ద మొత్తంలో రెండు పార్టీల నుంచి డబ్బులు అందాయని, తమకు ఎందుకు ఇవ్వరంటూ బహిరం గంగానే నిలదీయండం, దీంతో, అప్పటి కప్పుడు కొందరు డివిజన్ స్థాయి నేతలు ఓటర్లకు డబ్బులను పంపిణీ చేయడంపై వీడియోలు కూడా బయటకు వచ్చాయి. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు డబ్బులు పంచడం కెమెరాలకు చిక్కగా, ఆ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

గెలుపు ఓటములను అటుంచి రెండు పార్టీలు



ఖేదంలో ఉన్నాయి. తాము పంపిణీ చేసిన డబ్బులు, బహుమతులు పక్కదారి పట్టినా, అవి తీసుకొన్నవారు ఓటు వేయకపోయినా, తమ పార్టీ అభ్యర్థి అయితే గెలిచాడనే సంతృప్తి కాంగ్రెస్‌లో ఉంది. ఆర్ఎస్ పార్టీకి మాత్రం ఆ వెసులుబాటు దక్కలేదు. పైగా ప్రత్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఆ పార్టీ నేతలకు మింగుడు పడటం లేదు.

ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24వేల 729 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి మూడోస్థానంతో సరిపెట్టుకున్నారు. మొత్తం లక్షా 94వేల 631 ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98వేల 988, బీఆర్ఎస్ అభ్యర్థికి 74వేల 259, బీజేపీ అభ్యర్థికి 17వేల 61 ఓట్లు వచ్చాయి.

నగదు పంపకాలు పక్కన బెడితే, రాజకీయంగా చూస్తే.. ఈ నియోజకవర్గంలో ముందునుంచీ బీఆర్ఎస్ గెలుస్తూ వస్తోంది. ఇప్పుడా కంచుకోటకు బీటలు వారాయి. అక్కడ కాంగ్రెస్ పార్టీకి అంత పట్టు లేదని, స్వల్ప మెజారిటీతో అయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ ముఖ్యనేతలు ధీమాగా ప్రచారం చేశారు. కానీ ఆ స్థానాన్ని తన ఖాతాలో వేసుకుంది.

ఇక, కాంగ్రెస్...అధికారంలో ఉన్న కారణంగా ప్రచారంలో బీఆర్ఎస్‌ను సహజంగానే అధిగమించ గలిగింది. మంత్రివర్గంలోని దాదాపు సగం మంది ఉప ఎన్నిక ప్రచారం సమయంలో నియోజకవర్గంలో తిష్ఠ వేశారు. ఉదయపు నడక పేరుతో తెల్లవారు జామునే బస్తీల బాట పట్టారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లు డివిజన్ల వారీగా బాధ్యతలు పంచుకొని మరీ ప్రచారం చేస్తూ, తమ ఐక్యతను ప్రదర్శించారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో నాయకులంతా తూర్పూ పడమరలా ఉంటారని నానుడి. అయితే , ఈ ఎన్నికల్లో మాత్రం ఆ వాదనను పటాపంచలు చేస్తూ ఉమ్మడిగా, ఐక్యంగా ప్రచారం చేయడం పార్టీకి కలిసొచ్చింది. పైగా రాష్ట్రంలో అధికారంలో ఉండటం, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ మినహా మరో ప్రత్యామ్నాయం లేదన్న అంశాన్ని కూడా కాంగ్రెస్ నేతలు ఓటర్లలోకి బలంగా తీసుకెళ్లగలిగారు. వేరే పార్టీ అభ్యర్థి గెలిస్తే అధికార పార్టీ దగ్గరకు రానీయదని, అన్నింట్లోకి చూస్తే.... గతంలో ఈ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలైన మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు ఆగమేఘాల మీద మంత్రి పదవి ఇచ్చారు. ఫలితంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముస్లింలను తమవైపు తిప్పుకోగలిగారు. వాస్తవానికి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్ జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేసింది లేదు... కానీ, ఆ అంశం మాత్రం ముస్లిం ఓటర్లను ఆకట్టుకుంది.

ఇక,కేంద్రంలో ఎన్డీఏను నడిపిస్తున్న బీజేపీ మూడో స్థానానికి పరిమితమైంది. ఉప ఎన్నికల్లో ఇద్దరు కేంద్ర మంత్రులు సహ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు ప్రచారం చేసినా, ఓటర్లు ప్రలోభాలకే లొంగినట్లు ఆ పార్టీకి వచ్చిన ఓట్ల శాతాన్ని బట్టి అర్థమవుతోంది. నాయకులు ప్రచార సమయంలో స్పందన బాగానే ఉన్నప్పటికీ ఓట్లేసే సమయానికి మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు మొగ్గు చూపారని ఆ పార్టీ విశ్లేషిస్తోంది. తాము ఓటర్లను ప్రలోభ పెట్టబోమని, బహుమతులు, డబ్బుల పంపిణీకి తాము వ్యతిరేకమని బీజేపీ నేతలు ముందు నుంచే చెప్పుకుంటూనే వచ్చారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్నే చూపుతూ తమ పార్టీ అభ్యర్థి తరపున ఓట్లడిగారు. అయినా డిపాజిట్ కూడా దక్కలేదు. అయితే, అదే రోజు వెలువడిన బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఆ పార్టీలో జోష్ నింపాయి. అక్కడ తిరుగులేని మెజారిటీ సంపాదించి సాధించి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. ఆ సంబరాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆ పార్టీకి ఓ లెక్క కాదన్న చర్చ జరిగింది.

ఈ ఫలితాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ... తమ ప్రయత్నం తాము చేశామని, వాస్తవానికి జూబ్లీహిల్స్‌లో బీజేపీకి బలం లేదని, తమకు అక్కడ కార్పొరేటర్లు కూడా లేరని అన్నారు. అయినప్పటికీ తమ శక్తినంతా కూడగట్టుకుని ప్రచారం చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే గెలిచిందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఫలితాలపై సమీక్షించుకుంటున్నామని, ప్రజల తీర్పును శిరసావహిస్తామని చెప్పారు. జీహెచ్ఎంసీ ఎన్నికలపై మాత్రం దృష్టి పెట్టామని అన్నారు.

పోలింగ్ బూత్‌లలో ఏజెంట్లు, స్థానిక పార్టీ కార్యకర్తలు తమకు కేటాయించిన బూత్ పరిధిలో ఓటు వేసిన వారి జాబితాను సేకరించారు. దీనిని డబ్బు తీసుకున్నవారి ఓటర్ల జాబితాతో పోల్చి చూస్తూ, డబ్బు తీసుకుని కూడా ఓటు వేయడానికి రానివారిని గుర్తించే ప్రయత్నిస్తున్నారు. పార్టీల నేతలు ఇప్పుడు విడివిడిగా బృందాలను ఏర్పాటు చేసి, ఆ ఓటర్ల ఇంటికి వెళ్లి, తమ డబ్బును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఓటు వేయనప్పుడు డబ్బు దేనికి? ఓటు వేయడానికి రాలేదంటే, మీకు మా పట్ల విశ్వాసం లేదనే అర్థం. వెంటనే డబ్బు తిరిగి ఇవ్వండి అని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ ఊహించని పరిణామం ఓటర్లను కూడా షాక్‌కు గురి చేసింది. డబ్బు తీసుకున్నామని ఒప్పుకోవాలా, లేక అసలు తీసుకోలేదని వాదించాలా? అని వారు అయోమయానికి లోనయ్యారు. కొంతమంది ఓటర్లు తాము ఆ రోజు ఊళ్లో లేమని, లేదా అనారోగ్యంతో ఉన్నామని చెప్పడానికి ప్రయత్నించారు. మరికొందరు నిస్సహాయంగా తీసుకున్న డబ్బును తిరిగి ఇచ్చేసినట్లు కూడా తెలుస్తోంది.

మొత్తానికి పార్టీల నేతలు మాత్రం తాము ఇచ్చిన డబ్బులను తిరిగి వసూలు చేయడానికి ఆపసోపాలు పడ్డారట. ఈ వసూలు వ్యవహారం కేవలం డబ్బుకు సంబంధించినది మాత్రమే కాదు.. మన ఎన్నికల వ్యవస్థ, రాజకీయ నైతికతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

ఎన్నికల్లో డబ్బు ప్రభావం ఎంతగా పనిచేస్తుందో అనడనికి ఈ ఉదంతం నిదర్శనం. డబ్బు పంపిణీని అరికట్టేందుకు, ఓటర్లను ప్రలోభ పెట్టకుండా మరింత కఠినమైన చట్టాలు, నిఘా అవసరం. నమ్మకమైన, నిజాయితీ గల అభ్యర్థులను ముందుకు తీసుకువచ్చే బాధ్యత ఓటర్లదే. అలా చేస్తేనే ప్రజాస్వామ్యాన్ని రక్షించి, మన భవిష్యత్తును మనమే నిర్మించుకున్న వారమవుతాం.

**సుజాత గోపగోని**
**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**

# గణపతిదేవుడు




11

రుద్రయ చూపు గంగాధరుని వైపు.. కలుసు కుంటూ విడిపోతున్నాయి.

వివాహం ఎలాంటి ఆటంకం లేకుండా జరుగుతోంది.

తాళికట్టు శుభ ముహూర్తం సమీపించింది. అందరూ నవ వధూవరులకు ఆశీర్వదించడానికి లేచి నిలబడ్డారు.

గంగాధరుని చూపు రుద్రయ చూపుతో కలిసింది.

మరుక్షణం రుద్రయ ఎగిరి దూకి జైతుగి నడుము దొరక బుచ్చుకుని చురక ఆయన కంఠానికి గురిపెట్టాడు.

లిప్త కాలంలోనే కాకతీయ మెరపుయోధులు అక్కడున్న యాదవ ముఖ్యులపైకి లంఘించి అందరి కంఠాలకు తమ చురకలను ఆనించారు. ఇదంతా క్షణంలో వెయ్యోవంతు కాలంలో జరిగిపోయింది. పెళ్లి మండపం బిర్ర బిగదీసుకుపోయింది. మహిళలు హాహాకారాలు, కేకలతో మేళతాళాలు, వేద పఠనాలు ఆగిపోయాయి.

రుద్రయ కరకు గొంతుక పెళ్లి పందిరి అంతా మారుమ్రోగింది.

“జైతుగి మహారాజా.. మా యువరాజులవారిని వెంటనే బంధవిముక్తులను చెయ్యాలి. కారాగారం నుండి ఘడియల్లో ఇక్కడికి తోడ్కొని రావాలి. లేకుంటే మీకు ఇక్కడే శవ సంస్కారాలు జరిపిస్తా..”

జైతుగి తలతిప్పి భల్లాలుని వంక చూశాడు. ఆయన చిద్విలాసంగా మీసాన్ని దువ్వాడు. అంటే వీళ్లందరూ కూడబలుక్కుని ఇక్కడికి వచ్చారన్నమాట. సర్వసేనాని జల్లన, ముగ్గురు సంధివిగ్రహీలు, వియ్యం కులు గంగాధరుడు, హేమాద్రి కూడా మౌనంగా చూస్తున్నారు. వారి మౌనంలో ఇది.. ఈ మెరుపు దాడి.. వారందరికి తెలిసే జరిగిందన్నది ప్రస్ఫుటం.

చేసేదేమీ లేక నిర్వికారంగా ఆజ్ఞాపించాడు జైతుగి.

“జల్లనసేనానీ.. అతన్ని బంధవిముక్తుడిని చేసి ఇక్కడకు తీసుకురండి.”

మరి పది ఘడియలకు కాకతీయ యువరాజు గణపతిదేవుడు మెరపువీరుల మధ్య వివాహమండ పానికి విచ్చేశాడు.

పీలగా.. శరీరమంతా కృశించి, కళ్లలో జీవం నశించి, కేవలం కదిలే ఓ బొమ్మలా కనిపిస్తున్నాడు గణపతి.

తమ యువరాజును చూసుకుని కాకతీయ యోధుల కన్నుల్లో ఉద్వేగం.. ఆనందబాష్పాలు.

రుద్రయ గొంతుక మళ్లీ గర్జించింది. “గంగాధరా.. చెప్పు. జైత్రపాలుని తల త్రుంచి వేయనా.. అనుజ్ఞ ఇవ్వు..”

గంగాధరుడు కంగారుగా అరిచాడు. “రుద్రా.. ఆగాగు. ఇది వేదమంత్రాలు ఘోషిస్తున్న పవిత్ర వివాహవేదిక.

దీనిని రక్తసిక్తం కావించొద్దు. యువరాజుని తీసుకుని నువ్వు వెళ్లిపో. నా కొడుకు వివాహ ప్రశాంతంగా జరగనివ్వు..”

దేవరసుడు, హేమాద్రి పంత్ కూడా రుద్రసేనాని ముందు మోకరిల్లారు చేతులు జోడించి.

జైతుగి ఏమీ చెయ్యలేక హుంకరించాడు, “ఆనాడే ఈ గణపతిని నరికి పారేసి అనుమకొండ స్వాధీనం చేసుకుని రావాల్సింది. తప్పు చేశాను..”

“ఇప్పుడు మేమా తప్పు చెయ్యం జైత్రపాలా. శత్రుశేషం లేకుండా దేవగిరినంతా అగ్నిప్రీతం చేసి వెళతాం..”

యుద్ధావేశంతో ఊగిపోతున్నాడు రుద్రయ. ఆయన కంఠధ్వనికి సహ్యాద్రి పర్వతాలు కంపిస్తు న్నాయి.

అప్పుడు బల్లాలుడు స్పందించాడు, “రుద్రసేనా.. మహారాజులవారిని విడిచి పుచ్చు. ఇది వివాహ వేడుక. అందునా బ్రాహ్మణ పెళ్లి. ఇక్కడ కత్తులకు చురకలకు ప్రవేశం లేదు. జరిగింది జరిగిపోయింది. కాకతీయుల వీరత్వం మాకు తెలుసు. జైత్రపాలుడు మీపై గెలిచాడు. మహాదేవరాజును సంహరించి యువరాజుని బంధించారు. అలా వారూ విజయులే. కాబట్టి ఇరువురూ ఆవేశాలు వదిలేయండి. సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోండి!” ఆగాడు.

ఉద్రిక్తత కొంచం తగ్గింది.

తర్వాత సోమలదేవిని దగ్గరకు పిలిచాడు భల్లాలుడు. ఆమె చెయ్యి పట్టుకుని అన్నాడు.

“నాదొక సంధి ప్రతిపాదన. కాకతీయ మహానేత, ఒకప్పటి మా సామంతుడు, మా విశ్వాసపాత్రుడు రుద్రదేవుడు నిర్వహించినదే వివాహ బంధం. కాకతీయ యువరాజు గణపతిదేవునికి, దేవగిరి యువరాణి సోమలదేవికి వివాహం. ఇది నా ప్రతిపాదన. ఇరుపక్షాలు దీనికి అంగీకరించాలని మా మనవి!!”

ఇందులో కాదు వద్దు అనేవారు జైత్రపాలుడు, చిల్లాదేవి!

ఆయన భార్య వంక చూశాడు. ఆమె ఏమి చెప్పాలో తెలియనట్లు అయోమయంగా చూస్తోంది.

అది చూసిన భల్లాలుడు, “పురోహితులారా.. ఆ వివాహపీఠానికి ప్రక్క మరొక పీఠం వేయించండి. ఊ.. వెళ్లండి యువరాజా.. పీఠం అలంకరించండి..”

భావరహితంగా వెళ్లి పెళ్లిపీఠంపై కూర్చున్నాడు గణపతిదేవుడు. అనంతరం రుద్రయ వెనక్కు తగ్గగా జైతుగి, చిల్లదేవి దంపతులు పుత్రిక సోమలను స్వయంగా వేదిక పైపు తీసుకువెళ్లారు.

“ఊ.. మ్రోగించండి భజంత్రీలు..”

అందరిలో ఉత్సాహం కలిగించి రెండు జంటలకు హైందవ సంప్రదాయంలో పూర్తి స్థాయి వివాహం జరిపించి మంత్రాక్షతలతో దీవించాడు హోయసల భల్లాలదేవ మహారాజు.

ఓ మహా ఉపద్రవానికి పరిష్కారం లభించింది.

ఈ సమస్య పరిష్కారంలో ముఖ్య పాత్రధారులు మూడు రాజ్యాల సంధి విగ్రహీలు కాగా తెర వెనుక మంత్రాంగం నిర్వహించింది భలాల్లదేవ మహారాజు, గంగాధరమంత్రి, రేచర్ల రుద్రయ, హేమాద్రి పంత్.

దేవగిరిలో యుద్ధఖైదీగా ఉన్నకాలంలో గణపతి దేవుని అనుభవాలు ఓ అద్భుత పాఠ్యాంశం.

గెలుపు ఓటములకు పెద్ద తేడా లేదు. గెలుపు అనే అంతిమ దశకు ఓటమి అనేది తొలి దశ. అదే అసలైన పునాది. గణపతి దేవుడు ప్రేమ జీవితంలో ఓడిపోయాడు. అదే పునాదిగా అతని పాలనా జీవితం ప్రారంభమయింది. అంటే కాకతీయ



మత్తి భానుమూర్తి

## ‘జాగృతి’ నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

వంశజుల చిరకాల వాంఛ అయిన ఆంధ్ర సామ్రాజ్య స్థాపనకు ఈ ఓటమే పునాది అయింది. తెలుగుజాతి చరిత్రలో ఏకైక సామ్రాజ్యాధినేతగా.. తొలి తెలుగు చక్రవర్తిగా గణపతిదేవుడు పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలచిపోయింది. ఈ పునాదిపై ఎన్ని మెట్లు నిర్మించుకుంటూ ఎక్కి ఆయన చక్రవర్తి సింహాసనాన్ని అధిరోహించాడో చూద్దాం!!

✻ ✻ ✻

మొదటి మెట్టు: కాకతీయ కేతనం

కాకతీయ కేతనం ఆకాశం వైపు పైకెగసి విజయగర్వంతో రెపరెపలాడసాగింది.

ఎత్తి పట్టుకున్నవాడు మహావీరుడు రేచర్ల రుద్రసేనాని. స్కంధావారం నుండి సైనిక పారావారం విజయ సంబరాల మధ్య అనుమకొండ వైపు కదిలింది. కొత్త దంపతులు చిరంజీవి గణపతి దేవుడు, చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి సోమల దేవిలతో.

వివాహం వేగంగా అప్పటికప్పుడు జరపాల్సి వచ్చినా వివాహానంతర సంబరాలు మాత్రం రాజ్య రాజ్యాలు చెప్పుకునేలాగా జరిపించాడు జైత్రపాలుడు.

ఈ వివాహవార్త విని అనుమకొండలో మిశ్రమ స్పందన కనిపించింది. రాజనగరి మాత్రం హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకుంది. మహారాజుల భార్యల విషయంలో ఎవ్వరికి ప్రత్యేక పట్టింపులేమీ ఉండవు. ముందు శత్రువుల చేత చిక్కిన తమ భవిష్యత్ మహారాజు గణపతిదేవుడు బ్రతికి బయటపడటం.. ఈ జన్మకు చాలు.

కాకతీయ బంధుజనమంతా దేవగిరి తరలి వచ్చింది. గణపతిని చూసుకుని కౌగిలించుకొని తనివితీరా ఏడ్చారు. అమ్మ, పెద్దమ్మ, అప్పచెల్లెళ్లు, తమ్ముళ్లు తదితర పరివారమంతా ఏడ్చి ఏడ్చి తమ గుండె బరువును దించుకున్నారు. అందరూ రేచర్ల రుద్రయకు, గంగాధరమంత్రికి సాగిలపడ్డారు.

కాకతీయ పరివారమంతా కాకతీయ కేతనం సమున్నతంగా నిలబడినందుకు, తమ ఆశాదీపంగా, లోకోత్తరుడుగా రుద్రదేవుడు రూపుదిద్దిన యువరాజు, భావిమహారాజు గణపతిదేవుడు మళ్లీ తన పూర్వ స్థానానికి చేరినందుకు ఆనందబాష్పాలు రాలిస్తే కాకతీయవంశంతో వియ్యమందినందుకు సేవణ వంశం, దేవగిరి రాజ్యం పరవశించాయి.

వివాహానంతర సంబరాలను జైత్రపాలుడు, చిల్లాదేవి నిండు మనసుతో నిర్వహించారు. రెండు రాజ్యాలు నిన్నటివరకు ఒకరి పీకకు మరొకరి ఖడ్గాలను గురిపెట్టిన వైనం మరచి ఈ సంబరాలలో మైమరచి పాల్గోవడం అబ్బురం.

ఇక సామలదేవి.. పెళ్లి కుమార్తె విజయాట్టహాసం చేసింది. రాజనగరి మైదానంలో గణపతి వీరోచిత ప్రవర్తన చూసినప్పుడే ఆమెకు లోలోన అతనిపై ఓ మోహభావం అంకురించింది. అయితే గణపతి అద్భుత మేధస్సు, పాలనకు సంబంధించి అనేక అంశాలపై అతనికున్న పట్టు, వీరత్వం వారినందరినీ ఆకట్టుకున్నాయి. అతడు తమకంటే కాస్త పైస్థాయి రాచరిక వీరుడు అనే భావన రెండు మూడు రోజుల్లోనే వారికి కలిగింది.

ఆడపిల్లల మనసు దోచే అతని శారీరక, రాచరిక వీరత్వం, పరిణీత హాస్య ధోరణి సోమలను కూడా ఆకర్షించింది.

అనేకానేక సంఘటనలు జరిగి జరిగి చిట్టచివరికి ఈ పెళ్లి ప్రతిపాదన పెళ్లి పందిరిలో విన్నప్పుడు ముందు ఆమె రెండు లిప్తలకాలం నివ్వెరపోయింది. వెను వెంటనే



అంగీకారంతో కూడిన సిగ్గుతో తలవాల్చింది.

ఇప్పుడు తన ఊహల్లోని ఆ మహావీరుడు తన భర్తగా తన మెడలో తాళికట్టి శోభనమందిరంలో కళ్లెదుట ఉన్నప్పుడు ఆమె ప్రపంచాన్ని జయించినంత మోహావేశంతో భర్తను చూసింది.

అప్పుడు గుర్తించింది అతని నిర్లిప్తత.

తన లాగా ఉత్సాహంగా.. ఎప్పుడెప్పుడు తన భార్యతో కూడదామా అన్న శృంగార మోహావేశంలో లేడు. ఏదో అలా తల్పంపై కూలబడ్డాడు. ఎటో చూస్తున్నాడు. ఏదో తలపోస్తున్నాడు. దిగులుగా ఉన్నాడు. అప్పట్లో క్రీడా మైదానంలో యౌవనాశ్వంలాంటి యువ గణపతి ఇప్పుడు ఇక్కడ ఈ ఏకాంతంలో దిగులుగా ఉండటం..అందులోనూ పెళ్లికొడుకుగా కూడా. మొదట ఆమె ఆశ్చర్యపోయి నా కొన్నిలిప్తల సమయంలోనే కోలుకుంది. తన భర్త.. కొత్త పెళ్లికొడుకు దిగులుకు కారణం గుర్తించింది.

ఆమెకు నవ్వొచ్చింది. అందగాడైన పురుష సింహం.. తన భర్త.. మరింత ముద్దొచ్చాడు. అతని వైపు కదిలింది.

నిన్నటిదాకా తన ముందు అతడు ఓ యుద్ధఖైది. ఇవ్వాళ తన భర్త. అందుకే కొంచం మొహమాట పడుతున్నాడేమో.. ‘నీ మొహమాటం నేను తొలగిస్తానుగా..’ అనుకుంది చిలిపిగా సోమల.

బ్రతికున్నంతకాలం వారిద్దరి దాంపత్యం ఇలాగే కొనసాగుతుందని వారిద్దరూ అప్పుడు గుర్తించలేదు.

✻ ✻ ✻

గణపతిదేవుడు, సోమలదేవిల వివాహ సంబరాలలో రెండు రాజ్యాలు.. రెండు రాజ కుటుంబాలు.. రెండు రాచ నగరులు పరవశించి పోతుండగా తను మాత్రం ఒంటరిగా.. దిగులుగా.. తను ఎక్కడైతే ఖైదీగా ఉన్నాడో ఆ రాజ మందిరంలో.. మౌనంగా చేతులు వెనక్కు కట్టుకుని తిరుగుతున్నాడు కొత్త పెళ్లికొడుకు గణపతిదేవుడు.

దేనికోసం.. ఎవరి కోసం..

కవ్వల కోసం! నాగతిస్య కోసం.. కేయూర కోసం..

చెప్పరాని దిగులుతో.. మాటలు లేని దుఖంతో.. కనిపించని ఆప్తుల కోసం.. గడిపిన ఆ కాస్త కాలం.. ఆ కొన్ని అమృతక్షణాలు.. ఆ సన్నివేశాలు.. ఆ మధురిమలు తలచుకుంటే కొద్ది కాలం.. కొన్ని లిప్తల క్షణాల కాలం.. అన్నీ మళ్లీ మళ్లీ కళ్లముందు నిద్రలోనూ.. కలల్లోనూ ముందు వెనక కదలాడుతూ..

కనువిందుచేస్తూ.. ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఉంటే.. కళ్లు వెదికి వెదికి అలసిపోయాయి. ఎవరిని అడగాలి.. ఏమని అడగాలి..

అప్పుడు తను ఓ యుద్ధఖైది.. ఏమి అడిగితే ఏమి జరుగుతుందో తెలియదు.

ఇప్పుడు ఆ ఇంటి అల్లుడు.. ఏమి అడిగితే ఏమి జరుగుతుందో తెలియదు.

భారంగా ఓ కుడ్యానికి తలవాల్చి కళ్లు మూసుకున్నాడు.

కవ్వలా.. ఎందుకు నా జీవితంలోకి వచ్చావ్.. ఎందుకు దూరమయ్యావ్.. ఎవరు నిన్ను చంపారు. నీ వాళ్లా నా వాళ్లా.. ఎందుకు..? తప్పెవరిది.. నీదా నాదా..?

నా ఆత్మీయుడు.. నావాడు నాగతిస్య!! నా కోసమే నియోగించారట.. ఏమయ్యాడు?? చంపేశారా.. ఏమిటి వాడు చేసిన తప్పు? నన్ను పెళ్లి మండపానికి పంపడమే వాడి తప్పయ్యిందా.. ఆ రోజే మావాళ్లు మెరుపుదాడి చేయడం కాకతాళీయమా..? ఆ దేవుడు నా మొహాన రాసిన రాతా..?

జరిగిన సంఘటనలతో దిమ్మెరబోయిన గణపతి పెద్దలు చెప్పినట్లల్లా చేశాడు. పెళ్లి మండపానికి తీసుకుపోతే వెళ్లాడు. బట్టలు మార్చుకోమంటే మార్చుకున్నాడు. పెళ్లిపీటలపై కూర్చోమంటే కూర్చు న్నాడు. ఈ అమ్మాయికి తాళి కట్టమంటే కట్టాడు.

అంతా మౌనం మౌనం.. లోలోపల బిగ్గరగా రోదన. గుక్కలు పట్టి ఏడుపు.. ఎవరు వింటారు.. ఎవరి గుండెల్లో తలపెట్టి చెప్పుకోవాలి.. ఇవన్నీ ఎవరికి కావాలి?!

ఏమైయ్యింది అసలు! ఇది క్షణికమై శాశ్వతమైన దివ్యానుభవం! జీవితంలో ఏమి జరిగినా ఎందరు యువతులు తన జీవితంలోకి వచ్చినా.. ఎన్ని యుద్ధాలు చేసినా.. ఎన్ని రాజ్యాలు గెలిచినా.. భార్య అనే ఈ స్త్రీతో ఎన్నో రాత్రులు గడిపినా, పిల్లలు పుట్టినా.. వాళ్లు పెద్దవాళ్లై.. తను ముసలివాడు

**కొయ్యబారిపోయాడు గణపతి. ఆ మనిషి సేవణ యువరాజు సింఘణదేవుడు.. తన బావమరిది. కాబోయే దేవగిరి మహారాజు. తన కదలికలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నా డంటే.. తనతో ఇప్పుడు బావగారూ అని స్నేహంగా ఉన్నా తర్వాతి కాలంలో తనకు జీవితాంతం పక్కలో బల్లెం కావచ్చునన్న భావన లిప్తలో వెయ్యోవంతు కాలంలో మెరిసింది!**

అయినా.. రేపో మాపో చచ్చే క్షణాలు వచ్చినా.. యముని మహిషపు లోహగంటలు చెవుల వద్ద మ్రోగుతున్నా.. ఈమెను.. ఈ తన జీవితంలోకి ప్రవేశించి మనసునంతా ఆక్రమించిన ఆ స్త్రీ మూర్తిని మరచిపోగలడా..?

"జయము జయము యువరాజా.. యువరాణి సోమలదేవమ్మగారు తమరిని భోజనశాలకు తీసుకుపోవలసినదిగా ఆదేశించారు.."

వెనగ్గా వినపడిన మాటలతో ఆలోచనలు ఆగిపోయాయి.

తల ఎత్తి చూశాడు గణపతి. అప్పటికే గతంలో అతన్ని ఉంచిన రాజప్రాసాదపు కారాగారం లాంటి గది, అవతలగా కవ్వలతో మనసులు పంచుకున్న గది, దూరంగా క్రీడామందిరం, వ్యాయామశాల.. అన్ని దాటుతూ చాలా దూరం వచ్చేశాడు.

వెనుదిరిగి వార్త తెచ్చిన భటుడ్ని చూశాడు. తలవంచి నిలబడి ఉన్నాడు.

చటుక్కున అడిగాడు, "నాగతిస్య.. నాగతిస్య అనే దీప రక్షకుడు.. దీపాలకు నూనె పోసేవాడు తెలుసా నీకు?!"

వాడు తలెత్తలేదు. కాసేపు మౌనంగా ఉన్నాడు. మౌనమే.. మాట లేదు.

ఆశతో మళ్లీ అడిగాడు. వాడు ఉలిక్కిపడి తల అడ్డంగా ఊపాడు.

నిరాశగా వెనుదిరిగాడు. వెనగ్గా భటుడు..

పదడుగులు నడిచాక.. ఆశ చావక మళ్లీ అడిగాడు. వాడు తల వంచుకున్నాడు.

మరో పదడుగులు నడిచాక అడిగాడు, "నీ పేరేవిటి??"

వాడు రెండు లిప్తలు తటపాయించి అన్నాడు, "పరిచారికుడు యువరాజా.."

తల ఎత్తడం లేదు. ఏమీ చేయలేక నడుస్తున్నాడు. వాడు వెనుకనుండి ముందుకు వచ్చాడు. దారి చూపు తున్నట్లు నడుస్తున్నాడు. రాజప్రాసాదం లోపలికి అడుగుపెడుతూ వాడు మరో వైపు చూసి గణపతి కళ్లలోకి చూశాడు.

వాడేదో కళ్లతో చెబుతున్నట్లు గుర్తించి గణపతి నివ్వెరపోయాడు.

ఆ పరిచారకుడు తల వాల్చుతూ మరో వైపు చూపుతున్నట్లుగా గణపతి కళ్లలోకి చూశాడు. వాడు ఏదో చెబుతున్నట్లు గుర్తించిన గణపతి అటుగా తలతిప్పి చూశాడు. అక్కడ నిలబడి ఉన్న ఓ మనిషి ఇటే చూస్తున్నాడు.

కొయ్యబారిపోయాడు గణపతి. ఆ మనిషి సేవణ యువరాజు సింఘణదేవుడు.. తన బావమరిది. కాబోయే దేవగిరి మహారాజు. తన కదలికలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నాడంటే.. తనతో ఇప్పుడు బావగారూ అని స్నేహంగా ఉన్నా తర్వాతి కాలంలో తనకు జీవితాంతం పక్కలో బల్లెం కావచ్చునన్నభావన లిప్తలో వెయ్యోవంతు కాలంలో మెరిసింది!

* * *

మరి కొన్ని రోజుల తర్వాత ఓ శుభముహూర్తాన కాకతీయ మహాపరివారం అనుమకొండ వైపుగా కదిలింది.

దాదాపు రెండేళ్ల తర్వాత స్వంత ఇంటికి బయలుదేరడంతో సైన్యం మహదానందంతో.. ఆటలతో పాటలతో రెచ్చిపోతూ నడుస్తోంది.

కాకతి పారావారానికి ముందు నడుస్తున్న రుద్రసేనాని తమ మహాశ్వంపై కేతనం ఎత్తి పట్టి కదలగా వెనుక కదిలింది.

దేవగిరి యువరాణిని పరిణయమాడి ఆమెను తన చెంతనే కూర్చోబెట్టుకున్న యువనేత గణపతి దేవుడు అధిరోహించిన మహామత్తగజం సైన్యం మధ్యగా నడుస్తోంది. అంబారీపై కూర్చున్న ఆ అపు రూప యువజంట మొత్తం సైనిక పారావారానికి కనిపిస్తూ కనువిందు చేస్తోంది. నడుస్తున్న సైనికులు అప్పుడప్పుడూ తలతిప్పి తమ యువరాజ దంపతులను చూసుకుంటూ మీసం పై చేయివేసి గర్వంగా రొమ్ము పొంగించి నడుస్తున్నారు.

నిజానికి వివాహమైన యువరాజు ఇంత తక్కువ కాలం అత్తవారింట ఉండడం రాజకుటుంబ వర్గాలలో కాస్త చోద్యమే. సైన్యమే కాదు గణపతి కూడా అక్కడ ఎక్కువ కాలం ఉండడానికి సుముఖత



చూపలేదు. ఎప్పుడెప్పుడు అనుమకొండ వెళ్లిపోదామా అని అందరిని తొందరపెట్టాడు. తదనుగుణంగానే కాకతీయ పెద్దలు జైత్రపాలకునితో మంతనాలు జరిపి తిరుగుప్రయాణానికి ముహూర్తం నిర్ణయించారు.

మరి మాసం రోజులకు తమ యువరాజ దంపతులను చూసుకుని అనుమకొండ మురిసి పోయింది.

గణపతి దంపతులను చూసి కన్ను తడవని మనిషి లేడు. సైనికులు తమ కుటుంబాలను చూసుకుని బెంగ తీర్చుకుంటుండగా సాధారణపౌరులు తమ యువరాజ దంపతులను కనులారా చూసుకుని మురిసిపోయారు.

రాజప్రాసాదం ఉద్యోగులు, భటులు.. ఒకరేమిటి అందరూ తడిసిన కన్నులతో ధర్మపత్ని సమేతంగా తిరిగి వచ్చిన తమ యువరాజును చూసుకుని ఆనందంతో పరవశులయ్యారు. ఇక్కడ కూడా అంబరాన్ని అంటుతున్న సంబరాలతో కాకతీయ రాజ్యమంతా.. అనుమకొండ పురమంతా పులకిస్తుంటే మానసికంగా ఒంటరిగా.. దిగులుగా ఒక్కడిగా కొత్త పెళ్లికొడుకు గణపతి..

అక్కడితో పెద్దలు ఆగలేదు.

మరో సుముహూర్తాన గణపతిదేవుడు కాకతీయ మహారాజుగా అభిషక్తుడయ్యాడు.

ఆ సంబరాలు.. హర్షాతిరేకాలు.. వాడవాడలా రాజ్యపు నలుమూలలా పండుగ వాతావరణం అందరిని పుల కాంకితులను చేస్తున్నా నిర్లిప్తంగా ఉన్నవాడు గణపతిదేవుడు.

గణపతి స్థితప్రజ్ఞుడు. సహజంగా చిన్ననాటి నుండి చుట్టూ ఉన్న వాతావరణం.. రుద్రదేవ మహారాజు గారి ప్రత్యేక పెంపకం.. చదువు.. పుంభావ సరస్వతుల సాహచర్యం.. అతన్ని స్థిత ప్రజ్ఞుడ్ని చేశాయి. ఎప్పుడూ తేజరిల్లే

ఉత్సాహంతో చురుకుతో.. మంచిమాటలతో చుట్టూ ఉన్నవారిని ఆహ్లాదంలో ఆనందంలో ఉంచగల ఉపజ్ఞ ఉన్నవాడు.

సాధారణ సమాజంలో.. సాధారణ వ్యక్తిగా జీవించడం ఏ మాత్రం అనుభవం లేదు. కాని 'రాజుగా నువ్వు పేద ప్రజలను ఆదుకోవాలి. అందరిని సమదృష్టితో చూడాలి. రాజ్యం కోసం.. మనలను నమ్ముకున్న ప్రజల కోసం.. నువ్వు బ్రతకవలసి ఉంటుంది..' లాంటి సుభాషితాలను, ఉద్బోధలను చిన్ననాటి నుండి విన్నవాడు కావడంతో కష్ట సహిష్ణుత అనేది రాజ్యపాలనలో అవశ్యమన్న భావనతో సహజంగా దేనికీ తొణకని స్థితప్రజ్ఞత్వం ఒంట బట్టింది. అలాంటి ఎదురులేని ఎదుగుదల వయస్సులో హటాత్తుగా యుద్ధఖైదీగా చెరసాలలో ఉండటం ఊహాతీతమైన అనుభవం. అప్పుడు కూడా తొణకలేదు. బేలతనం అసలే లేదు.

శత్రువు చెరసాలలో ఉండటం.. అక్కడ జరిగిన సంఘటనలు, తెలియని రాజ తంత్రాలు.. తెలిసిన ఓ ఆడపిల్ల మాధుర్య సాహచర్యం, వయసులో చిన్నపాటి శృంగార భావనలతో కూడిన అమ్మాయి దగ్గరితనం.. ఏవో తెలియని ఏవేవో కబుర్లు.. ముచ్చట్లు.. అతనిని ఓ అద్భుత స్వర్గలోకంలోకి తీసుకుపోయాయి.

కానీ కాని ఆ కాళరాత్రి.. కరాళ రాత్రి.. కవ్వలను ఎవరో చంపివేయడం..

అదే అతన్ని చకితుడ్ని చేసి జీవితాంతం మరచిపోలేని పీడకలను మిగిల్చింది. అయితే స్థితప్రజ్ఞుడు కాబట్టి అతడు తట్టుకున్నాడు. ఎవరికీ అనుమానం కలగని రీతిలో పెద్దలు చెప్పినదల్లా చేశాడు. చివరికి సోమలదేవి కోరుకున్నవిధంగా శృంగారంలో కూడా పాల్గొంటున్నాడు. కారణం అతని మానసిక పరిపక్వత.. స్థిత ప్రజ్ఞత!

అయితే గణపతి ఉదాసీనత.. కదలికల్లో పనుల్లో నిర్లిప్తత.. జీవం లేని నవ్వులు.. మధురత లేని మాటలు.. ఒక్కరు గుర్తించారు.

ఆ ఒక్కరు ఒకరోజు అడిగారు ఒంటరిగా ఉండగా చూసి..

"గణా! ఏమైంది నాన్నా.. ఎందుకు అలా.. కనిపించని ఏదో దిగులు.. ఏదో పోగొట్టుకున్న వాడిలా.. ఏమైంది నాకయినా చెప్పవా తండ్రి..!"

అంతే. గుండెల్లో హిమాలయాల్లా విస్తరించి కైలాస పర్వత స్థాయికి ఎదిగిన దుఃఖం ఒక్కసారిగా బద్దలయ్యింది.

ఏడ్చాడు. గుండెలవిసేలా ఏడ్చాడు. వెక్కి వెక్కి రోదించాడు. కాని కాని ఒక్కమాట కూడా పెదవి దాటకుండా చూసుకున్నాడు.

**(సశేషం)**


## జాగృతి యాప్ వినియోగంపై విన్నపం

**జాగృతి**

ఏడున్నర దశాబ్దాలకు పైబడిన సుదీర్ఘ ప్రస్థానంలో సాంస్కృతిక ఔన్నత్యం, రాజకీయాలు, సామాజిక అంశాలు, వర్తమాన సమస్యలు, కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, పర్యావరణం వంటి పలు అంశాలను చర్చించే విలువైన ఎన్నో వ్యాసాలను జాగృతి అందిస్తూ వస్తోంది. ఈ సంవత్సరం సంఘ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నాము.

**ఈ సందర్భంగా పాఠకులకు మరింత చేరువయ్యేందుకు జాగృతి యాప్‌ని సిద్ధం చేశాం.**

యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడానికి ప్లేస్టోర్‌లో **Jagriti Weekly** అని సర్చ్ చేయండి లేదా పక్కనున్న QR Code స్కాన్ చేయగలరు.

APP Login -ఎడమవైపు Menu మీద క్లిక్ చేసి, Login ఎంపికపై క్లిక్‌చేస్తే Login Screen కనిపిస్తుంది.

1. తెరపై కనిపించే యూజర్ నేమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావచ్చు.
2. Login Screen కింద **Click here to** login with Phone Number పైన క్లిక్ చేసి ఫోన్ నెం. నమోదు చేస్తే, మీ మొబైల్‌కి OTP వస్తుంది. OTPతో లాగిన్ అవ్వండి.

3 మొదటిసారి Login కాగానే, Password మార్పు చేసుకోమని సందేశంతో Screen వస్తుంది. మార్చుకొని, మరలా Login అవ్వాలి.

4 Dashboard: Profile information – User Id, Name, Profile status, Start, End Date, and Receipt Amount వివరాలు కనిపిస్తాయి.

5 Profile Management : View Profile–మీ వ్యక్తిగత చిరునామా, అమౌంట్ వివరాలు చెక్ చేసుకోండి. చిరునామా మార్పు కోసం పైన ఉన్న **JAGRITI** లోగోకి పక్కనే ఉన్న Edit Profileని క్లిక్ చేయండి. పోస్టల్ అడ్రసు ఇచ్చి, పిన్‌కోడ్ టైప్ చేస్తే రాష్ట్రం, జిల్లా వివరాలు వాటంతట అవే వస్తాయి. మండలం, సబ్ పోస్ట్ ఆఫీసు, సంఘ విభాగ్, జిల్లా, ఖండ/నగరాలను మీరు ఎంపిక చేస్తే సరిపోతుంది.

6 Support ticket: మీకు ఏదైనా సమస్య ఉంటే ఇందులో నమోదు చేయండి. 24 గంటలో మీకు కాల్ చేస్తాము.

7 మిగితా వివరాలు Subscriber Login Videoలో చూడండి.

**– మేనేజర్**



అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి ఎన్నికైన రోజు గత ఏడాది నవంబర్ 6వ తేదీ.. సరిగ్గా ఏడాది తిరిగేసరికి స్థానిక ఎన్నికల్లో ట్రంప్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. కొన్ని రాష్ట్రాల గవర్నర్ పదవులకు, నగరాల మేయర్ పదవులకు జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు ఘోరంగా పరాజయం పొందారు. డెమోక్రాట్లకు ఘన విజయం లభించింది. ఏడాది కాలంలోనే ట్రంప్ పాలన పట్ల అమెరికన్లలో విముఖత ఎందుకు వచ్చిందనే చర్చ మొదలైంది. అమెరికాను అన్నింటా అగ్రగామిగా తీర్చిదిద్దాలనే తపన ఆయనలో ఉండటం తప్పేమీ కాదు. కానీ 'మాగా' (మేక్ అమెరికా గ్రేట్ అగైన్) పేరుతో వలసదారులకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారిపోయాయి.

# ప్రవాస భారతీయుల జోరు..

బయటి నుంచి వచ్చిన వారు అమెరికన్ల ఉద్యోగావకాశాలను కొల్లగొడుతున్నారని ట్రంప్ మద్దతుదారుల వాదన. వలసదారులను బలవంతంగా పంపించేందుకు ఆయన తీసుకున్న నిర్ణయాలు వివాదాలకు దారి తీశాయి. ఫెడరల్ ప్రభుత్వ షట్‌డౌన్, ఆర్థిక సమస్యలు, ప్రపంచ దేశాలపై సుంకాల మోత, ఉద్యోగుల తొలగింపును ఆ దేశ ప్రజలు హర్షించలేకపోతున్నారు. ట్రంప్ విధానాలపై అసంతృప్తి కారణంగా ఓటర్లు డెమోక్రాట్ల వైపు మొగ్గు చూపారు. న్యూజెర్సీ, వర్జీనియా రాష్ట్రాల గవర్నర్ ఎన్నికలు, న్యూయార్క్ సిటీ మేయర్ రేసు సహా ముఖ్యమైన పోటీలలో డెమోక్రాట్లు మొత్తం స్వీప్ చేశారు. దీని ప్రభావం 2026 అమెరికా మధ్యంతర ఎన్నికల్లో, 2028 దేశ అధ్యక్ష ఎన్నికల్లోనూ ప్రతిబింబించే అవకాశం ఉంది. అమెరికాలోని ప్రతి 10 మందిలో ఆరుగురు ట్రంప్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు ఇటీవల ఓ సర్వేలో తేలింది. కేవలం ముగ్గురిలో ఒకరు మాత్రమే సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో సగం కంటే ఎక్కువ మంది ఓటర్లు ట్రంప్‌కు హెచ్చరిక పంపారంటూ అక్కడి మీడియాలో కథనాలు వచ్చాయి.

**భారత సంతతి విజయం**

అనేక మంది భారతీయులు తమ డాలర్ డ్రీమ్స్‌ను సాకారం చేసుకునేందుకు అమెరికాకు వచ్చారు. అమెరికా జనాభాలో భారత సంతతి వారు రెండు శాతం వరకూ ఉన్నారు. కానీ ప్రభుత్వ పన్నుల ఆదాయంలో వారి వాటా దాదాపు 6 శాతం. సగటు కుటుంబ ఆదాయం జాతీయ సగటు కంటే దాదాపు రెట్టింపు. 'ఫార్చ్యూన్ 500' జాబితాలోని 16 కంపెనీలకు భారత సంతతి సీఈవోలే సారథ్యం వహిస్తున్నారు. వారి నాయకత్వంలోని ఈ కంపెనీల వార్షిక ఆదాయం లక్ష కోట్ల డాలర్లకు పైనే ఉంటుంది. వ్యాపారులుగా, వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా, ఇంజినీర్లుగా, సాంకేతిక వృత్తి నిపుణులుగా భారత సంతతివారు ఇతర వలసదారులకన్నా భిన్నంగా అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. భారతీయులు సాధారణంగా అమెరికన్ రాజకీయాలకు దూరంగా ఉంటారు. అయితే సాంప్రదాయంగా డెమోక్రాట్ పార్టీకి మద్దతుగా నిలిచారు. అయితే గత ఎన్నికల్లో వారు రిపబ్లికన్లను బలపరిచారు. అలాంటి వారిని ట్రంప్ పార్టీ గోబ్యాక్ అంటోంది. దీంతో భారత సంతతి ప్రజలు మళ్లీ డెమోక్రాట్లవైపు మొగ్గు చూపక తప్పని పరిస్థితి వచ్చింది. అమెరికా నుంచి ఏ వలసదారులను వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారో వారే ట్రంప్ పార్టీకి ఓటమిని రుచి చూపించారు. ఎన్నికల్లో గెలిచిన వారిలో ముగ్గురు భారత సంతతికి చెందిన వారు కావడం మరింత ఆసక్తిని కలిగిస్తోంది. అధ్యక్షుడు ట్రంప్‌ను సవాలుచేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికయ్యారు. అటు వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా భారత్‌లో జన్మించి అమెరికాలో స్థిరపడ్డ గజాలా హష్మీ విజయం సాధించారు. మరోవైపు సిన్సినాటి మేయర్‌గా భారత సంతతికి చెందిన అఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికయ్యారు. వీరంతా డెమోక్రాట్ అభ్యర్థులే కావడం విశేషం..

**న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ**

ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక రాజధానిగా పేరొందిన న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రాట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన జోహ్రాన్ క్వామీ మమ్దానీ ఘన విజయం సాధించారు. ఆయన రాజకీయ దిగ్గజం న్యూయార్క్ మాజీ గవర్నర్ అయిన ఆండ్రూ కువోమోను ఓడించారు. రిపబ్లికన్ అభ్యర్థిగా పోటీ చేసిన కర్టిస్ స్లీవాకు భంగం పాటు తప్పలేదు. జోహ్రాన్ మమ్దానీ గత వందేళ్లలో అతి పిన్న వయస్కుడైన మేయర్‌గా చరిత్ర సృష్టించారు. అంతేగాక ఈ పదవికి తొలి దక్షిణాసియావాసిగా, ముస్లిమ్‌గా రికార్డు నెలకొల్పారు.

మమ్దాని 1991లో ఉగాండా రాజధాని కంపాలాలో జన్మించారు. గుజరాతీ ముస్లిం ప్రొఫెసర్ మహమూద్ మమ్దాని, బాలీవుడ్ దర్శకురాలు మీరా నాయర్ ఆయన తల్లిదండ్రులు. మమ్దానికి ఐదేళ్ల వయసున్నప్పుడు వారి కుటుంబం ఉగాండా నుంచి దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు వలస వెళ్లింది. ఆయన ఏడేళ్ల వయసున్నప్పుడు కుటుంబంతో కలిసి అమెరికాకు చేరుకుంది. జోహ్రాన్ 2014లో బౌడిన్ కాలేజీ నుంచి ఆఫ్రికన్ స్టడీస్‌లో బ్యాచిలర్ డిగ్రీ స్వీకరించారు. అనంతరం హౌజింగ్ కౌన్సిలర్‌గా పనిచేశారు. న్యూయార్క్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. డెమోక్రటిక్ పార్టీ ప్రచారకర్తగా సేవలందించారు. 2020లో న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు న్యూయార్క్ నగరానికి మేయర్ అయ్యారు. మమ్దానీ విజయానికి ఉచిత బస్సు, తక్కువ ధరకు గృహనిర్మాణం వంటి ఆకర్షణీయ హామీలు దోహదం చేశాయని చెబుతున్నారు

**మలక్‌పేట మహిళ గజాలా**

భారత్‌లో జన్మించి అమెరికాలో స్థిరపడ్డ 61 ఏళ్ల డెమోక్రాట్ గజాలా ఫిర్దౌస్ హష్మి వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా విజయం సాధించారు. గవర్నర్ తర్వాత అత్యున్నత పదవి ఇది. ఈ పదవికి ఎన్నికైన తొలి దక్షిణాసియా అమెరికన్‌గా, తొలి భారతీయ ముస్లింగా ఆమె చరిత్ర సృష్టించారు. వర్జీనియా సెనేటర్‌గా ఇప్పటికే ఆమె సేవలందిస్తున్నారు. గజాలా హష్మి 1964లో హైదరాబాద్‌లో జన్మించారు.

# ట్రంప్ బేజారు..!



బాల్యంలో మలక్‌పేటలోని తాతగారింట పెరిగారు. అయితే వీరి పూర్వీకుల మూలాలు ప్రస్తుత పాకిస్థాన్‌లోని కరాచీలో ఉన్నాయి. గజాలాకి నాలుగేళ్ల వయసు ఉన్నప్పుడు, వారి కుటుంబం అమెరికాకు వలస వెళ్లింది. గజాలా హాష్మి ప్రస్తుతం వర్జీనియా స్టేట్ రిచ్‌మండ్ దక్షిణ జిల్లాకు సెనెటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019లో తొలిసారిగా ఈ స్థానంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని ఆమె ఓడించారు. దీంతో వర్జీనియా రాజకీయాల్లో ఫేమస్ అయ్యారు. దక్షిణాసియా ప్రజలలో గజాలాకు మంచి పేరుంది. వలసదారులకు దన్నుగా నిలుస్తారనే ఖ్యాతిని ఆమె గడించారు. గజాలాకు తన జన్మస్థలమైన హైదరాబాద్ అంటే మక్కువ. పదేళ్ల క్రితం చార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి చారిత్రక స్థలాలన్నీ సందర్శించారు.

**పంజాబ్ మూలాల ఆఫ్తాబ్**

భారత సంతతికి చెందిన 43 ఏళ్ల ఆఫ్తాబ్ పురేవాల్ ఒహియో స్టేట్ సిన్సినాటి నగర మేయర్‌గా రెండోసారి ఎన్నికయ్యారు. ఆఫ్తాబ్ పురేవాల్ తండ్రి భారత్‌లోని పంజాబ్ వాస్తవ్యులు. తల్లి టిబెటన్ బౌద్ధురాలు. వీరు అమెరికాలోని ఒహియోకు వలస వెళ్లారు. అక్కడే ఆఫ్తాబ్ జన్మించారు. బాల్యం నుంచే రాజకీయాలు అంటే ఆఫ్తాబ్‌కు ఆసక్తి. 8వ తరగతిలో ఉండగా స్కూలులో జరిగిన విద్యార్థి ఎన్నికల్లో బిగ్, బ్రౌన్ అండ్ బ్యూటిఫుల్ నినాదంతో ఆయన గెలిచారు. సిన్సినాటి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా నుంచి లా పట్టా పొందారు. అనంతరం 2008లో వాషింగ్టన్ డీసికి వెళ్లి, అక్కడొక లా ఫర్మ్‌లో పనిచేశారు. నాలుగేళ్ల తర్వాత, అమెరికా న్యాయ శాఖలో ప్రత్యేక అసిస్టెంట్ యూఎస్ అటార్నీగా అవకాశం లభించింది.

ఒహియోలోని హామిల్టన్ కౌంటీలో విధులు నిర్వర్తించారు. సిన్సినాటి మేయర్ పదవి ఆఫ్తాబ్ పురేవాల్‌కు అంత ఈజీగా లభించలేదు. ఈ పదవి కోసం రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి సోదరుడు కోరీ బౌమాన్ పోటీ చేశారు. ఈయనకు కూడా ట్రంప్ బలమైన ఆశీర్వాదం ఉంది. అయినప్పటికీ ఆఫ్తాబ్ గెలుపును ఆపలేకపోయారు. జొహ్రాన్ మమ్దాని, గజాలా ఫిర్దౌస్ హాష్మి, ఆఫ్తాబ్ పురేవాల్ గురించి ఇప్పుడు అమెరికా రాజకీయాల్లో చర్చ జరుగుతోంది

**వివాదాల్లో మమ్దానీ**

జోహ్రాన్ మమ్దానీ అనే భారతీయ మూలాల వ్యక్తి న్యూయార్క్ గవర్నర్‌గా గెలిచాడని మన దేశంలోని మీడియా ఆయన గురించి కాస్త అతిగానే పొగిడేస్తూ ఆకాశానికి ఎత్తేస్తోంది. కానీ సగటు భారతీయుడికి ఈయన గెలుపు అంత ఆనందం కలిగించే విషయం కాదనే చెప్పక తప్పదు. తనకు తాను సోషలిస్టుగా చెప్పుకునే జొహ్రాన్ మమ్దానీ ముస్లిం పక్షపాతిగానే కనిపిస్తారు. భారతదేశం, హిందూమతం, ప్రధాని మోదీ మీద విద్వేషాన్ని బాహాటంగానే చాటుకున్నారు.

2015లో మమ్దానీ 'ఎక్స్'లో అల్‌ఖైదా ఉగ్రవాదికి అనుకూలంగా వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు, 2020లో న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్ కూడలి దగ్గర జిహాదీ, ఖలిస్తాన్ వేర్పాటువాదులు ఏర్పాటు చేసిన హిందూ వ్యతిరేక ర్యాలీలో మమ్దానీ పాల్గొన్నారు. ఈ ర్యాలీలో శ్రీరాముడిని, హిందువులనుద్దేశిస్తూ మమ్దానీ అసభ్య పదజాలాన్ని వాడారు. గుజరాత్‌లో జరిగిన ఘర్షణలపై మమ్దానీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అక్కడ ముస్లింలను అంతం చేసేందుకు కుట్ర జరిగిందని, చాలామందిని హత్య చేశారని, ఇందుకు నాటి సీఎం మోదీయే కారణమని మమ్దానీ ఆరోపించారు.

ఇటీవల అమెరికాలో జరిగిన ఇజ్రాయెలీ వ్యతిరేక, పాలస్తీనా అనుకూల ర్యాలీల్లో కూడా జోహ్రాన్ మమ్దానీ క్రియాశీలకంగా పాల్గొన్నారు. పాలస్తీనియన్ల హక్కులను పరిరక్షించాలని తరచూ మమ్దానీ ప్రసంగాలిస్తుంటారు. హమాస్‌పై దాడులను తీవ్రంగా తప్పుబట్టారు. నెతన్యాహూ న్యూయార్క్‌కు వస్తే ఖైదు చేసి బందీఖానాలో పడేస్తా అంటూ మమ్దానీ గతంలో చేసిన వ్యాఖ్యలపై అమెరికాలోని యూదు సంఘాలు ఆగ్రహంతో ఉన్నాయి. మమ్దానీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూలా, భారత ప్రధాని మోదీ కూడా యుద్ధ నేరస్తుడేనంటూ తన వాచాలతను ప్రదర్శించారు.

"ఉగాండాలో ఉన్న మా కుటుంబాన్ని మేం భారతీయులనే కారణంతో వెలివేశారు. ముస్లింలు అనే కారణంగా భారత్‌లో మా తోటి ముస్లింలను పీడిస్తున్నారు"అని గతంలో మరో పోస్ట్ పెట్టారు మమ్దానీ. బాబ్రీ మసీదు విధ్వంసానికి పూర్వపు ఫొటోను షేర్‌చేసి దానికి ఒక క్యాప్షన్ ఇచ్చారు. "ఇది 400 ఏళ్లపాటు నిలిచిన మసీదు. కానీ దీనిని బీజేపీ ప్రేరేపిత మతమూక 1992లో కూల్చేసింది. దీనికి గుర్తుగా టైమ్స్ స్క్వేర్ కూడలిలో హిందువులు పండగ చేసుకున్నారు"అని మరో పోస్ట్ పెట్టారు

మమ్దానీ ఇప్పటి వరకూ భారతీయ హిందూ వేడుకల్లో పాల్గొనలేదు. కానీ పాకిస్తాన్ డేలో మాత్రం పాల్గొన్నారు. మమ్దానీ తీరుపై బీజేపీతోపాటు కాంగ్రెస్ నేతలూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మమ్దానీ పాకిస్తానీలాగా కనిపిస్తున్నాడు. భారత మూలాలు ఎక్కడ కనిపించడం లేదు. అతని భారత మూలాల్లో జరిగిందేదో జరిగింది. ఓ యాంటీ ఇండియన్ కాబోతున్నాడు' అని నటి, ఎంపీ కంగనా రనౌత్ గతంలో వ్యాఖ్యానించారు. మమ్దానీ ఒక్కసారి నోరు తెరిచాడంటే తమకింక పనిలేదని పాకిస్తాన్ ప్రచార బృందాలు కూడా సెలవు పెట్టి ఇంటికి వెళ్లిపోతాయి. ఆ స్థాయిలో భారత్‌పై విద్వేషం చిమ్ముతాడు. మనకు వేరే శత్రువు అక్కర్లేదు"అని కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ వ్యాఖ్యానించారు.

**కమ్యూనిస్టు ఉన్మాది**

మమ్దానీ 100 శాతం కమ్యూనిస్ట్ ఉన్మాది అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. డెమోక్రాట్లకు ఇంతకన్నా మంచి అభ్యర్థి దొరకలేదా అని ఎద్దేవా చేశారు. న్యూయార్క్‌లో జరిగింది నిజానికి భయానక ఘటన అని అభివర్ణించారు. అలా జరగకూడదని తాను కోరుకున్నానని.. కానీ, జరిగిపోయిందని చెప్పారు. అతడి పేరు ఏదైనా కావొచ్చు, అతడు ఎవరైతే నాకేంటి? అని హేళన చేశారు. అమెరికా ప్రజలు కమ్యూనిజం కావాలో లేక కామన్‌సెన్స్ కావాలో తేల్చుకొనే సమయం వచ్చిందని అన్నారు.



**క్రాంతిదేవ్ మిత్ర**
సీనియర్ జర్నలిస్ట్

# నటప్ర

*ఆంధ్ర నాటక కళాపరిషత్తు. పేరు నమోదై ఇప్పటికి 96 ఏళ్లు.*
*అదీ మద్రాసులో.*
*పుష్కరంలోగా మొట్టమొదటి నాటకపోటీలు నిర్వహించింది ఆ సంస్థ.*
*అవే పోటీల్లో ఉత్తమ నటి బహుమతి పూర్ణిమకి! ఇంటిపేరు ఆవేటి.*
*అంతకుముందే, 1936లో ఓ నాటక సంస్థను స్థాపించారామె.*
*పేరు 'శారదా మనోవినోదిని'.*
*అటు తర్వాత, ఎనిమిదేళ్లకే 'ఆర్ట్ థియేటర్' ఏర్పాటు చేశారు. ఇదంతా, మనదేశానికి స్వాతంత్ర్యం రాకముందు సంగతి!*
*నటరత్నంగా కీర్తికిరీటం అందుకున్న పూర్ణిమ... రంగస్థలం మీద నటించినవన్నీ నాయిక పాత్రలే!*
*కళారంగ ప్రయాణంలో ఇలా ఎన్నెన్నో మైలురాళ్లు.*
*నవంబరు 26 స్మృతి సందర్భం*
*జననం అత్తిలిలో. అస్తమయం ఏలూరులో.*
*అత్తిలి అనగానే వెంటనే గుర్తుకొస్తుంది సమరస నటనానందం!*
*తపోభూమి అత్తిలి. పలు ఆలయాలకు కూడలి.*
*ఇక ఏలూరు ప్రాంతం 'ఆంధ్ర జాతీయ మహా విద్యాలయం' నిలయం. కళలు, విభిన్న ప్రదర్శన రూపాలకు ఆలవాలం.*
*ఈ అన్నీ నటి పూర్ణిమ నటనా నేపథ్య కీలక అంశాలు.*
*మరింత విశేషం: ఈమె తల్లి సురభి లక్ష్మమ్మ. సురభి అనడంతో, నాటక సమాజం తలపులోనికి వస్తుంది. తండ్రి వనారస గోవింద రావు. గోవిందప్పగా ప్రసిద్ధి. తాను నిర్మించి పరిపోషించిందే తదుపరి కాలంలోని 'సురభి'. ఇంతటి వారసత్వం ఉన్నందునే, పూర్ణిమ తెలుగు వెలుగు అనిపించుకున్నారు. 77 సంవత్సరాల జీవితకాలం.*
*కళారంగాన ఎంతటి వైవిధ్యం అందుకున్నారంటే...*



సత్కారం

ధరణికోట అనేది ఒక నాటకం. ఓ పాత్రధారిణి పూర్ణిమ.

**చిరునవ్వు వెన్నెలల్ చిందులాడెడు ముఖేందు**
**మండలమ్మును గల్గు మందగమన**
**యువజనంబుల గుండెలవియజేసెడు, క్రూర**
**నిశితాంబకమ్ముల బినరు హాక్షి**
**ప్రణయ ప్రశంసచే, నణుమాత్రమరుణమౌ**
**చెక్కుటద్దమ్ముల చిన్నెలాడి**
**బాల్యంబు దొలగిపోబరువంపు మిసమిస**
**లారంభమగుచున్న యలరుబోడి**
**పదియునైదేండ్లు పైబడ్డ పద్మగంధి**
**సకల విషయ విజ్ఞాన ప్రశస్త శీల...**

ఈ విశేషణాల వేళ, నాయిక పాత్రధారిణిగా పూర్ణిమ నటన నిజంగా అద్భుతమే! చారిత్రక, పౌరాణిక, జానపద నాటకాలకు ఆమే సుప్రసిద్ధ.

నాటక సమాజం అనే తోటలో సుందర రీతిన విరబూసిన పువ్వులా ఉండేవారు. సంప్రదాయ సంగీతాన్ని భక్తి శ్రద్ధలతో అభ్యసించారు చిన్నప్పటి నుంచీ. బాలనటిగా రంగప్రవేశం చేసింది మొదలు ఎన్నెన్నో పాత్రలను సహజసిద్ధంగా అభినయించారు.

బాల్యంలో – బాలకృష్ణ, లవకుశ పాత్రలు.

యౌవనంలో– సత్యభామ, చంద్రమతి, మల్లమాంబ, చిత్రాంగి, ప్రమీల, సక్కుబాయి, మరెన్నో పాత్రపోషణలు.

ఎందులోనైనా ఇట్టే ఒదిగిపోయే నటచతురత.

తులాభారం, కృష్ణలీల, విప్రనారాయణ, పాదుకా పట్టాభిషేకం, భక్త ప్రహ్లాద, మండోదరి, చిత్రనళీయం, సారంగధర, హరిశ్చంద్ర, చింతామణి

ఇలా అనేకానేక నాటకాల్లో / నాటకాలతో ప్రతిభను నిరూపించుకున్నారు. ఏ వేషం వేసినా భాష, భావం చక్కగా పలికించేవారు. శైలి, అభివ్యక్తిలో మిన్నగా ఉండేవారు ఎప్పుడూ.

స్త్రీ పాత్రల పోషణలో తనదైన దక్షత వ్యక్తమయ్యేది.

అప్పట్లో మొదట్లో రంగస్థలం మీద స్త్రీ పాత్ర పోషణం కష్టతరంగా ఉండేది. ఎవ్వరూ ముందుకు వచ్చేవారు కాదు. ఆసక్తి ఉన్నప్పటికీ, రాలేని పరిస్థితి ఉంటుండేది.

వీటన్నింటినీ అధిగమించారామె. ఎందరో నటులతో దీటుగా నటించి శభాష్ అనిపించుకున్నారు ఎన్నోమార్లు.

# పూర్ణిమ

మండోదరి. రావణ సతీమణి. మానవతకు ప్రాధాన్యమిచ్చిన లలన. భర్త వ్యసనానికి బానిసైతే, ఎంత చెప్పినా పెడచెవిన పెడితే, ఏం చేయగలదు భార్య? ఇదే మండోదరి పరిస్థితి కూడా. లంకా రాజ్యానికి మహారాణి అయినా, కలతలెన్నింటికో గురయింది. పరస్త్రీ వ్యామోహానికి అలవాటు పడిన దానవపతికి ఎంతగానో మంచిని చెప్పి చూసింది. ఫలితం లేని దశలో మండోదరి ఆందోళన తీవ్రత ఇంతా అంతా కాదు.

ఇదంతా అభినయించడంలో అగ్రగణ్య పూర్ణిమ. మనోక్లేశాన్ని, నిస్సహాయతని రంగస్థలంమీద కనబరుస్తుంటే – కళ్లార్పకుండా చూస్తుండేవారు ప్రేక్షకులందరూ. మౌన గంభీర శోకమూర్తిగా నటించిన వైనం చూసి విచలితులయ్యేవారు ప్రతీ ఒక్కరూ.

సత్యహరిశ్చంద్రలో చంద్రమతి పాత్ర. ఒక సన్నివేశంలో – 'ఎంత మంద భాగ్యురాలను! నిరంత మనంత పరిచారికా శతంబుల యూడిగంబు లందుకొను పట్టంపు రాజ్ఞీపదం బనుభవింపజేసి; దైవమా! తుదకీ నీచగతికేల పాల్పరచితివి? తొలుతనే నన్నీలాటి దాసిగ సృజయించిన నీవు నాకెంత యుపకారమొనరించిన వాడగుదువు? ఈ దాసికావృత్తియందైనను నా యజమానురాలిని మెప్పించలేకుంటినే! హా… ప్రాణపతీ! హరిశ్చంద్రా!' అంటున్నప్పుడు ఆ నటపటిమను చూడాల్సిందే.

'హా విధీ! హా కుమారా! లోహితా' అంటున్నపుడు ఆ మనోవేదనను చూసి కళ్లనీళ్లపర్యంతమయ్యేవారు వీక్షకులు.

ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోవడమన్నది నటి పూర్ణిమకి మాత్రమే సుసాధ్యమైంది. వాచకంలో, నటకౌశలంలో ఆమెది తిరుగులేని ప్రతిభ.

ఒక పాత్రను అభినయిస్తున్న తరుణంలో ప్రేక్షకులు నేరుగా రంగస్థలం మీదకు చేరుకుని, ఆమెకు పాదాభివందనం చేసిన సందర్భమూ ఉంది.

మరపురాని ఘట్టాలు తన జీవితంలో ఎన్నెన్నో. ప్రతీ పాత్రనీ సవాలుగా స్వీకరించి, నటనలో జీవించేవారు.

'శ్రీ కృష్ణతులాభారం'లో సత్యభామ పాత్ర. అందం, దర్పం, స్వాతిశయం కలగలసిన తత్వం. 'స్వామి నా వాడు' అనే తిరుగులేని భావనం. లాలిత్యం, గాంభీర్యం, నిపుణత్వం కలగలిపిన స్వభావాన్ని పూర్ణిమ వ్యక్తీకరించిన తీరు హృద్యంగా ఉండేది అప్పట్లో.

ఇదే తరుణంలో 'సత్యభామా సాంత్వనము' గురించి ప్రస్తావించుకోవాలి. కావ్యకర్త కామేశ్వరకవి. అంతా ప్రౌఢ కవిత. అచ్చతెనుగు, దేశ్యాలు, ఇతర విశేషాలమయం. ఇందులో నాలుగు ఆశ్వాసాలున్నాయి. ప్రపంచ నాటక సుత్రధారిగా శ్రీకృష్ణుడు, పలు భావ రసనాయికగా సత్యభామాదేవి. రసపోషణలో అందె వేసిన చేయిగా నిలిచారు పూర్ణిమ.

కురుక్షేత్రం, పాండవోద్యోగ విజయాలు, బాలనాగమ్మతోపాటు కన్యాశుల్కం, మరికొన్ని సాంఘిక నాటకాల్లో నటించి మెప్పించారు. సరసన నటించిన మేటి నటుల్లో…

గోవిందరాజుల సుబ్బారావు, సీఎస్ఆర్ ఆంజనేయులు, బళ్లారి రాఘవాచార్యులు, సూరిబాబు, అబ్బూరి వరప్రసాదరావు, పీసపాటి, బందా కనకలింగేశ్వరరావు వంటి వారున్నారు.

ఆనాడు తెలుగునాట అనేకానేక పట్టణాల్లో నాటక ప్రదర్శనలిచ్చారు ఆ నటీమణి. అంతేకాదు ఢిల్లీ, చెన్నై, ఇతర నగరాలలోనూ సాంస్కృతిక పర్యటనలు జరిపారు.

ఒడిశా, బిహార్, మరెన్నో రాష్ట్రాలకు సైతం వెళ్లివచ్చారు. నటరంగానికి తోడు ఆమె కళావైదుష్యం చలన చిత్రాల్లో, ఆకాశవాణిలో, గ్రామ్‌ఫోన్ రికార్డుల్లో ప్రాచుర్యం అందుకుంది.

పూర్ణిమ నటదక్షతను సత్కారాల ద్వారా గుర్తించాయి చెన్నై తెలుగు అకాడమీ వంటి సంస్థలు. ఆమె అప్పట్లో ఆంధ్రా గవర్నర్ చేతులమీదుగా సువర్ణ ఘంటా కంకణం స్వీకరించారు. ఉత్తమ నట ప్రతిభకు, సామర్థ్యానికి అందుకున్న గుర్తింపు, గౌరవం అది.

'సంగీత సరస్వతీ' గా సత్కరించాయి మరికొన్ని సంస్థలు. కళ కేవలం వినోదం కోసమేనా? కాదు. సమాజంకోసం.

ఈ సూత్రాన్ని మనసా, వాచా, కర్మణా నమ్మిన పూర్ణిమ సంఘసేవకు కంకణం కట్టుకున్నారు.

ఆ రోజుల్లో వరద బాధితులకు అండదండగా ఉన్నారు. తెలుగుప్రాంతాల్లో ఎన్నో ప్రదర్శనలిచ్చి, వచ్చిన సొమ్మును ఆర్తులకు వెచ్చించారు. అభివృద్ధి పనులకు విరివిగా వినియోగించారు.

రోజులన్నీ ఒకేలా ఉండవు. పరిస్థితులు విభిన్నంగా మారుతుంటాయి. ఏడున్నర పదుల వయసులో ఆరోగ్యం క్షీణించడం మొదలైంది. వ్యాధి, బాధ చుట్టుముట్టాయి. అయినా, జడవని తత్వం ఆమెది. తనకు ఎంత మాత్రం ఓపికలేకపోయినా, లేని శక్తిని ఎలాగో కూడదీసుకుని; ఏలూరులో జరిగిన గ్రంథాలయ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

వారోత్సవాలు వచ్చిన, ముగిసిన ప్రతీ పర్యాయమూ ఆవేటి పూర్ణిమను గుర్తుచేసుకుంటారు అందరూ.



ఆవేటి పూర్ణిమ

ఆ కాలంలో, ఆ స్థితిగతుల్లో, అక్కడి గ్రంథాలయం ఆవరణలో ఏర్పాటైన బళ్లారి రాఘవ శతజయంతి ఉత్సవాలకు అతికష్టంమీద హాజరయ్యారు ఆ నటీమణి. కళా ప్రదర్శనల్లో పాల్గొని, సహ నటీనటులను ఆదరంగా పలకరించి, ఆత్మీయ వాతావరణాన్ని కలిగించారక్కడ.

ఆ ఊళ్లోనే, ఏలూరులోనే ఉన్నట్లుండి ఆ కళ్లు మూతపడ్డాయి. గొంతు శాశ్వతంగా మూగవోయింది. ఆమె ఇక లేరన్న నిజాన్ని భరించలేక ఎంతగానో రోదించాయి కళాప్రియ హృదయాలు.

ఈ లోకంలోకి కళాకారులు రావడం, వెళ్లిపోవడం ఎన్నో పరిణామాలకు కారణమవుతుంటుంది. ఆమె జనన అస్తమయాలు చరిత్రలో నిలిచి ఉన్న తేదీలు మార్చి ఒకటి. నవంబర్ 26.

ఆమెది అపూర్వ నటచాతురి. అపురూప సేవాలహరి. అందుకనే ఇప్పటికీ చిరస్మరణీయ!



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

**కేంద్రం బిహార్ చర్చ నుండి బయటపడి సంక్షేమ రంగాన్ని స్థిరమైన అభివృద్ధితో సమతుల్యం చేయాలి. వలసలను నిరోధించాలి. సంక్షేమంతో శ్రేయస్సును సమ్మిళితం చేయాలి.**

ఒకేసారి రెండు పరిణామాలు జరిగాయి. ఈ రెండింటికీ ఎలాంటి పొంతన లేకపోయినప్పటికీ ఒకే రకమైన సంబంధాన్ని కలిగి ఉన్నాయి. అత్యంత శక్తిమంతమైన రాష్ట్రం బిహార్ ఎన్నికలకు వెళ్లింది. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. మరోవైపు, ఫిబ్రవరి 1, 2026న తన తదుపరి సమాఖ్య బడ్జెట్‌ను సమర్పించడానికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భారీ కసరత్తు ప్రారంభించారు.

పరోక్షంగా అయినా ఈ రెండింటి మధ్య సంబంధం ఏమిటి అని ఎవరైనా ఆశ్చర్యపోవచ్చు.

ఈ బడ్జెట్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు లేదా లోక్‌సభ ఎన్నికలలో వాగ్దానం చేసిన రాజకీయ తాయిలాలను పరిగణనలోకి తీసుకుని, సామాజిక–ఆర్థిక అభివృద్ధికి ఒక కొత్త నమూనాను రూపొందించాల్సి ఉంటుంది.

**ఉచితాలు, సామాజిక సంక్షేమం**

పరస్పరం అనుసంధానమైన మార్కెట్లు, పెట్టుబడులు, వాణిజ్యం, తీవ్రమైన పోటీతత్వంతో కూడిన ప్రపంచంలో సంక్షేమ రాజ్యం అనే ఆలోచనను చాలా మంది సామాజిక–ఆర్థిక విశ్లేషకులు లేదా ఆలోచనాపరులు సమర్థించరు.

రాష్ట్ర ఎన్నికలకు ముందు, నితీశ్ కుమార్ నేతృత్వంలోని బీజేపీ– జేడీ(యూ) కూటమి రెండు పెద్ద ప్రాజెక్టులను ప్రకటించింది. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన (ఎంఎంఆర్‌వై)తో ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా 1.5 కోట్ల మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ. 10,000 అందించారు.

దాదాపు 1.1 కోట్ల మంది వృద్ధ మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు గతంలో నెలకు రూ.400 పెన్షన్ ఇవ్వగా, ఇప్పుడు దానిని రూ.1,100కు పెంచారు. ఈ రెండు పథకాల వల్ల అదనంగా రూ.14240 కోట్లు ఖర్చయ్యాయి. ఇది



**కె.ఎ.బదరీనాథ్**
**డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్, సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ అండ్ హోలిస్టిక్ స్టడీస్, న్యూఢిల్లీ.**

2025–26 సంవత్సరానికి మొత్తం రూ.2,52,000 కోట్ల రెవెన్యూ ఖర్చులో ఆరు శాతం. అంతేకాకుండా, బీజేపీ–జేడీ(యూ) నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్–ఎన్‌డీఏ ఉచిత విద్యుత్, ఉచిత నీటి సరఫరా, కోటి ఉద్యోగాలు, రైతులకు అధిక మద్దతు మొదలైన వాటిని హామీ ఇచ్చింది.

కొందరు ఈ ఉచితాలను సామాజిక–ఆర్థిక సాధికారతకు సాధనాలుగా పేర్కొంటుండగా, మరికొందరు నువ్వులు, బెల్లంతో తయారుచేసిన తీపి చిరుతిండి అయిన 'రెవ్డీస్' లేదా ఎన్నికల తాయిలాలు' అని పిలుస్తున్నారు. అయితే, ఇక్కడ జరుగుతున్న చర్చ అసమర్థతను, నిధుల దొంగతనాన్ని తొలగించి, ప్రత్యక్ష నగదు బదిలీల ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక కచ్చితమైన మార్గంలో అవసరమైన వారికి లబ్ధి చేకూర్చడం గురించి కాదు.

భారతదేశం తన వృద్ధి గాథను విస్తరించడానికి, మరింత పటిష్టపరచడానికి, సౌభాగ్యాన్ని వ్యాప్తి చేయడానికి అనుసరించాల్సిన స్థిరమైన ఆర్థిక పాలన నమూనా ఏమిటి అనేది పెద్ద ప్రశ్నగా మారింది.

కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, ఇప్పుడు మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర వంటి అనేక రాష్ట్రాల అనుభవాన్ని చూసినప్పుడు నగదు చెల్లింపులు ఆర్థిక సాధికారతకు తాత్కాలికంగా ఒక బూస్టర్ డోస్‌గా పనిచేస్తాయి తప్ప దీర్ఘకాలంలో అవి నిలబడలేవని తేలింది.

నైపుణ్యాలు, సామర్థ్యాలు, వస్తు,సేవలకు ఉపాధి అవకాశాలను సృష్టించడం, తక్కువ ఖర్చుతో కూడిన రుణ పరపతి నుండి పెద్ద మొత్తంలో మూల ధన పెట్టుబడులు పెట్టడం వరకు ఇవ్వన్నీ నిలకడతో కూడుకున్న ఉద్యోగాలను సృష్టిస్తాయి.

పైన పేర్కొన్న అభివృద్ధి నమూనాల్లో ఏ ఒక్కదాని తోనూ ఏ ఇద్దరు ఆర్థికవేత్తలు ఏకీభవించరు. ఈ రెండు విధానాల సమ్మిళిత విధానం మధ్యకాలికం నుండి దీర్ఘకాలికంగా ఆచరణయోగ్యం కావొచ్చు. ఆర్థికాభివృద్ధి అంచున ఉన్న రాష్ట్రాల జాబితాలో బిహార్‌ను తాజాగా చేర్చుకుంటే, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థికాభివృద్ధికి సంబంధించిన విధానంపై స్పష్టత ఇవ్వడం మంచిది.

అనేక సంవత్సరాలుగా, ఎన్‌డీఏ, బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ, తమ ప్రచారాల్లో ప్రజాకర్షక పథకాల ను ప్రకటించడం ద్వారా ప్రజాదరణ పొందాలనే ప్రలోభానికి దూరంగా ఉన్నారు. కానీ, ఎన్‌డీఏను దాని రాజకీయ ప్రత్యర్థులు ఆచరించే పోటీతత్త్వంతో కూడుకున్న ప్రజాకర్షణ తాయిలాలు లేదా నగదు చెల్లింపులను 'గెలుపు సూత్రం', 'ఆర్థిక సాధికారత'కు ఉపకరించే సాధనాలు అని భావించేలా చేసింది. పంజాబ్, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ మ్యానిఫెస్టోల నుండి ప్రేరణ పొంది, తమ రాజకీయ ప్రచారాలలో చంద్రుడిని సైతం నేల మీదకు దింపుతాం అనేలా




హామీ ఇచ్చిన ఆయా కాంగ్రెస్ ప్రభుత్వాలు కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలను ఆర్థిక గందరగోళంలోకి లేదా లోతైన అప్పుల భారంలోకి నెట్టాయి.

అందువల్ల, ఆర్థిక మంత్రి సీతారామన్ ముంగిట తాయిలాలకు ఉన్న ప్రాముఖ్యతను ఎలా పరిష్కరించా లనే పెద్ద నిలిచి ఉంది.

**వలసలు, ఆర్థిక సాధికారత**

బిహార్‌లో ఓట్లు సంపాదించడానికి ఎన్‌డీఏ, ప్రతిపక్షాల నేతృత్వంలోని మహా గఠ్ బంధన్ రెండూ కూడా ఉద్యోగాలపై భారీ వాగ్దానాలు చేశాయి. ఎన్‌డీఏ ఒక కోటి ఉద్యోగాలను హామీ ఇచ్చింది. ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని రాష్ట్రీయ జనతాదళ్ హామీ ఇచ్చింది. బిహార్, తదితర ప్రాంతాలలో ఉద్యోగాల సృష్టి, పెట్టుబడులతో వలసలకు ప్రత్యక్షమైన, సంక్లిష్టమైన సంబంధాలు ఉన్నాయి. న్యూఢిల్లీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ప్రకారం, బిహార్‌లోని కులాలకు అతీతంగా 65 శాతం కంటే ఎక్కువ కుటుంబాలలో కనీసం ఒక వలసదారుడు ఉన్నాడు. అతడు లేదా ఆమె సంపాదించేది ఆ కుటుంబ ఆదాయంలో కనీసం 50 శాతం ఉంటుంది. భవన నిర్మాణం, వ్యవసాయ రంగాలు కేంద్రీకృతంగా బిహార్ నుండి జరిగే వలసలు గ్రామీణ ప్రాంతాల్లో కూలీ రేటును మూడు రెట్లు పెంచాయి.

ఉత్పాదక రంగం ఐదు శాతం మందికి మాత్రమే ఉపాధి కల్పిస్తుందని పైన పేర్కొన్న డేటా సూచిస్తుంది. పెరుగుతున్న యువత జనాభాకు ఉద్యోగాలు కల్పించడం దాదాపుగా అసాధ్యం. ఇన్‌స్టిట్యూట్ ప్రకారం 2025లో, 12.8 లక్షల మంది యువకులు



## ...క పాలనకు ...నా కావాలి!

మాధ్యమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. రాష్ట్ర జనాభాలో 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు 27 శాతానికి పైగా ఉన్నారు.

ఈ గణాంకాలు వేర్వేరు రాష్ట్రాలకు భిన్నంగా ఉండవచ్చు. అయినప్పటికీ, భారతదేశంలో మొత్తం జనాభాలో 15 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారు 15.6 శాతంగా ఉన్నారు.

గ్రామీణ భారతదేశం నుండి ఎగుమతులతో పాటు తయారీ, సేవలు, వ్యవసాయ రంగంలో అవకాశాలను సృష్టించడం వలసలను ఎదుర్కోవడానికి పనికి వస్తుంది. ప్రతీ రాష్ట్రంలో అవకాశాలు, ఉద్యోగాలు, పరిశ్రమలు, వ్యవసాయం, ఎగుమతులపై సమగ్ర సర్వే మన విధాన ప్రాధాన్యాలను నిర్దేశించాలి.

జోహో కార్పొరేషన్‌కు చెందిన శ్రీధర్ వెంబు తమిళనాడులోని మారుమూల గ్రామంలో ఉండి కూడా తాను అంతర్జాతీయ సంస్థకు నాయకత్వం వహించ గలనని నిరూపించారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులు మారుమూల ప్రాంతాల నుంచి పనిచేయడం వల్ల వారు ఉద్యోగ సంబంధిత పనులను నిర్వర్తిస్తూనే నగరాల నుండి బయటకు వెళ్లడానికి వీలు కలిగింది. సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, రైలు, ఓడరేవులు, విమానాశ్రయాల మౌలిక సదుపాయాలు, డేటా, టెలికాం కనెక్టివిటీ లాంటి భారీ నెట్‌వర్క్ వలసలకు వ్యతిరేకంగా విధానాన్ని రూపొందించడంలో ఉపయోగపడుతుంది.

ఆ దిశగా గ్రామాల నుండి వలసలను ఆపడానికి మొదటి అడుగు పడాలి. వలస వెళ్లినవారిని గ్రామాలకు తిరిగి రప్పించే విధంగా రెండవ అడుగు పడాలి. చివరకు దేశం వెలుపల మేధో ప్రవాహాన్ని వెనక్కి మళ్లించడమనేది చివరి అడుగుగా ఆర్థిక ప్రాధాన్యతను సంతరించుకొని ఉండాలి. విధాన రూపకల్పనలో వలసలను కేంద్రంగా చేసుకుని మన ఆర్థిక అభివృద్ధి నమూనాను తిరిగి రూపొందించడానికి ప్రయత్నించాలి.

అంతిమంగా, ఆర్థిక వృద్ధి దీర్ఘకాలిక స్థిరత్వాన్ని కలిగి ఉండాలి. అంత్యోదయ స్ఫూర్తితో వరుసలో చివర నిలిచే వ్యక్తికి సౌభాగ్యాన్ని అందించేదిగా ఉండాలి. ప్రపంచ దేశాలతో సంబంధాలను విస్తరించేటప్పుడు సంక్షేమం, అవకాశాలను కలుపుకొనిపోవాలి. ఇప్పుడు ఆర్థిక పాలనకు ఒక సరైన నమూనాను పొందడం ఒక సవాలుగా మారింది. ★

# ఆర్‌ఎస్‌ఎస్ వారిది నిస్వార్థ సేవ

## పరమాచార్య అనుగ్రహ భాషణం

**ఫిబ్రవరి 23, 1959న చెన్నయ్‌లోని మైలాపూర్‌లో సంస్కృత కళాశాలలో కంచి పరమాచార్యను పూజిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ నిర్వహించిన సభకు పరమాచార్య ఇచ్చిన సందేశం.**

ప్రతీ దేశానికి ధార్మిక సంప్రదాయాల్లో వేళ్లూనుకున్న ఒక విలక్షణమైన సంస్కృతి ఉంటుంది. ప్రాక్, పశ్చిమ దేశాలు రెండు చోట్లా ధార్మిక సంస్థల అధినేతలు ఆయాదేశాల సంస్కృతి, సంప్రదాయాలకు సంరక్షకులుగా ఉంటారు. ఉదాహరణకు పరమ పవిత్రమైన పోప్ కాథలిక్ సంప్రదాయాలకు సంరక్షకులుగా వ్యవహరిస్తారు. కాలిఫాట్ ఇస్లాం సంప్రదాయాలకు చిహ్నమైన వ్యవస్థ. దక్షిణ భారతదేశానికి సంబంధించినంతవరకు ప్రధానమైన హిందూ ధార్మిక కేంద్రాలు ఉన్నాయి. వీటితోపాటుగా నాలుగు కీలకమైన మఠాలు ఉన్నాయి. నాకు సంబంధించినంతవరకు ఈరోజు సాయంత్రం జరుగుతున్న ఈ కార్యక్రమం నాకోసం మాత్రమే కాదు హిందూధర్మాన్ని, సంస్కృతిని పరిరక్షిస్తున్న అన్ని మఠాల పీఠాధిపతుల కోసం జరుగుతున్నది.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనేది ఒక సంస్థ. దానికి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదు. అది సేవకు అంకితమైంది. వారు (స్వయంసేవకులు) నిజమైన సేవ చేస్తున్నారు. మీరు ఒక చేత్తో ధర్మాన్ని, సత్యాన్ని పరిరక్షిస్తూనే, మరో చేత్తో భయాన్ని పారద్రోలాలి. నిర్భయం అనేది హింసకు దారి తీయరాదు. నిజమైన సంప్రదాయ నిర్భయత్వం ఆంజనేయుడిలోనూ, సమర్థ రామదాస్‌లోనూ (ఆంజనేయుడు అవతారమని భావిస్తారు), శివాజీలోనూ అంతర్లీనమై ఉంది. ఆ విధంగా జన్మించడం ఒక వరం. అలా జన్మించినవారు బలహీనులు, అణచివేతకు గురవుతున్నవారిని కాపాడటంలో ముందుంటారు. వ్యక్తిగతంగా పొందే లాభ, నష్టాలకు



అతీతంగా ఉంటారు. అహింసనూ పుణికిపుచ్చుకొని ఉంటారు. ఇది క్షాత్ర ధర్మాన్ని (క్షతాత్ కిల త్రయతే క్షాత్రమ్) వ్యక్తీకరించడంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఒక క్షత్రియుడికి అణచివేతకు గురైనవారిని ఆదుకోవడమే వ్యక్తిత్వంగా ఉంటుంది.

కానీ మనం దురదృష్టవశాత్తూ బలంతో దురాక్రమణకు పాల్పడేవారికి భయపడటం, నమ్రత కలిగినవారిని అణచివేయడం అనే స్వభావాన్ని అలవరుచుకున్నాం. ఇది భయవ్యాకులతకు సంకేతం. ప్రజల్లోని ఈ భయమనే బలహీనత ప్రభుత్వం పైన కూడా ప్రతిబింబిస్తోంది. ఈ భయం పోవాలంటే మనమంతా ఒక స్వేచ్ఛాయుతమైన దేశానికి చెందిన నిర్భయులైన పౌరుల తరహాలో తలెత్తుకొని నడవాలి. మనం మరొకసారి క్షాత్రధర్మాన్ని అలవరుచుకోవాలి. ఇది వ్యక్తిగత బలాన్ని , క్రమశిక్షణతో కూడుకున్న ఐక్యతను అభివృద్ధి చేస్తుంది. దుష్టశక్తులను, అణచివేతకు పాల్పడేవారిని నిరోధించగలిగే ఇచ్ఛాశక్తిని ప్రసాదిస్తుంది. మనం పరోపకారార్థమిదమ్ శరీరమ్ అనే సూక్తిని నిత్యం మననం చేసుకుంటూ ఉండాలి. మానవ దేహం ఇతరులను రక్షించ డానికి, వారికి సాయం చేయడానికి తగ్గట్టుగా అభివృద్ధి చెందాలి. మన శక్తిని ఇతరులను అణచివేయడానికి, హింసకు పాల్పడటానికి ఉపయోగించరాదు. మన లక్ష్యం లోక క్షేమం– సర్వుల సంక్షేమం కావాలి. సమాజంలో వ్యక్తులు ఇంతటి నైతిక విలువలతో కూడిన స్థాయికి చేరుకున్నప్పుడు దేశాన్ని పాలించే ప్రభుత్వం కూడా అంతే స్థాయికి చేరుకుంటుంది.



ఆర్ఎస్ఎస్ సభ్యులైన మీరు భౌతిక, నైతిక శక్తిని పెంపొందించుకోవడానికి మీ సంస్థాగత ఐక్యతను తప్పనిసరిగా వినియో గించుకోవాలి. ఈ భూమిపైన హిందూత్వం ప్రతిపాదించిన సనాతన ధర్మం ప్రాతి పదికగా స్వచ్ఛమైన జీవితాన్ని సాగించాలి. ప్రతీ ఒక్క సభ్యుడు కనీసం మరొక వ్యక్తిని తన దృక్పథం వైపునకు మళ్లించడానికి ప్రయత్నించండి. తద్వారా సంఘ సందేశాన్ని ఈ భూమి అంతటా విస్తరింపజేయాలి. అంకిత భావంతో కూడుకున్న మీ సేవ దేశ సౌభాగ్యానికి, పాలనతో స్వచ్ఛతకు దారి తీయాలి.

**రేషింబాగ్‌కు అబ్దుల్ కలామ్**

జులై 31, 2014న సీనియర్ సైంటిస్టు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ నాగపూర్‌లోని రేషింబాగ్‌లో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు పరమపూజనీయ డాక్టర్ కేశవ



బలీరామ్ హెడ్గెవార్‌కు స్మృతి మందిర్ వద్ద నివాళులర్పించారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన జయ కుమార్, రవీంద్ర జోషి, తదితరులు అక్కడ ఉన్నారు.

**'RSS an Open Book**
**Less Known Dimenstions'** నుంచి

# స్వయంసేవకులు సుశిక్షితులు

## స్వామి చిన్మయానంద



**19**64లో ఆర్ఎస్ఎస్ రెండవ సర్‌సంఘ్ చాలక్ పరమపూజనీయ గురూజీ గోల్వాల్కర్ లోతైన దూరదృష్టి, స్వామి చిన్మయానంద అందించిన ప్రేరణ, మద్దతు కారణంగా విశ్వహిందూ పరిషత్–వీహెచ్‌పీ ఆవిర్భవించింది. 1966లో వీహెచ్‌పీ ప్రయాగరాజ్‌లో కుంభమేళాను పురస్కరించుకొని తొలి సామూహిక సదస్సును నిర్వహించ తలపెట్టింది. అది జరగడానికి కొద్దిరోజుల ముందు ఎర్నాకుళంలో ప్రసిద్ధి చెందిన త్రిప్పునిథుర ప్యాలెస్‌లో సెంట్రల్ చిన్మయ మిషన్ ట్రస్ట్ బోర్డు సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పాల్గొన్న వారిలో కొందరు చిన్మయ మిషన్‌తో పాటుగా అనేక సంస్థలు ఉండగా వీహెచ్‌పీ సదస్సును నిర్వహించే పనిని ఆర్ఎస్ఎస్‌కు ఎందుకు అప్పగించారని ప్రశ్నించారు. దీనికి స్వామి చిన్మయానంద బదులిస్తూ "ఎందుకంటే, మన మిషన్‌కు చెందిన 10 మంది సభ్యులు 10 గంటల్లో చేసే పనిని శ్రీ గురూజీ ప్రత్యక్ష మార్గదర్శనంలో ఆర్ఎస్ఎస్‌కు చెందిన స్వయంసేవకులు ఒక గంటలో పూర్తి చేస్తారు కాబట్టి. స్వయంసేవకులు సుశిక్షితులు, క్రమశిక్షణ పాటించేవారు, మంచి నిర్వాహకులు. అలాంటి ఒక భారీ సదస్సును నిర్వహించే నైపుణ్యం వారికి తెలుసు. మీరెందుకు దానిని వారికి వదిలిపెట్టకూడదు? మనం చేయాల్సిన పనులు ఇంకా చాలా ఉన్నాయి" అని అన్నారు. శ్రీ గురూజీ మార్గదర్శనం, నాయకత్వం పట్ల స్వామీజీకి ఉన్న నమ్మకానికి ఈ ఘటన అద్దం పడుతుంది.

భాగం-11

# భౌతికవాదంలో ఈశ్వరుడు



**గతితత్త్వవాదుల దృష్టిలో యంత్రాదులకు వలెనే సృష్టిలో అన్నింటికీ గతి ముందుగానే నిర్ధారితమై ఉంది. మానవ శరీరం కణాల సముదాయంతో నిర్మితమైనందువల్ల దానికి కూడా ముందుగా నిర్ణీతమైన గతియే ఉంటుంది. ఇక భౌతికవాదుల దృష్టిలో ప్రకృతియే సర్వస్వమూ.**

స్పినోజా (సా.శ. 1632–1677) భౌతిక వాదాన్ని ప్రోత్సహించాడు. అతడి అభిప్రాయంలో 'మేధయే అన్నింటికంటే గొప్పది. దాని ద్వారా ధర్మగ్రంథాలలో బోధించిన విషయాలను పరీక్షించి తెలుసుకోవాలి. మేధచేతనే వస్తు సంబంధమైన విషయాలలో కూడా అన్వేషణ సాగించాలి. ప్రకృతి సిద్ధమైన సంఘటనల వెనుక అప్రాకృతమైన, అభౌతికమైన శక్తి హస్తం ఉందనేది అనుచితం.'

ఈ సిద్ధాంతం ప్రకారం ఆధ్యాత్మిక, మానసిక – భౌతిక ఐశ్వర్యాదులు అన్నీ ప్రకృతిలోనే ఇమిడి ఉన్నాయి. అందువల్ల ఈశ్వరుడు, ప్రకృతి రెండూ ఒకటే. ఈ సర్వమూ ఈశ్వరుడే. ఇందులో వస్తువులు లేదా వస్తుతత్త్వాలు సంఘటితం కావడం వెనుక కేవలం అట్టి ప్రకృతి తాలూకు అస్తిత్వమే ఉంటుంది. అది నియమానుసారంగానే నడుస్తుంది. పంచ భూతాలకు, ఆత్మకు పూర్తి సామ్యం ఉంది. వాటియందు ఈశ్వరసత్త ఉంది. అందువల్ల పంచ భూతాలన్నీ ఆత్మమయాలు. పరిమితమైన వస్తుజాలం, ఘటనలు వాటికంటే భిన్నమైన అసంఖ్యాక వస్తువులు, సంఘటనల చేత సంబద్ధమై ఉంటాయి. వాటిని సాముదాయిక శక్తిని గురించిన జ్ఞానం పొందడం కష్టతరం. అందువల్ల ఏదో తెలియని స్వాత్మనిర్భర ఉందని అంగీకరించడం ఆవశ్యకం. ఆ రకంగా మూల పదార్థంలో వైవిధ్యం ఏమీ ఉండదని తెలుసుకోవాలి. అదే సమయంలో ఈ సిద్ధాంతం ద్వారా ఈ విశ్వం ఉనికి శూన్యమే. ఇట్టి వాదాన్ని ఖండించడం ఏమంత కష్టం కాదు.

పూర్ణుడు, అనంతుడు అయిన ఈశ్వరుడు లేదా పూర్ణ, అనంత ప్రకృతి నుంచి బహిర్భూతమైనది, ఇతరమైనది ఏదీ కావడానికి వీలులేదు – ఈశ్వరుడే సంపూర్ణుడు. ఇక్కడ ఒకే తేడా ఏమిటంటే... కార్యం కారణం కంటే అభిన్నమైనది లేదా అనన్యమైనది. కానీ కారణం కార్యం కంటే అభిన్నం కాదు. ఎలాగంటే బంగారం కంటే భిన్నంగా వడ్డాణం, కిరీటం, చెవిదుద్దులు మొదలైనవి ఉండలేవు. కానీ అవేమీ లేకపోయినా బంగారం స్వతంత్రంగా ఉండగలదు. అందువల్ల బంగారం నగలకంటే అభిన్నమని చెబుతుంటారు. ఇదేవిధంగా సంపూర్ణ జగత్తు పరమేశ్వరునికంటే అభిన్నమైనది. అయితే జగత్తు లేకపోయినా కూడా పరమేశ్వరుడు ఉంటాడు. ఆయన జగత్తుకంటే అభిన్నుడని చెబుతారు.

అయినప్పటికీ ప్రకృతి కంటే ఈశ్వరునిలో అనేక భేదాలున్నాయి. స్వతంత్రత, చైతన్యం ఈశ్వరుడే! ప్రకృతిలో చేతన, అచేతన కూడా ఉంటాయి. సృష్టిచక్రం కంటే బయట ఎటువంటి అప్రాకృతిక వస్తువు లేదు. ప్రకృతి స్వభావం చంచలమైనదిగా ఉంటుంది. ఈ శక్తులన్నీ ఈశ్వరునిలో లీనమై పోతుంటాయి. ఇవన్నీ పరమేశ్వరునిలోని అంగాల వలె ఉంటాయి. వ్యాపకత్వం, దాంతోపాటే మనన శక్తి ఈ రెండింటి అనుభవమూ జనులకు కలుగుతూ ఉంటుంది. భౌతిక పదార్థాలు, సంఘటనలు ఈ వ్యాపక శక్తిలోనే లీనమవుతాయి. మనసు, దాని అనుభూతులు, మనన శక్తిలోని వ్యాపకశక్తిలో అంతర్భూతంగా ఇమిడిపోతాయి. ఒకేఒక అంతిమ సత్తకు విభిన్న రూపాలున్న కారణంగానూ... అట్టి సత్త సార్వకాలికం అయిన కారణంగానూ మనస్సు – శరీరం ఒకదానితో ఒకటి క్రియ – ప్రతిక్రియలు జరుపుతుంటాయి. పదార్థగతికి అనురూపంగానే మనోగతి కూడా ఉంటుంది. బాహ్య నియమనిబంధనలకు ప్రతిబింబ మాత్రంగానే ఆంతరంగా నియమ నిబంధనాలు కూడా ఉంటాయి. బుద్ధిలో దేనినైనా ధారణ చేస్తుండినట్లయితే... బయట కూడా వాటి సత్త ఉంటుంది. సత్తకు కార్య కారణానుభవం సర్వత్ర ఉంటుంది.

ఇనుమును సమ్మెట మొదలైన సాధనాలతో బాగా కొట్టి పరికరాలను తయారు చేస్తారు. అట్టి సమ్మెట మొదలైన సాధనాలు కూడా వేరు సాధనాల ద్వారా రూపొందిస్తారు. ఆ సాధనాల నిర్మాణం కూడా వేరొక సాధనాంతరాల చేత జరుగుతుంది. ఈ విధంగా కార్యకారణ భావం అనేది ఎప్పుడూ సమాప్తం కాకుండా కొనసాగుతూనే ఉంటుంది. సమానగుణం అనేది లేకుండా ఏ రెండు వస్తువులూ పరస్పరం ప్రభావాన్ని కలిగించుకోలేవు. అందువల్ల ఆత్మకు భూతాదులకు పరస్పరమైన ప్రభావాన్ని కలిగించుకోవడం కోసం వాటికి సమానగుణత్వం అంగీకరించాల్సి ఉంటుంది. తత్కారణంగా ఆ రెండింటి మూలవస్తువు ఒకటే అవుతోంది.

కార్యానికి ఆంతరిక కారణం ఉంటుందనే కారణంగా స్పినోజ్ దృష్టిలో, 'ఏదైనా ఒక ప్రయోజనం లేకుండా మంధుడైన వ్యక్తి కూడా ఏ కార్యానికీ పూనుకోడు. అందువల్ల పూనిక అనేది ప్రయోజన సహితంగా ఉండాలి.' కన్నులు చూడడం అనే ప్రయోజనం కోసం ఉన్నాయి. దంతాలు నమలడం కోసం ఉన్నాయి. సూర్యుడు ప్రకాశాన్నిచ్చేందుకు ఉన్నాడు. ఇదేవిధంగా అన్ని వస్తువులూ మానవుల ఉపయోగార్థమే పుట్టాయి. ఉపయోగ యోగ్యమైన వస్తువులు ప్రయత్నమేమీ లేకుండా లభించాయి.

ఇదంతా భౌతికవాదుల ప్రలాపం. ఈలోకంలో అనేక వస్తువులు ఉపయోగ రహితంగా ఉండేవి... పైపెచ్చు విధ్వంసాన్ని సృష్టించేవి కూడా మనకు లభిస్తున్నాయి. విషంలాంటి వాటిని చూసినప్పుడు, 'ఆ వస్తువులు పరమేశ్వరుని కోపకారణంగా పుట్టాయి' అని చెప్పడం సమంజసం కాదు. అదే నిజమైతే ధార్మికులు, ఈశ్వర భక్తులపై అట్టి వస్తువుల ప్రభావం ఎంతమాత్రమూ ఉండడానికి వీల్లేదు. కానీ ధార్మికులు, అధార్మికులు కూడా వాటివల్ల ఉపద్రవాలకు గురవుతూనే ఉంటారు.

(వచ్చేవారం... పసలేని పరమాణువాదం)

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

**ఆధునికాంధ్ర సాహిత్యంలో విశ్వనాథవారి కిన్నెరసాని పాటలు విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నాయి. కిన్నెరసాని గేయకావ్యంలో విశ్వనాథవారు జడ ప్రకృతిగా ఉన్న కొండను మానవీకరించి మానవత్వాన్ని పూయించి పరిమళింపజేశారు.**

విశ్వనాథవారి తండ్రి శోభనాద్రి భద్రాచలం దగ్గర కాటాపురంలో కొంత పొలం కొని వ్యవసాయం చేసేవారు. ఆ ఊరు వెళ్లటానికి రాళ్లవాగును, కిన్నెరసాని వాగును దాటవలసి వచ్చేది. ఒకసారి వేసవిలో (1923)లో విశ్వనాథవారు తండ్రితో కాటాపురం వెళ్లినపుడు కిన్నెరసాని వాగును చూశారు. అక్కడున్న కొండ, కొండను ఒరుసుకొని ప్రవహిస్తున్న కిన్నెరసాని ఆయన దృష్టిని ఆకర్షించాయి. భావుకుడైన ఆ మహాకవి మనస్సులో కిన్నెరసాని గేయకావ్యంగా ఆవిష్కృతమైంది. ఆయన కిన్నెరసాని పాటలను ఎనిమిది శీర్షికలుగా వర్గీకరించారు.

వైభవం.

కిన్నెరసాని పాటల ఖండికలన్నింటిలో కట్టలు తెంచుకొని ప్రవహించింది. ఈ గేయకావ్యాన్ని విశ్వనాథవారు వసంత రుతువర్ణనతో ప్రారంభించటం ఒక ప్రత్యేకత. ఆ రుతు వర్ణనల్లో ప్రజల ఆచార వ్యవహారాలు, జీవన విధానం గొప్పగా వర్ణించారు.

ప్రత్యేకించి వర్షరుతువులో రైతులు పడే బాధలు, జంతువులు పడే కష్టాలు ఎంతో సహజ సిద్ధంగా వర్ణించారు. ఆయన రుతువర్ణనలను గూర్చి "నా చిన్ననాట మాయూరిలోని ప్రకృతి శోభ గ్రంథముల నుంచి రాసితి"నని చెప్పారు. ఆయన ఊరిలోనే రుతువులన్నీ జమకూడినట్లు అద్భుతంగా వర్ణించారు.

విశ్వనాథవారి పద్య కావ్యాలు ప్రౌఢ సమాస భూయిష్ఠంగా నారికేళపాకంలో ఉండేవి. ఆయన రచనలు సాధారణ పాఠకులకు దురవగాహన అనే ప్రచారం ఉండేది. అందువల్ల ఆయన సామాన్య పాఠకులకు దృష్టిలో పెట్టుకొని గేయ కావ్యాలు రాశారు.

అప్పటికే ప్రముఖ ఆధునిక కవులైన గురజాడ

***ఇంతులు సేయుదురటవే ఓహో (పుట5)***

పై నాలుగు పాదాల్లో కవి ఆదిప్రాసను పాటించారు. పూర్ణ బిందు పూర్వక తకారం ప్రాసాక్షరంగా ఉన్నందున పాదాలు వినసొంపుగా సాగాయి. మూడో పాదంలో తప్ప మిగిలిన పాదాల్లో అంత్యప్రాస కూడా పాటించినందున గేయానికి మరింత శైలీ సౌందర్యం చేకూరింది.

కిన్నెర ఎంతో సుకుమారి అని చెప్పటానికి కవి కిన్నెర భర్తతో పలికించిన పలుకులే సాక్ష్యం.

***"రాలపైన తొలినాళుల -***
***కాలిడగా నోర్వలేవు***
***రాలనుకొండల గుట్టల***
***నేలాప్రవహించెదవో ఓహో (పుట 6)***

పై పాదాల్లో కవి ప్రత్యేక చమత్కారాన్ని పొందుపరిచాడు. 'రాళ్లపైన' అనకుండా ద్విత్వ రహితంగా 'రాలపైన' అనడంలో కఠినత్వాన్ని తగ్గించాడు. కొంచెం గట్టిగా ఉన్న రాళ్లమీద కూడా నడవలేని సుకుమారి కిన్నెర అని ఇక్కడ ధ్వనింప జేశారు.

కిన్నెర నిలువునా నీరై వాగుగా ప్రవహిస్తుంది.

# తెలుగువారి గుండె

1. కిన్నెర పుట్టుక 2. కిన్నెర నడకలు 3. కిన్నెర నృత్యం 4. కిన్నెర సంగీతం 5. కడలి పొంగు 6. కిన్నెర దుఃఖం 7. గోదావరి సంగమం 8. కిన్నెర



విశ్వనాథ సత్యనారాయణ

అప్పారావు, రాయప్రోలు సుబ్బారావు, గరిమెళ్ల సత్యనారాయణ, బసవరాజు అప్పారావు, నండూరి సుబ్బారావు, దువ్వూరి రామిరెడ్డి వంటివారు గేయ రచనలు చేశారు. విశ్వనాథవారు గురజాడవారి ముత్యాల సరాలు వరవడిలో తనదైన శైలిలో కొత్త గేయ ఛందస్సుతో కిన్నెరసాని పాటలు, కోకిలమ్మ పెండ్లి, 'భ్రమరగీతాలు' వంటివి రాసి సామాన్య సహృదయ పాఠకుల మన్ననలందుకున్నారు.

ఆంగ్లభాషలో Personification అనే ప్రక్రియను తెలుగులో మానవీకరణ అంటారు. విశ్వనాథవారు కిన్నెరసాని పాటలు తొలి పలుకుల్లో "తెలుగు కన్నెలకు వలే కిన్నెరసాని ఉద్విగ్నహృదయ" అంటూ పరిచయం చేస్తాడు. ఆమె మహాపతివ్రత. ఆమె భర్త ప్రేమమూర్తి. అయినా అటు తల్లినీ, ఇటు భార్యను ఒప్పించలేక, నొప్పించలేక నిస్సహాయుడై ఉంటాడు. కిన్నెర అత్త ప్రతి విషయానికీ, ఆమెపై నింద వేసి తీరని వేదన కలిగిస్తుంది. భర్త తనను ఓదారుస్తాడనే ఆశతో ఎదురుచూసి నిరాశతో అడవుల వెంట పరుగులు తీస్తుంది.

***"ఇంత కోపమేమిటికే***
***యింత పంత మేమిటికే***
***ఇంతలు జగమున పతులకు***

కిన్నెర భర్త ఆమెను బ్రతిమిలాడుతూ "నీవు మహాపతిశీలవు కావని, నేనంటినటే! అటులంటిన నాకంఠము కఠారి త్రెంచకపోతినా!" అంటాడు. ఆమెకై ఏడ్చియేడ్చి కంఠము సన్నవడి కన్నులు మందగించి చివరకు అతని శరీరం శిలగా మారుతుంది.

***"నా ఈ దేహమిదేమో రాయి వొలగుచున్నది"*** అంటాడు.

***అంతటితో అతని కథ ముగుస్తుంది.***

ఇక కిన్నెర ***"కరిగింది కరిగింది కరిగి వరదలై పారింది / తరకల్లు కట్టింది. పరుగులు పెట్టింది"***

ఈ సన్నివేశాన్ని విశ్వనాథవారు 'కిన్నెర నడకలు' అనే శీర్షికతో దృశ్యీకరించి గొప్పగా వర్ణించారు.

భర్త లేని కిన్నెర ఎంత అందంగా ఉన్నా లోటులోటే కదా!

**"నడవగా నడవగా నాతి కిన్నెరసాని/తొడిమ యూడిన పూవు పడతిగా/ కడ సిగ్గుపడే రాచ/ కన్నెలా తోచింది/ బెడగుపోయిన రత్న పేటిలా తోచింది"**

అప్పుడు పశ్చాత్తాపంతో కిన్నెర తన భర్త రాయిలా మారి పడి ఉన్న చోట పదేపదే తిరిగింది. ఏ ఉపాయంతో తాను మళ్లీ మనిషిని కాగలనని వగచింది. తనను వీడి భర్త ఓర్చుకొనలేదు కాబోలు!

"బ్రతికుండగా ఇంత ప్రణయమ్ము కలదంచు

తెలిసితే/ ఇంకెంత చెలిమి వుండేదంటంచు"అని తలపోసి సొలిసింది. తన భర్తను "నాకుమల్లే నీవు నదివోలె పారరా! జలముగా ఇద్దరము కలిసిపోదా మురా" అంటూ ప్రార్థించింది. తాను ఆ తప్పు మరలా చేయనని, అతని ఆన మీరనని ప్రమాణం చేసింది. కానీ ఫలితం లేకపోయింది. జలదేవతలు వచ్చి ఆమెను పదపదమని బలవంత పెట్టగా జాలుగా పారింది.ఆ సమయంలో ఆమె అందం వర్ణనాతీతం. విశ్వనాథవారు'ఏమని వర్ణించగలమం'టారు.

*"పరికిణీ తొక్కాడు పదియేండ్ల కన్నెలా/*
*చిన్ని గంతులు వేయు తెల్లని ఆవు పెయ్యలా/*
*పసిపాప సెలవివారిన బోసి నవ్వులా /*
*వనదేవతలు ఆమెపై పూలు కుమ్మరించారు*
*భూదేవతలు ఎదురుపోయి దీవించారు.*
*వాయు దేవతలు రమ్మని పాటపాడారు.*
*ఇక మనసును సరిపెట్టుకున్నదేమో!*
*ప్రకృతి స్వాగతం పలికిందేమో!*
*ఆమె నడిస్తే అది నృత్యంగా మారింది.*
*కెరటాల నుర్వు తెరచాలులో/ నీటి పొరజాలులో/*
*చిటితరంగాలతోనీ / పొటి తరంగాలతో*




అనుభూతిని చూడవలసిందే! కావ్యం చివరలో విశ్వనాథవారు "తెలుగు దైవమ్ము భద్రాద్రిపై నెలకొన్న రామయ్య. అతని దర్శనం చేసే త్రోవ కాచింది కిన్నెర" అంటాడు.

విశ్వనాథవారి కలం సందర్భాన్ని బట్టి ఒకచోట మందగమనంతో నడుస్తుంది. మరొకచోట పరుగులు తీస్తుంది. ఆపైన నృత్యం చేస్తుంది. చివరకు గమ్యాన్ని చేరి శాంత మనస్కురాలవుతుంది. '*'కరుణ, శృంగార, శాంత రసాలు మేళవించిన అద్భుత కావ్యం కిన్నెరసాని పాటలు"* అని విమర్శకులు పేర్కొన్నారు. ఇందులో శబ్ద ప్రయోగాలన్నీ ఔచిత్యం శోభితాలు. రుతువర్ణలు వర్ణించటంతో విశ్వనాథ వారికి వారే సాటి అనటం అతిశయోక్తి కాదు. శరదృతువును వర్ణిస్తూ *"అంచరెక్కల తోడ నరుగుదెంచో శరత్తు' పంచలందున తెల్పుపడె కొంచెము సరిత్తు"* అని వర్ణించినా ప్రకృతి పాఠకుల కళ్లముందు ప్రత్యక్షమవు తుంది.

విశ్వనాథవారి వర్ణనా చాతుర్యం అనితర సాధ్యంగా ఉంటుంది. ఆయన గొప్ప కవి కనకనే అంత గొప్పగా వర్ణనలు చేశారు. ఈ కావ్యంలో

# తడి 'కిన్నెరసాని'

నటనాలు మొదలెట్టింది. 'ధణదంగిణాం.. దధోగిణ తక్కిణాం' మద్దెలల మ్రోతలై అటు మ్రోగి ఇటు మ్రోగి చిరులొల్కు సోనలై సీరులొల్కుసోనలై మృదు తాండవం చేసింది. తెనుగు వాగై పారింది. నెత్తావి తెనుగు పాటలు పాడింది. ఇక ఆ నృత్యానికి సంగీతం తోడైంది.

"అంచ కన్నియ అడవి సాగినయట్లు" ఆమె పాట అతి సన్నగిల్లి పోవ పొరలలో చిరుగాలి ఆ పాటను సాగించెను. ఉయ్యాలతో పాటు ఊగించెను.

ఇక్కడ నుండి కిన్నెరకు కష్టాలు మొదలయ్యాయి. విశ్వనాథవారి కల్పనాశక్తి ఎంత మహాద్భుతమో 'కడలి పొంగు' అనే అధ్యాయంలో కనిపిస్తుంది.

చిరుగాలి పిల్లలు పోయి సముద్రునికి కిన్నెర అందచందాలను గూర్చి చెప్పాయో, ఆమె అందమే లోకమైపోయి సలపెలసాగాడు. గలగల ఊగాడు. సముద్రునికి గంగ ఇల్లాలు. యమునాది ఇల్లాలు. కిన్నెరవాగును చూసి సముద్రునికీ ఉబలాటం ఎందుకు? నలుగురిలో తిరుగనేర్చినవాడు

"పరగ కామునికై అడలిపోయెనటన్న తన కేమి పరువు" పొంగిపోయిన కడలిని చూసి జగాలన్నీ కళవళపడ్డాయి. తన భర్తను వదిలి వచ్చినందుకు కిన్నెర "ఈ ఏవంపు బ్రతుకు ఏల పొందితివిరా" అంటూ ఏడ్చింది.

రాయినీ, పొదనీ అడ్డుగా చేసుకొని దాగేందుకు ప్రయత్నించింది. తాను. చుక్కగా మారినా, మొక్కగా మారినా ఈ వగపు తప్పునేమో అనుకుంది" ఆమె ఏడుపు చూసి పులుగులూ, మృగాలూ, గాలులూ చేరవచ్చి ఓదార్చలేక అవి కూడా ఏడ్చాయి. గోదావరి ఈ వార్త విని కన్నీరు కార్చింది. పొంగి వచ్చింది. కెరటాలు చాచి "రారమ్మనమంది". కిన్నెర కూడా గోదావరి కెరటాలకు తన చిన్న అలలను అందించింది. గోదావరి గొప్ప గుణాలచాన, గొప్ప వంశపు రాణి. సీతారాముల వియోగాన్ని ఎరిగిన నదీమతల్లి. ఆ తల్లి కిన్నెరపై జాలిపడి "నీ దుఃఖమెంతదో తల్లీ! నన్ను నాదరువుగానమ్ము చెల్లీ"! అంటూ చేరబిలిచింది రా! దగ్గరకు రమ్ము తల్లీ! జోదింక నిను కనదు చెల్లీ! నాదు గర్భమున నిన్ను ఆదుకుని ఉంటాను. "నీదు బొట్టును కడలి కనదు. నీదు సంగతి కడలి వినదు" అని అభయమిచ్చింది. కడలి రారాజుతో కాదు సతి భర్తలను కోర. ఆ వాగు పేదరాలు. అది నీకు మేలా?' అని అందరూ హితవు పలికారు. ఆ తరువాత కడలిరాజు తన ప్రయత్నాన్ని విరమించుకున్నాడు.

కిన్నెర వైభవాన్ని చూడాలంటే ఆమె రుతువు రుతువుకు మానసికంగా, శారీరకంగా లోనైన

*"కదిలింది కదిలింది కదిలింది కదిలింది / కదిలి కిన్నెరసాని ఒవగల్లు పోయింది / సుదతి కిన్నెరసాని సుళ్లుగా తిరిగింది / ముదిత కిన్నెరసాని నురుగుల్లు గ్రక్కింది"* అంటారు.

కిన్నెర నృత్య భంగిమలను వర్ణిస్తూ *"చిరుతెనెలా / అచ్చరల గొంతులా / గజ్జియల మ్రోతలా కిన్నెరటు మెరసి ఇటు మెరసి గలగలా రవళితో మెల్లగా, కెరటాల జల్లుగా ముసురెత్తెనే"* అంటారు. ఈ వర్ణనలు పాఠకుల హృదయాలకు హత్తుకొని గొప్ప అనుభూతిని కలిగిస్తాయి. విశ్వనాథవారు ఎక్కడ సభలకు వెళ్లినా శ్రోతలు ఆయనను అర్థించి కిన్నెరసాని పాటలు పాడించుకొనేవారట.




డా॥పి.వి.సుబ్బారావు
9849177594,
రిటైర్డ్ ప్రొఫెసర్




**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవం 'పంచ పరివర్తన్' భవిష్యత్ ప్రణాళికగా నిర్ధారించింది. పరిసరాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించడం, చెట్ల పెంపకం, నీటిని పొదుపు చేయడం, పర్యావరణ పరిరక్షణపై జాతి యావత్తు దృష్టి సారించాల్సిన అవసరాన్ని చెబుతున్నదే పంచ పరివర్తన్.**

ఈ సందర్భంలో మనమంతా 'భూసూక్తం' గురించి స్మరించుకోవాలి. దీనితో పంచ పరివర్తన్ అవసరం మరింత అర్థమవుతుంది. వేద జనితమైన ఈ సూక్తం మహోన్నత భావాల గని. కృష్ణ యజుర్వేదం, తైత్తరీయ సంహితలలోను ఈ సూక్తం దర్శనమిస్తుంది. 14 శ్లోకాల ఈ సూక్తంలో సప్త సముద్రాలంత శాస్త్ర విజ్ఞానం నిక్షిప్తమై ఉంది. మహా విష్ణువును స్తుతించే ఐదింటిలో ఇదొకటి. భూమిని పవిత్రంగా చూసుకోవలసిన అవసరం గురించి కొన్ని యుగాల నాడే చెప్పిన మన పెద్దలకు నమోవాకాలు చెప్పుకోవాలి. భూస్తుతి గురించి చర్చించే ముందు కొన్ని విషయాలు చర్చించుకుందాం. ఇవి ఆధునిక ప్రపంచానికి సంబంధించినవి. అనాదిగా భారతీయుల ప్రధాన వృత్తి వ్యవసాయం. వ్యవసాయం వర్షంపై ఆధారపడి ఉంది. వానలు పడితే పంటలు బాగా పండుతాయి. పంటలు బాగా పండితే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారు.

ఆధునికకాలంలో శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెంది మానవుడు ప్రకృతినే శాసించే స్థాయికి ఎదిగాడు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడానికి అత్యాధునిక సాంకేతిక పరికరాలతో మేఘమథనం వంటి అసహజ పద్ధతులను అవలంబించడమూ మొదలుపెట్టాడు. అందువల్ల ప్రకృతి సమతౌల్యం దెబ్బతింటున్నది (2006–2008 మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృత్రిమ వర్షాల కోసం మేఘమథనం చేపట్టి కోట్లు ఖర్చు చేసింది. అయినా ఫలితం లేదు). ఇదంతా ఒక విష వలయం. అధికారికంగా, అనధికారికంగా కాలుష్యం పెరుగుతోంది. ఈ అంశాన్ని హెచ్చరిస్తున్న వారూ ఉన్నారు. జరిగేది జరుగుతూనే ఉంది. అభివృద్ధి ముసుగులో వాతావరణ కాలుష్యం అధికం కావడంతో భూమి వేడెక్కి ధ్రువప్రాంత మంచు కరిగి సముద్రమట్టాలు పెరుగుతాయని, తీర ప్రాంత గ్రామాలు మునిగిపోతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కానీ వినేదెవరు? భూమి మీద ఇతర జీవుల ఉనికిని, ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడినప్పుడే రుతుపవనాలు కరిమబ్బులై వర్షాన్ని ప్రసాదిస్తాయి. భూమిని సస్యశ్యామలం చేస్తాయి. అందుకు ప్రతివారు పరిసరాలను అందమైన అరణ్యాలు మార్చాలి. అప్పుడే ఆ గాలికూనలు మబ్బు తల్లులను చల్లబరుస్తాయి. వర్షాన్నిస్తాయి, సస్యానందం కలుగుతుంది. ప్రకృతిని ఆరాధిస్తూ వరహమిహిర, దోనయామాత్యులు శాస్త్రగ్రంథాలు రాశారు. 'ప్రకృతి ఎప్పుడు విపరీత ధోరణులకు పోదు' అంటారు సస్యానందం గ్రంథకర్త దోనయామాత్యులు.

భూమి పుట్టి సుమారు 4.54 బిలియన్ సంవత్సరాలైంది. విశ్వపరిణామాన్ని వివరించే సిద్ధాంతాలలో ఒకటి 'బిగ్ బ్యాంగ్'. భూమిపై ఇప్పటి వరకు నివసించిన జాతులలో 99 శాతం అంతరించి పోయాయి. పర్యావరణాన్ని రక్షించుకోక పోతే భూమికీ అదే గతి పడుతుందని శాస్త్రవేత్తలు ప్రకటించారు. 'సేవ్ ఎర్త్' నినాదం బలంగా వినిపించడం వెనుక కారణం ఇదే. వాతావరణ మార్పు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకంను వ్యతిరేకిస్తూ చాలా సాహిత్యం వచ్చింది. ఎమిలా జోలా 'ది ఎర్త్' పర్యావరణమే వస్తువుగా రాసిన నవల. వాడిస్లావ్ రేమాంట్ 'ది ప్రామిస్డ్ లాండ్' నవల 19వ శతాబ్దపు పారిశ్రామికీకరణ, పర్యావరణంపై దాని ప్రభావాలను వివరిస్తుంది. రేచల్ కార్సన్ 'సైలెంట్ స్ప్రింగ్' నవల పురుగు మందులతో ఉండే హానికర ప్రభావాన్ని తెలియజేస్తుంది. పర్యావరణ ఉద్యమానికి ఇది మార్గదర్శి. 'వాల్డెన్' నవల హెన్రీ డేవిడ్ తోరూ రాశారు. ఇది ప్రకృతితో కలిసి జీవించడం, సరళ జీవనం ప్రాముఖ్యతను వివరిస్తుంది. 'ది పిల్లర్స్ ఆఫ్ ది ఎర్త్' కెన్ ఫోలెట్ రాసిన నవల. మధ్యయుగపు భవన నిర్మాణం, పర్యావరణ సామాజిక పరిణామాలను గురించి వివరిస్తుంది. ఇవి కొన్ని మాత్రమే.

తెలుగులో వచ్చిన నవలల్లో గూండ్ల వెంకట నారాయణ 'భూమి పతనం' రైతుల కష్టాలను, భూమితో వారికి గల బంధాన్ని వివరిస్తుంది. కాలువ మల్లయ్య 'భూమిపుత్రుడు' భూమి అమ్ముకుని పట్టణాలకు వలస వెళుతున్న రైతుల పరిస్థితిని వివరించింది. వాసిరెడ్డి సీతాదేవి 'మట్టి మనిషి' నవల భూమిని నమ్ముకున్నవారు చెడిపోరనే సందేశాన్ని ఇస్తుంది.

పంచభూతాలు–భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశాలకు ప్రకృతే మూలం. ఎన్నోవేల సంవత్సరాల క్రితమే వీటి ఆవశ్యకతను మానవుడు గుర్తించాడు. వేదవాఙ్మయంలో వీటి ప్రస్తావన ఉండడమే ఒక అద్భుతం. నేడు మానవ మనుగడకు భూమిని రక్షించుకోవలసిన ఆవశ్యకత మరింతగా ఏర్పడింది. అధర్వణ వేదం 12.1 భూమితో ఉన్న సంబంధాన్ని, భూమి పట్ల మనకు ఉండాల్సిన శ్రద్ధ బాధ్యతలను వివరిస్తుంది. అదే భూసూక్తం.

భూ సూక్తం ఇలా ప్రారంభమవుతుంది.

**ఓం భూమిర్భూమ్నా ద్యౌర్వరిణాన్తరిక్షం మహిత్వా**
**ఉవస్థే తే దేవ్య ద్వితేగ్ని మన్నాద మన్నాద్యాయాదధే**

......................................................

**తచ్ఛో జైతి శ్రవ ఇచ్ఛమానా పుణ్యగ్గ్ శ్లోకం యజమానాయ కృణ్వతీ**

**ఓం శాన్తిః శాన్తిః శాన్తిః** తో పూర్తి అవుతుంది.

భూసూక్తం పుడమితల్లిని స్తుతించే మంత్రం. ఇది భూమిని సత్యం, ధర్మం, భక్తి, త్యాగం ద్వారా నిలిపిన తల్లిగా వర్ణిస్తుంది. ప్రకృతి పర్యావరణం అన్ని జీవులకు పోషకాలుగా ఎలా వుంటాయో వివరిస్తుంది. ప్రతీ శ్లోకం నేను భూమాతకు భక్తితో నమస్కరిస్తున్నాను అని ప్రారంభమవుతుంది. సత్యం, విశ్వదైవిక చట్టం, బ్రహ్మం (రుతం) కోసం అన్వేషణ (రుషుల ద్వారా) శక్తిమంతమైన దీక్షలు, తపస్సులు స్వీయ సమర్పణలలో

# భూసూక్తం-

వ్యక్తమయ్యే ఆధ్యాత్మిక అభిరుచి, ఇవి యుగయుగాలుగా భూమాతను నిలబెట్టాయి (ఆమె తన వక్షస్థలంతో వీటిని ఆదరించింది).

ఆమె (భూమాత) పర్వతాలు, వాలులు, మైదానాల ద్వారా మానవులకు ఆటంకం లేని స్వేచ్ఛను ఇచ్చింది. (బయటి లోపలి రెండింటిని). ఆమె, అనేక మొక్కలు, వివిధ శక్తి గల ఔషధ మూలికలను కలిగి ఉంది. ఆమె తన సంపదను మానవులకు విస్తరించి మనలను ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఆమెలో మహాసముద్రం, నదీజలాలు అల్లి ఉన్నాయి. దున్నినప్పుడు ఆమెలో కనిపించే ఆహారంతో అన్ని జీవులు సజీవంగా ఉంటున్నాయి.

ఆమెలో ప్రపంచంలోని నాలుగు దిశలు ఉన్నాయి. ఆమె తనలో నివసించే వివిధ జీవితాలను కొనసాగిస్తుంది. భూమాత అయిన ఆమె ఆహారంలో ఉండే జీవన కిరణాన్ని మనకు ప్రసాదించుగాక.

ఆమెలో మన పూర్వీకులు నివసించారు. కార్యకలాపాలు నిర్వహించారు. ఆమెలో దేవతలు (మంచిశక్తులు) అసురులు (దుష్టశక్తులు) పూర్వకాలం నుండి కొనసాగుతున్నాయి.

ఆమెలో ఆవులు, గుర్రాలు, పక్షులు ఇతర జంతు



వులు పూర్వకాలం నుండి ఉన్నాయి. భూమితల్లి, మాకు శ్రేయస్సు వైభవాన్ని ప్రసాదించునుగాక.

ఆమె విశ్వంభర (అన్ని సంపదల నిర్మాత). ఆమె ప్రతిష్ఠ మనం నివసించే పునాది. ఆమె హిరణ్య వక్ష (బంగారు వక్షస్థలం కలది). ప్రపంచంలోని అగ్ని మాపక స్థలం. ఇంద్రుడు, వృషభాలను శక్తిమంతం చేసే అగ్ని ఆమె, మాతృభూమి మాకు, ఆ అగ్ని తేజస్సును ప్రసాదించి మమ్ములను బలపరుచుగాక.

గోధుమ రంగు పర్వతాలు, కృష్ణవర్ణ (నల్లటి) నదులు, రోహిణి రంగు (ఎరుపు) పువ్వులు, (కానీ ఈ మంత్ర ముగ్ధమైన రూపాలన్నిటి వెనుక) ఓ భూమిమాతా! నీవు ధ్రువుడిలా ఉన్నావు, దృఢంగా, స్థిరంగా (సంపూర్ణంగా, ఓ తల్లీ) నిలబడతావు.

ఓ మాతా! నీ కేంద్రంలో నీ నాభి ఉంది. దాని నుండి ప్రాణశక్తి ఉద్భవిస్తుంది, వ్యాపిస్తుంది. ఆ శక్తిలో మమ్మల్ని గ్రహించి మమ్మల్ని శుద్ధి చేయండి,

# ఆకాశమంత అర్థం

ఆమెను దేవతలు జాగరూకతతో నిద్రలేకుండా రక్షిస్తారు. ఆమె సర్వదాత, భూమాత, గొప్ప తేజస్సును (దైవత్వం) ఇచ్చే ఆ రమ్యమైన తేనెను ఆమె మన పరం చేస్తుంది. సముద్రం పైన కూర్చుని, దాని నీటిలో (ధ్యానంలో) మునిగిన రుషులు ఆమెను అతీంద్రియ శక్తుల ద్వారా అనుసరించారు (అంటే యోగశక్తుల ద్వారా ఆమె నిజస్వభావాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు. భూమి మాత హృదయం, సత్యం, అమరత్వంతో కప్పిన అత్యున్నత వ్యోమన్ (ఆధ్యాత్మిక ఆకాశం)లో ఉంది. భూమిమాత, తన అద్భుతమైన శక్తిని మనకు మన గొప్ప రాజ్యానికి ప్రసాదించాలి.

ఆమెలోని జలాలు, పగలు రాత్రి జాగరూకతతో ప్రవహిస్తాయి (అనగా ఎడతెగకుండా). ఆమె మన మాతృభూమి తనలో సమృద్ధిగా ఉన్న ప్రవాహాల పాలను అందించి దాని వైభవంతో (నీటితో ఉన్న) మనలను తేమ చేస్తుంది. ఆమెను అశ్వినులు (దైవ వైద్యులు) కొలుస్తారు (అంటే ఆమెను మూలికలు వైద్యం చేసే గుణాలతో నింపారు).

ఓ భూమిమాతా! నీ కొండలు, మంచుతో కప్పి ఉన్న పర్వతాలు (మనలో) చల్లదనాన్ని వ్యాపింప జేయు గాక. నీ అడవులు మనలో ఆనందాన్ని వ్యాపింప జేయుగాక. నీవు నీ అనేక రంగులతో విశ్వరూపాన్ని ఓ మాతా! నేను భూమిమాత కుమారుడిని. పర్జన్యం దేవుడు మనలో నింపుతాడు.

ఆమెలో భూమి తనను తాను త్యాగం చేసే బలిపీఠంగా విస్తరించుకున్నది, ఆమెలో ప్రపంచంలోని అన్ని కార్యకలాపాలు యజ్ఞంగా వ్యాపించాయి. ఆమెలో ప్రారంభం నుండి యజ్ఞాల సమయంలో ప్రపంచ కార్యకలాపాలు శబ్దాలు (యాగ మంత్రాలను పోలి ఉంటాయి, పైకి లేచి శుద్ధి చేసే పై పొరలలో అదృశ్యమవుతాయి ప్రతీకాత్మకంగా కార్మికులను శుద్ధి చేయడం) విస్తరించాలి.

ఓ భూమి! మనల్ని ద్వేషించేవాడు లేదా మానసికంగా మనల్ని శత్రువుగా భావించేవాడు లేదా మనల్ని కొట్టేవాడు, ఓ మాతృభూమి, మీరు పూర్వ కాలం నుండి చేసినట్లుగానే లొంగదీసుకోండి!

నీ ద్వారా ఉత్పత్తి అయినవి, నీలో సంచరించేవి రెండు పాదాలు, నాలుగు పాదాలు కలిగినవి. భూమిలో నీవు మోస్తున్నవి, మానవుడు, వీరి నుండి అమరత్వం కాంతి మృత్యుభూమి నుండి కూడా వెలువడుతుంది. ఓ భూమాతా! ఉదయించే సూర్యుని కిరణాల అమరత్వ సారాంశం నీలో వ్యాపించి ఉంటుంది.

మేము మీ పిల్లలము. ఓ మాతృభూమి! గొప్ప మధురమైన వాక్కు (వేద మంత్రాలను) గ్రహించడం ద్వారా మీలో ప్రతీచోట ఉన్న (దైవక్రమాన్ని) రుతం పాలు చేయవచ్చు.

ప్రపంచ మాతృమూర్తి! మమ్ములను పోషించే మూలికలు (మొక్కలు) కదలని భూమిపై పెరుగు తాయి. ధర్మం చేత పట్టుకున్న భూమి శోభ ప్రపంచ మంతా వ్యాపిస్తుంది.

మనం కలిసి ఉండే ఈ ప్రదేశం గొప్పది. శక్తిమంతమైనది. దానిలోని శక్తి, ఇది దాని కదలిక గొప్ప వేగాన్ని నియంత్రిస్తుంది. ఆమెను రక్షించే దేవుడు ఇంద్రుడు గొప్పవాడు.

దైవశక్తులతో ఆవరించి ఉన్న (ఈ గొప్ప సమావేశ స్థలంలో) భూమి ద్వేషపూరిత దృక్పథంతో ఉన్న ఎవరిని మనం చూడకుండా ఉండటానికి మనల్ని బంగారంలా మెరిసేలా చేస్తుంది. చివరకు శాంతి మంత్రంతో ముగుస్తుంది.

రాజర్షి జనకునికి అసితముని భూసూక్తం వినిపించాడు. త్రేతాయుగం పోయి ద్వాపర యుగం వచ్చింది. పరాశర మహర్షి మైత్రేయునికి, కలి యుగంలో జరగబోయే రాజకీయ పరిణామాలను గురించి సామాజిక పరిస్థితులను గురించి చెప్పాడు. విష్ణు పురాణంలో కూడా ఈ ప్రస్తావన ఉంది.

రాజ్య విస్తరణ కాంక్షతో ఎన్నో యుద్ధాలు చేసి పరదేశాలను ఆక్రమించి, ఈ భూమిని శాశ్వతంగా ఏలుకోవాలని కోరుకున్న రాజులెందరో కాలగర్భంలో కలిసిపోయారు. అలాగే నియతి తప్పిన ప్రజా ప్రభుత్వాలు పడిపోక తప్పదు. చరిత్రలో దుర్మార్గులైన ఏలికలు ఎందరో జన జీవితాలను అతలాకుతలం చేశారు. రక్తపాతాన్ని, అశాంతిని కరువులను సృష్టించారు. భూదేవత వారి అధికార దాహాన్ని చూసి నవ్వుకుంది. సహనంలో భూమాతను మించిన వారు లేరు. జీవులు తనకు ఎన్ని అపచారాలు, అపకారాలు చేసినా భరిస్తుంటుంది. ఈ భూమి మీద నడయాడే జీవులకు ఆ సహనం అలవడినప్పుడే లోక కల్యాణం సాధ్యమవుతుంది.

**మూలం:**

1. శ్రీ వేంకటేశ్వర స్తోత్ర నిధి (నిత్య పారాయణ గ్రంధము) (భూసూక్తం). 2) స్తోత్ర నిధి కామ్. 3) శ్రీ దోనయామాత్య విరచిత సస్యానందము పేజీ –25, 26.



**డా. కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు



# నాటి బిర్సా కృషే నేటి గిరిపుత్రులకు లబ్ధి

**ఆదివాసీ యోధుడు బిర్సాముండా వారి సంక్షేమానికి విశేషంగా కృషి చేశారని, నేడు వారికి అందుతున్న ఫలాలన్నీ ఆయన పోరాట ఫలితాలని ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ సహా పలువురు ప్రముఖులు కొనియాడారు. నరేంద్రమోదీ ప్రభుత్వం ఆయన స్ఫూర్తితోనే దేశంలోని గిరిజన తెగల సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షణకు, వారి సంక్షేమానికి అవిరళ కృషిచేస్తోందన్నారు.**

ఆదివాసీ యోధుడు భగవాన్ బిర్సాముండా ఉద్యమ స్ఫూర్తితో ఆదివాసీల అభ్యున్నతికి ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఒడిశా ముఖ్య మంత్రి మోహన్ చరణ్ మాఝీ తెలిపారు. వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా భగవాన్ బిర్సాముండా 150 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలనంతో వేడుకలను ప్రారంభించారు. ఆ ప్రాంత గిరిజన దేవత మోదుకొండమ్మకు నమస్కారాలు, ప్రజలందరికీ తెలుగులో శుభాకాంక్షలు తెలిపి ప్రసంగం ప్రారంభించారు.

భగవాన్ బిర్సా ముండా 25 ఏళ్ల కాలం మాత్రమే జీవించినా ఆదివాసీలకు గుర్తింపు, వారి సంస్కృతికి గౌరవం తెచ్చారని మోహన్ చరణ్ మాఝీ అన్నారు. ఆయన వారసత్వానికి ప్రధాని నరేంద్రమోదీ జాతీయ గౌరవం ఇచ్చారని, ఆదివాసీ గౌరవ దినోత్సవం ఆయన పేరునే జరుపుకుంటున్నామన్నారు. బిర్సాముండా 150 ఏళ్ల జయంతి సందర్భంగా తపాలా బిళ్ల, నాణెం విడుదల చేశారన్నారు. గిరిజన సంప్రదాయాలు, వారి హక్కుల పరిరక్షణ కోసం బిర్సాముండా బ్రిటిష్‌వారితో పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు. బిర్సాముండా గిరిజనుల ఆశాకిరణం. యువత ఆయనను ప్రేరణగా తీసుకుని ముందుకు వెళ్లాలి. ఆయన స్ఫూర్తితో దేశవ్యాప్తంగా గిరిజన తెగలను వెలుగులోకి తెచ్చి వారి సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతూ, వారి సంక్షేమానికి మోదీ ప్రభుత్వం అవిరళ కృషిచేస్తోందన్నారు.

గత ప్రభుత్వాలు గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయని కాని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే వారికి మేలు, ఉపాధి, గౌరవాలు దక్కాయన్నారు. ఆదివాసీ బిడ్డ దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతిగా ఉన్నారని, ఒడిసా, ఛత్తీస్‌ఘడ్‌లో గిరిజనులను ముఖ్యమంత్రులను చేసినందుకు బీజేపీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 'అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవానికి సూచిక. మన్యం వీరుడిగా ఆదివాసీ గుండెల్లో చెరగని ముద్ర వేశారు. వారిలో చైతన్యం తెచ్చి అగ్ని రగిలించారు. వారిని ఏకం చేసి రంపలో ఉద్యమించి బ్రిటిషర్లతో పోరాడారు' అని ప్రశంసించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో గిరిజన తెగలు ఉన్నాయని, జటాపు తెగ వ్యవసాయం చేస్తూ ప్రకృతిని ప్రేమిస్తూ గడుపుతారు. కొండదొర తెగవారు పోరాటమే కాకుండా అటవీ జీవితం గడుపుతూ సమాజానికి ఎన్నో ఉత్పత్తులు ఇస్తున్నారు. సవర తెగ వారు గిరిజన భాషను, చిత్ర లేఖత్వాన్ని పరిరక్షిస్తున్నారు. గరభ తెగవారు ప్రత్యేకమైన వేషధారణ, ఆహార్యం, సాహసాలు కలిగి ఉన్నారు. వాల్మీకి తెగ ఈ ప్రాంతాల్లో ప్రాధాన్యత కలిగి ఉన్నారని గుర్తుచేశారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, రోడ్డు, రవాణా వ్యవస్థలను మెరుగుపరచడంతో పాటు గిరిజనుల జీవనోపాధి మరింతగా పెంపొందించేందుకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. పీఎం ధర్తీ అబా ట్రైబల్ విలేజ్ ఎక్సలెన్స్ మిషన్ ద్వారా రూ. 80 వేల కోట్ల ఖర్చుతో 63 వేల ఆదివాసీ గ్రామాల్లో 5 కోట్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుకు చర్యలు తీసుకుంటున్నారని మోహన్ చరణ్ మాఝీ చెప్పారు. 28 లక్షల పీజీటీలకు విద్య వైద్య సేవలు ఇస్తున్నామని. 6,700 గ్రామాల్లో 90 వేల ఇళ్లకు మంచి నీరు అందిస్తున్నామన్నారు. కొత్తగా వెయ్యి అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సవర, కొండ సవర గరభ, తెగలు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నాయన్నారు. 119 మాత్రమే ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూళ్లను 497కు పెంచామన్నారు. తద్వారా 1.38 లక్షల గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. గిరిజనులకు ఉపకారవేతనాల నిధులను 300 శాతం పెంచామని వివరించారు. సికిల్‌సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్ ద్వారా గిరిజనుల ఆరోగ్య రక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేం దుకు రూ. 16 వేల 650 కోట్ల రుణాలు అందించామని, దేశంలో మూడు వేల వన్‌ధన్ వికాస కేంద్రాల ద్వారా లక్షా 23 వేల మంది గిరిజనులకు అటవీ ఉత్పత్తుల విలువ పెంపు కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. 24 లక్షల గిరిజన కుటుంబాలకు అటవీ హక్కు పత్రాలను అందించి వారి సాగు భుములకు హక్కులు కల్పించామని, దేశంలో 10 చోట్ల గిరిజన మ్యూజియాలను ఏర్పాటుచేస్తున్నామని, అందులో ఒకటి



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

లంబసింగిలో నిర్మాణంలో ఉందన్నారు. గిరిజనుల అటవీ, వ్యవసాయ ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ ధరలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాలైన అరకు, కొరాపుట్ కాఫీకి ప్రపంచ ఖ్యాతి లభించిందని, దానిని మరింత ప్రమోట్ చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ రుచి చూశానని, కోరాపుట్ కాఫీ కూడా అదే రుచిలో ఉంటుందని, పార్లమెంట్‌లో ఈ అరకు కోరాపుట్ కాఫీ స్టాల్ పెట్టారని చెప్పారు. మోదీ మార్గంలో ఒక దేశం ఒక భవిష్యత్ నినాదంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. జార్ఖండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు గల తూర్పు కనుమల్లోని గిరిజనులు దేశానికి హృదయం వంటివారు.

రాష్ట్ర వైద్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, కాలుష్యానికి దూరంగా ఉంటూ ప్రకృతిని ఆరాధిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించే వారే గిరిపుత్రులని పేర్కొన్నారు. వారు బిర్సా ముండా ఆశయాలను పుణికి పుచ్చుకున్నారన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఎందరో అసువులు బాసారన్నారు. కానీ కేవలం ఒక్క కుటుంబం మాత్రమే బయటకు తెచ్చుకున్నారు. దేశం కోసం పోరాటం చేసిన వారికి గౌరవం తెచ్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని, గిరిజన సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. గిరిజనుల ఆరోగ్యం కోసం ప్రాధాన్యత ఇచ్చామని, గత ప్రభుత్వాలు గిరిజనులకు కనీసం భూమి కూడా ఇవ్వలేకపోయాయని విమర్శించారు. గత ప్రభుత్వాలు బోధనాసుపత్రులను గత ప్రభుత్వం నిర్మించలేదని, కాని నేడు కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పాడేరు గిరిజన కళాశాలను నిర్మితమైందని, త్వరలో పార్వతీ పురంలోనూ నిర్మించనుందని చెప్పారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజనుడిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన ఘనత కూటమిదన్నారు. ఎన్ఆర్‌జిఈఎస్ నిధులు ఇవ్వడం ద్వారా కేంద్రం సహకరిస్తోందన్నారు. పార్వతీపురం సాలూరు నియోజక వర్గాల్లో 21 గ్రామాల్లో సమస్యలున్నాయి. ఒడిసా రాష్ట్రం పరిష్కరించాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ పాడేరు రావడం ఆనందంగా ఉందని పేర్కొంటూ, స్వాతంత్ర్యం సాధనలో అసువులు బాసిన వారిని స్మరించుకున్నారు. గిరిజనుల అస్తిత్వం కోసం బిర్సా ముండా విశేషంగా కృషి చేసారు. 1/70 చట్టం, పిసా చట్టం, ఫారెస్ట్ రైట్స్ చట్టం, లాండ్ అక్విజిషన్ చట్టం వంటివి ఆయన పోరాట ఫలితాలని అన్నారు. జన్‌మన్ పథకం ద్వారా 43 తెగలకు లబ్ధిచేకూరుతుండగా, అవి ఏపీలో 4 తెగలున్నాయి. వీరికి 4 వేల ఇళ్లు, విద్య, ఉపాధి సౌకర్యాలు లభిస్తాయి. విదేశీయులు మనపైన దాడులు చేస్తున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో గిరిజనులు ఉన్నారు. అక్కడ మతతత్వం కారణంగా అక్కడి గిరిజనులు హక్కులు కోల్పోయారు. వారు ఇబ్బంది పడుతున్నారు. మోదీ కశ్మీర్‌లో 370 అధికరణం తీసేయడం ద్వారా అక్కడి గిరిజనులకు హక్కులు కల్పించారు. మతమౌఢ్యం ద్వారా, మనల్ని మతం మార్చడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను దూరం చేసే శక్తులన గిరిజనులు అడ్డుకోవాలి. ఆంధ్ర వనవాసి కళ్యాణ్ సహకారంతో ప్రతి గ్రామంలో జనజాతీయ గౌరవ దివస్ నిర్వహిద్దాం. ప్రతి తాండాలో గౌరవ దివస్‌ను చేసుకుందామని చెప్పారు.

అంతకు ముందు చరణ్ మాఝీ, ఇతర నేతలు చింతలవీధి గ్రామంలో బిర్సాముండా విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సభా ప్రాంగణం వద్ద ప్రదర్శించిన జీసీసీ, వందన్ వికాస్ స్టాల్స్ ను సందర్శించారు. గిరిజనులతో కలిసి గిరిజన నృత్యం వేశారు.

కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పొంగి రాజారావు, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, వనవాసి కల్యాణ్ ఆశ్రమం అధ్యక్షులు మఠం సన్యాసినాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షులు, సర్పంచ్ శాంతకుమారి, ఎస్టీ కమిషన్ చైర్మన్ సోలాబుజ్జి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ★





# మన్ను నుంచి మిన్ను దాక...

'కృషి ఉంటే మనుషులు రుషులవుతారు...'అన్నట్టు... ప్రాథమిక పాఠశాల గడప తొక్కని వ్యక్తి విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. తాపీ కార్మికుడు భాషా (సాహిత్య) శిల్పిగా ఎదిగాడు. జానపదానే తన పథంగా మార్చుకొన్నాడు.'ఆశువుగా పాడిన పాటలను' ఈసడించిన వారితోనే మెప్పులందుకున్నారు. గొర్రెల కాపరి తన కవితా పటిమతో విశ్వవిద్యాలయాల గౌరవ డాక్టరేట్ అందుకున్న అరుదైన ఘట్టం. బాల్యం నుంచి దైవభక్తిపరుడు. కవిగా ఎదిగిన తరువాత తన రచనలను బాసర జ్ఞానసరస్వతి అమ్మవారి పాదాల వద్ద ఉంచిన తరువాతే అచ్చువేయించేవారు. అనంతరం కాలంలో రాష్ట్ర గీతమైన 'జయ జయహే తెలంగాణ'ను ఆ చదువుల తల్లికే అంకితమిచ్చారు.

ఆదిలో అంతగా అక్షర జ్ఞానం లేకపోయినా పల్లె వాతావరణంలో, జానపద కళారూపాలతో మమేకమై అపార లోకజ్ఞానాన్ని ఆర్జించారు అందెశ్రీ. మట్టి (ప్రకృతి) మనిషి, మానవత్వం ఆయన కవితా వస్తువులు. ఆయన రచనల్లో పల్లెతనం, అందులోనూ కులవృత్తులు ప్రధానాంశాలు. అంశం ఏదైనా ఏ పాటకు ఆ పాటే ప్రత్యేకం. వాటిలో తెలంగాణ జీవన విధానం, సంస్కృతి,యాస స్పష్టంగా కనిపిస్తాయి. సాధారణ పదాల్లో అపాధారణ భావాలు, జీవన తత్వాలను లోతుగా అవిష్కరించే శైలి ఆయన సొంతం. పల్లెజీవితం,అందులోని కష్టసుఖాలు, ప్రేమాభిమానాలు, శ్రమ, పండుగలు, సంస్కృతి ఆయనకు తొలిగురువులు. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా ఎలాంటి సాహిత్య నేపథ్యం లేకపోయినా, ఆసక్తి, స్వయంకృషితో ఎదిగారు.

తెలంగాణ ప్రాంతంలో ప్రజాకవులుగా మన్ననలు అందుకుంటున్న వారిలో అందెశ్రీ మాత్రమే ఎటువంటి ప్రాథమిక విద్యార్హత లేకుండానే కవిగా ప్రసిద్ధులయ్యారు. రాష్ట్ర గీతాన్ని సృజించారు. ఎలాంటి సాహిత్య ప్రవేశం లేకుండానే భాషపై పట్టు సాధించారు. ప్రకృతి ప్రేమికుడు. పల్లెలంటే ప్రాణం. ప్రకృతి ఒడిలో ఆశువుగా పాటలు అల్లేవారు. ప్రకృతి, మానవ సంబంధాలపై రాసిన గీతాలు ప్రజా హృదయాలకు హత్తుకున్నాయి.

బడికిపోయి పలకాబలపం పట్టకనే 'జయ జయహే తెలంగాణ...' అంటూ రాష్ట్ర గీతానికి ఊపిరిలూదారు. అక్షరాలు రాని దశ నుంచి రాష్ట్ర గీతావిష్కరణ దాకా స్వయం ప్రతిభ ఎదిగారు. బడికి వెళ్లి చదివితేనే భాష వస్తుందనుకోవడం పొరపాటని, అయితే విద్యావంతుల సాంగత్యం లేకుండా మాత్రం భాష పట్టుపడదని అభిప్రాయపడేవారు. అలాంటి వారితో సంచరించడం వల్లే తనకు ఈ మాత్రం అబ్బిందని చెప్పుకొనేవారు. తనను ఆదరించిన వారందరకీ కృతజ్ఞతగా ఉంటూ, అనేక వేదికలపై గుర్తు చేసుకొనేవారు. వారంతా తన జీవిత మార్గ దర్శకులని, తాను వారు మలచిన 'బొమ్మ'ను అని ఉద్వేగంగా చెప్పేవారు. చిన్నతనంలో తనతో పని చేయించుకొన్న జిక్కిరెడ్డి మల్లారెడ్డిని గురువుగా చెప్పుకొనేవారు. ఆయన చెప్పిన రామాయణ, మహాభారతం వంటివి తన జీవితాన్ని నడిపాయని, ఎప్పుడో విన్నవి భవిష్యత్‌లో ఇంతగా అవసరానికి వస్తాయని ఊహించలేదని ఒక ముఖాముఖిలో చెప్పారు. భవన నిర్మాణ కార్మికుడిగా నిజామాబాద్‌లో వెళ్లినప్పుడు ఆయన పాటలు విన్న శృంగేరి పీఠానికి చెందిన స్వామి శంకర్ మహరాజ్ చేరదీసి, ఆదరించారు. తన జీవితంలో అదే కీలకమలుపు అని అందెశ్రీ పేర్కొనేవారు. ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడంలో ఏ ఇతర 'అంశాలు' పరిగణన లోకి రావని రుజువైన క్షణం. శంకర్ స్వామి



ఆయనకు ఉపనయనం చేసి, వేదాలు, ఉపనిషత్తుల సారాన్ని తెలియ చెప్పారు. ఆయన చలువ, ఆశీస్సులతో అందె ఎల్లయ్య 'అందెశ్రీ'గా మారారు. పీడిత జన చైతన్యానికి అక్షరాన్ని ఆయుధంగా చేసుకోవాలని శంకరస్వామి ఉపదేశించారు.

భవన నిర్మాణ కార్మికుడిగానే హైదరాబాద్ చేరిన తరువాత ప్రఖ్యాత జానపద పరిశోధకుడు ఆచార్య బిరుదురాజు రామరాజుతో సాన్నిహిత్యం ఏర్పడింది. ఆయన వద్ద దాదాపు ఇరవయ్యేళ్లు శిష్యరికం చేశారు. అలా ఆచార్యులు 'నాన్న', వారి అర్ధాంగి సూర్య దేవమ్మ 'అమ్మ' అయ్యారు. ఆమెను ఉద్దేశించి రాసిన 'సూడ సక్కని నా తల్లి సుక్కల్లో జాబిల్లి' గీతం అనంతరం కాలంలో వెండితెరను అలరించింది. బస్సులో పరిచయమై తన కవితాధోరణికి అబ్బురపడిన అభినందించిన పెద్దాయనకు అల్లుడయ్యారు.

అయితే అలాంటి ఆత్మీయతానుబంధాలు లోపిస్తున్న వర్తమానంలో 'మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు/మచ్చుకైన లేడు చూడు మానవత్వం ఉన్నవాడు...' అని ఆవేదన చెందారు.

*'నిలువెత్తు స్వార్థము నీడలా వెంటుంటే*
*చెడిపోక ఏమవుతడమ్మా*
*ఆత్మీయ బంధాలు స్నేహ సంబంధాల*
*దిగజారుతున్నడోయమ్మా*
*అవినీతి పెనుఆశ అంధకారములోన*
*చిక్కికొని నరుడు శిథిలమవుతున్నాడు'* మానవ మనస్తత్వాన్ని, కనుమరుగవుతున్న మానవతా విలువలను కళ్లకు కట్టారు. ఆ లక్షణాలు ఉన్నాయను కొని భావించుకొనే ప్రతి ఒక్కరు అంతరాత్మతను ప్రశ్నించుకొనేలా చేసిన గీతం.

మానవీయ జీవన విలువలు పరిమళించాలని తపించారు. మానవత్వం పరిఢవిల్లి, పరస్పరం ప్రేమించుకోవాలని ఆకాంక్షించారు. అలాంటివారు 'నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు/యాడనున్నడో గానీ కంటికీ కనరాడు' అని అన్వేషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో వ్యక్తిత్వ వికాస కోణంలో ఇది పాఠ్యాంశం కావడం దీని విశిష్టతకు మ(మె)చ్చు తునక.

అందెశ్రీ సాహితీ సృజనకు గుర్తింపుగా కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. వంశీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి దాశరథి సాహితీ పురస్కారం (2015), జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయపురస్కారం (2022), దాశరథి కృష్ణమాచార్య సాహితీ (2024) పురస్కారం, లోక్‌నాయక్ (విశాఖ) పురస్కారం ...ఇలా ఎన్నెన్నో ఆయన వరించాయి. తమ సాహిత్యం ద్వారా రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించినందుకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం(జూన్ 2, 2025) సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.కోటితో సత్కరించారు. ఈ గీతం గొంతుకెక్కిన రెండు దశాబ్దాలకు రాష్ట్ర గీతంగా గౌరవం దక్కించు కొంది. కామారెడ్డిలో సెప్టెంబర్ 30, 2002న ధూంధాం వేదికపై ఉన్నప్పుడు ఈ గీత రచనా లోచనకు బీజం పడిందని, ఆ మరుసటి సంవత్సరం మార్చి 2న తెలంగాణ రచయిత వేదిక వార్షికోత్సవంలో తన నోట వెలువడిందని తరచూ చెబు తుండేవారు. ఈ గీతం ప్రత్యేక రా) ఉద్యమానికి ఊపిరిలూదిందనే పలువురు అభిమానులు మాట. అయితే "నేను తెలంగాణ ఉద్యమానికి ఆద్యుడిని కాను. నాదే కీలక పాత్ర అని చెప్పను. రాష్ట్రావతరణ ఏ ఒక్కరి కృషో కాదు. అలా 'సొంతం' చేసుకోవాలను కోవడం విజ్ఞత కాదు. పసికూన మొదలు ముసలి వరకు ప్రజలంతా ఒక్కటైతేనే వచ్చింది నా తెలంగాణ' అని ఒక ముఖాముఖిలో నిర్మొహమాటంగా చెప్పారు'

పాలేరుగా కటిక పేదరికం అనుభవించి, భవన నిర్మాణ కార్మికుడిగా అరకొర ఆదాయంతో నెట్టు కొచ్చిన ఆయన పాటే ప్రాణంగా, పదమే ప్రపంచంగా సాగారు. జానపద సాహిత్యాభిలాష తపనతో ప్రజాకవిగా, లోకకవిగా ఎదిగారు. ఒక సినిమాకు (గంగ)మాటలు, ఇరవై సినిమాల దాకా పాటలు అందించారు. 'పాటకు ఎంత వరకు న్యాయం చేయ గలను. ప్రజలు నా పాటన ఎంత ఆదరిస్తారు? అన్నదే ముఖ్యం తప్ప, ఇతరత్రా ఆశలు లేవు. నా కవిత్వం ప్రపంచాన్ని మారుస్తుందని ఎన్నడూ అనుకో లేదు. ఆత్మసంతృప్తి కోసం కవిత్వాన్ని నమ్ముకున్నానే కాని అమ్ముకోలేదు' అని నిక్కచ్చిగా చెప్పేవారు.



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్

**ఐసీసీ మహిళా వన్డే ప్రపంచకప్ విజేతగా నిలవాలన్న భారత నాలుగు దశాబ్దాల లక్ష్యాన్ని నెరవేర్చడంలో ఆంధ్ర స్పిన్నర్ శ్రీచరణి ప్రధానపాత్ర వహించింది. కేవలం 21 సంవత్సరాల ప్రాయంలోనే ప్రపంచకప్ బంగారు పతకాన్ని సాధించి తెలుగు రాష్ట్రాలకే గర్వకారణంగా నిలిచింది.**



# భారత క్రికెట్ రాణి... శ్రీచరణి!



భారత మహిళా క్రికెట్‌కు తెలుగు రాష్ట్రాలకు అనినాభావ సంబంధమే ఉంది. భారత మహిళా క్రికెట్ అభివృద్ధిలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు ప్రముఖులు నిర్వహించిన పాత్ర అంతాఇంతా కాదు. మాజీ కెప్టెన్లు పూర్ణిమారావ్, మిథాలీరాజ్‌లతో పాటు లక్ష్మి, రజనీ వేణుగోపాల్, కల్పన లాంటి ఎందరో గొప్ప క్రికెటర్లను భారత క్రికెట్‌కు అందించిన ఘనత మన తెలుగు రాష్ట్రాలకు ఉంది. ఆ పరంపరలో భాగంగా పలువురు తెలుగు రాష్ట్రాల క్రికెటర్లు ప్రస్తుత భారతజట్టుకు సేవలు అందిస్తున్నారు.

**శ్రీచరణి, అరుంధతి... ఇద్దరూ ఇద్దరే!**

ఇటీవలే ముంబై వేదికగా ముగిసిన ఐసీసీ మహిళా వన్డే ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారతజట్టులోని మొత్తం 16 మంది సభ్యుల్లో ఇద్దరు తెలుగు రాష్ట్రాలకు చెందిన బౌలర్లు ఉండటం విశేషం. తెలంగాణాకు చెందిన అరుంధతీ రెడ్డి ఫాస్ట్ బౌలర్ గాను, ఆంధ్రప్రదేశ్‌లోని కడపకు చెందిన శ్రీచరణి రెడ్డి ఎడమచేతి వాటం స్పిన్నర్‌గా పాల్గొన్నారు. అయితే.. పేసర్ అరుంధతికి పరిమిత అవకాశాలు మాత్రమే లభిస్తే... శ్రీచరణి మాత్రం మొత్తం తొమ్మిదికి తొమ్మిదిమ్యాచ్‌ల్లోనూ భారత కీలక బౌలర్‌గా, మ్యాచ్ విన్నర్‌గా నిలిచింది.

కీలక సెమీఫైనల్లో ఏడుసార్లు ప్రపంచ చాంపియన్ ఆస్ట్రేలియాతో జరిగిన చావోబతుకో సమరంలో 21 ఏళ్ల శ్రీచరణి అంచనాలకు మించి రాణించింది. దూకుడుమీదున్న కంగారూజట్టు భారీస్కోరు సాధించకుండా కట్టడి చేయడం ద్వారా భారత విజయానికి మార్గం సుగమం చేసింది.

**కడప నుంచి ప్రపంచస్థాయికి....**

కడప జిల్లాలోని ఓ గ్రామం నుంచి భారత మహిళా క్రికెట్లోకి దూసుకొచ్చిన శ్రీచరణి కేవలం ఏడాదికాలంలోనే నిలకడగా రాణించడం ద్వారా జాతీయజట్టులో చోటు సంపాదించడమేకాదు.. వన్డే ప్రపంచకప్‌లో భారత 'తురుపుముక్కగా' మారింది. వైవిధ్య భరితమైన బౌలింగ్ తో ప్రత్యర్థిజట్ల బ్యాటర్లకు పగ్గాలు వేస్తూ.. కీలక సమయాలలో వికెట్లు పడగొడుతూ అత్యంత విజయవంతమైన ఎడమచేతి వాటం స్పిన్ బౌలర్‌గా నిలిచింది.

ప్రపంచకప్‌లో అత్యుత్తమంగా రాణించిన మొదటి నలుగురు బౌలర్లలో శ్రీచరణి నాలుగో స్థానంలో నిలిచింది. లీగ్ దశ నుంచి నాకౌట్ టైటిల్ సమరం వరకూ ఆడిన మొత్తం 9 మ్యాచ్ ల్లో శ్రీచరణి 14 వికెట్లు సాధించింది. 4.96 సగటుతో భారత కీలకబౌలర్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకొంది. దిగ్గజ ఆస్ట్రేలియాతో విశాఖ వేదికగా జరిగిన లీగ్ దశ పోరులో శ్రీచరణి తన కోటా 10 ఓవర్లలో 41 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది.

మూడోతరగతి చదువుతున్న సమయంలోనే ప్లాస్టిక్ బ్యాట్‌తో క్రికెట్ ఓనమాలు దిద్దుకొన్న శ్రీచరణి తన మేనమామ కిశోర్, వ్యాయామ అధ్యాపకుడు నరేశ్‌ల ప్రేరణతో నాణ్యమైన క్రికెటర్‌గా ఎదిగింది. వాస్తవానికి ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఓ రన్నర్‌గా ఎదగాల్సిన శ్రీచరణి క్రికెట్ వైపు మొగ్గు చూపాల్సి వచ్చింది. ఫాస్ట్ బౌలింగ్‌తో తన సాధన మొదలు పెట్టిన శ్రీచరణి శిక్షకుల సూచనతో ఎడమచేతి వాటం స్పిన్నర్‌గా అవతారమెత్తింది. ఐపీఎల్‌లో ఢిల్లీజట్టులో చోటు దక్కడంతోనే శ్రీచరణి దశ, దిశ ఒక్కసారిగా మారిపోయాయి.

శ్రీచరణిలోని ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు ముందుగా భారత మహిళా టీ-20జట్టులో చోటు కల్పించారు. ఇంగ్లండ్‌తో జరిగిన తన అరంగేట్రం సిరీస్ లోనే 10 వికెట్లు పడగొట్టడంతో పాటు....' ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ 'అవార్డుకు ఎంపిక కావడం ద్వారా సత్తా చాటుకొంది. ఆ తర్వాత భారత వన్డేజట్టులో సైతం చోటు సంపాదించింది.

ప్రతిభకు అదృష్టం తోడైతే అద్భుతాలు చేయ వచ్చుననటానికి గత ఏడాదిగా శ్రీచరణి సాధించిన విజయాలే నిదర్శనం. కొందరు జీవితమంతా శ్రమించినా సాధించలేని ఘనతను ఈమె కేవలం వన్డే ప్రపంచకప్ బంగారు పతకంతో సొంతం చేసుకోగలిగింది.

ప్రపంచకప్‌లో ఆడిన తొమ్మిది మ్యాచ్‌లకు మ్యాచ్‌కు 6 లక్షల చొప్పున 54 లక్షల మ్యాచ్ ఫీజుతో పాటు.. విజేత జట్టుకు బీసీసీఐ ఇచ్చిన రూ. 51 కోట్లు నజరానాలో తన వంతుగా మరో కోటిన్నర రూపాయలు అందుకోనుంది. అంతేకాదు.. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సైతం భారీ ప్రోత్సాహక బహుమతులతో శ్రీచరణిని ఉక్కిరిబిక్కిరి చేసింది. రూ. 2.50 కోట్లు, కడపలో 1000 గజాల ఇంటిస్థలం, గ్రూప్-1 ఉద్యోగాలను ఇచ్చి శ్రీచరణిని సత్కరించింది. గతంలో ఏ ఆంధ్ర క్రికెటర్ సాధించలేని విజయాలు, రికార్డులు, ఘనతలు సాధించిన శ్రీచరణి రానున్న దశాబ్దకాలం పాటు నిలకడగా రాణిస్తూ భారతజట్టుకు సేవలు అందించాలని కోరుకొందాం.!



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

కథ

"మీ పిల్లలు వ్యసనపరులు. మీ చేయి దాటి పోయారు. మొక్కై వంగనిది మానై వంగుతుందా? అది మీ దురదృష్టం" అక్కడితో ఊరుకోలేదు మిత్రుడు రమణ, కొన సాగించాడు.

"అందుకే మీరు అద్భుతమైన చిత్రకారులైనప్పటికీ రాణించలేక పోయారు. ఎప్పుడైతే వాళ్లు అలా తయారయ్యారో మీరు మానసికంగా బలహీను లైపోయారు. మీలోని కళ దెబ్బతింది" జేబురు మాలుతో ముఖం తుడుచుకుంటూ రమణ అన్నాడు. శంకరం దగ్గర నిర్మొహమాటంగా మాట్లాడే చనువు అతనికి ఉంది.

'అవును...నిజమే... నాది దురదృష్టమే' అనుకున్నాడు శంకరం. ఎన్నందాల ప్రయత్నించినా పిల్లల నడత తీరు మార్చలేకపోయాడు. బెంగతో నిద్రలేమి రాత్రులెన్నో గడిపారు శంకరం దంపతులు.

శంకరానికి ఇద్దరు కొడుకులు. పుత్రోత్సాహం లేదు. ఇద్దరూ సమాజానికి బరువే. పెద్దోడు రాజు దొంగతనాలకి అలవాటు పడ్డాడు. అవసరం లేకపోయినా చిత్రంగా దొంగతనం చేస్తుంటాడు. అన్నీ చిన్నవే. అవకాశం దొరికినపుడు కళ్లబడిన వస్తువును దక్కించుకోకపోతే వాడి మనసు ఊరుకోదు. ఇలాంటి వాళ్లకు అదొక రోగమని తెలీదు. మానసిక వైద్యం చేయించుకుంటే బావుండునేమో..!. తలవంపులు తెచ్చాడు.

ఊళ్లో జరిగిన ఒక పెద్ద దొంగతనం వాడి మీద మోపారు. చెట్టుకు కట్టారు. కొట్టారు, తిట్టారు. శంకరం తల ఎత్తుకోలేకపోయాడు. ఆ తర్వాత రాజు అదృశ్యమయ్యాడు. ఎక్కడకు వెళ్లాడో తెలీదు. గాలించినా దొరకలేదు. దంపతులు కుంగిపోయారు.

ఇక రెండోవాడు రాముడు. పక్కా తాగుబోత య్యాడు. పనీపాటూ లేదు. జులాయిగా తిరుగుతాడు. ఏ పనీ శ్రద్ధగా చేయడు. రోజూ గొడవలే. ఏ సమస్య తీసుకొస్తాడోనని నిత్యం శంకరం భయపడుతూ ఉంటాడు. స్థిమితం లేకుండా చేస్తున్నాడు.

రాముడు ప్రతిరోజు చేపల వేలం దగ్గరకు గోదావరి ఒడ్డుకు వెళతాడు. అక్కడ నాగమణి ఉంటుంది. నల్లగా నిగనిగలాడుతూ ఉంటుంది. పెద్ద కళ్లు మెరుస్తుంటాయి. తెల్లని పలువరుస. నవ్వు తుంటాయి. మంచి మాటకారి. హుషారుగా ఉంటుంది. ధైర్యంగా హెచ్చు ధరకు చేపల్ని పాడు తుంది. లాభానికి అమ్మేస్తుంది కూడా.

నాగమణి దగ్గర సందువ, కొయ్యంగ, కానాకంతలు, పాలెపు సొర, మాగ, విలస, రొయ్యలు అమ్మ కానికి ఉంటాయి. సీరమేను, పులసల సీజన్లో ఫోన్ల ద్వారా కొంతమందికి సమాచారం అందించి భలే వ్యాపారం చేస్తుంటుంది. అందరితో చనువుగా మాటలతో ఒప్పించి వరసలతో పిలుస్తూ చేపల్ని అమ్ముతుంది. బాగానే సంపాదిస్తుంది. చేపలమ్మే మిగిలిన ఆడవాళ్లు నాగమణితో పోటీ పడలేరు. ఆమె పట్ల అసూయ పడతారు. నిల్వ చేపల్ని అంట గడుతుందని ప్రచారం చేస్తారు. ఆమె వ్యాపారాన్ని దెబ్బ తీయాలని చూస్తారు. లెక్కచేయదు.

"ఈవేళ నీ దగ్గర పండుగప్ప లేదేంటి, నాగూ?" రాముడు అడిగాడు సిగరెట్టు అంటించుకుని పొగ వదులుతూ. నాగమణి జవాబు చెప్పలేదు. రాముడితో మాటలు అనవసరం. భరించడం కష్టం. చనువు ఇవ్వదు. ముక్తసరిగా మాట్లాడుతుంది. పైగా సొంత పెళ్లాన్ని పిలిచినట్టు 'నాగూ' అనడం అసలు నచ్చదు. పిలవొద్దని చెప్పినా వినడు. అందుకే ముఖం ముడుచుకుని గోదావరి కేసి చూస్తూ మౌనంగా ఉండి పోయింది. గోదావరి కలకనీరుతో వేగంగా పరుగెడుతూ ప్రవాహపు ఒయ్యారం ఒలకబోస్తోంది.

పాట జరిగే చోటుకు కింద పల్లంలో గోదారి పోటు సమయంలో అడుగు లోతులో నీరు పారుతుంటుంది. అందులోంచి టపటపా అడుగులేసు కుంటూ వేలం జరిగే చోటుకు రాముడు వెళ్లాడు.

మధ్యలో చేపల్ని గుట్టగా పోసి హెచ్చు మొత్తం



నుండి ధర తగ్గించుకుంటూ వేలం మొదలెడతారు. ఎవరైతే గిట్టుబాటు ధర దగ్గర చేయి చాచో, గట్టిగా కేకపెట్టి అరిచో సొంతం చేసుకుంటారు. మత్స్యకార వర్గానికి చెందిన సభ్యత్వం గలవారికే పాటలో పాల్గొనే హక్కుంటుంది. ఆవేళ పెద్దగా చేపలు రాలేదు. అడపాదడపా వచ్చే చేపల్ని పాట పెడుతుంటారు. నాగమణి పాట దగ్గర్నుంచి అమ్మకం చోటుకు వచ్చేసింది.

సరిగ్గా అప్పుడే పండుగప్పను పాటలో పెట్టారు. ఒకామె దక్కించుకుంది. ఓ ఏభై అదనంగా ఇచ్చి రాముడు కొనుక్కున్నాడు. నోటి లోంచి గేలం తీగ వేలాడుతోంది. చేప బతికే ఉంది. గింజుకుంటోంది. ప్రాణంతో కదులుతున్న చేపను దభీమని నాగమణి ముందు పడేశాడు. పండుగప్ప కిందకీ పైకీ ఎగురుతోంది. దాంతో పాటే రాముడు గెంతు లేస్తున్నాడు. పక్కన రేవులో ఏదో విగ్రహం నిమజ్జనం చేయడానికి డప్పులు మోగిస్తున్నారు. డప్పుల మోత లయగా రాముడికి తోడైంది. హుషారుగా అడుగులేస్తున్నాడు.

"పండుగప్పమ్మా... పండుగప్ప... నాలుక చవులూరుతుందే... అప్పో... కూర దాకలో పండుగప్ప ముక్కలే అప్పా... నోరూరుతుందే'... అప్పా... రంజుగా రుచిగా ఉంటాదే అప్పా" అంటూ సన్నగా పాట అందుకున్నాడు. కాసేపటికి ఆయాసంతో పాట ఆపేసాడు. గట్టెక్కి పొదలమాటుకు వెళ్లాడు. జేబులోంచి నిబ్బు మూతతీసి గడగడ తాగేశాడు.

గుండ్రంగా తిరుగుతున్నాడు రాముడు. కాలు మెలితిరిగి నేలపై దబ్బుమని పడిపోయాడు. చేతులు ఆనించుకుని నెమ్మదిగా లేచాడు. బట్టలకు మట్టి అంటుకుంది. నాగమణి తల తిప్పుకుంది. వాడిని చూసి జాలి పడేవారే లేరు.

"పండుగప్పను చూశారా? నన్న మూతుల నా పండుగప్ప కనపడిందా? వెండి జిలుగుల నా రుచుల బంగారాన్ని మీరెవ్వరైనా చూశారా?" అంటూ చేపలు అమ్ముకుంటున్న ఆడవాళ్లను అడిగాడు.

"మా వద్ద లేదు... మా చెంత లేదు... మాకు తెలీదు. మేమెరుగం మేమెరుగం" ఒకే మాటగా చెప్పారు. కొంతమంది చేతితో సైగ చేశారు లేదని చెప్పడానికి. ఎవరి దగ్గర సమాధానం లేదు. పడుతూ లేస్తూ అర్థంకాని మాటలేవో మాట్లాడుతూ మరల నాగమణి దగ్గరకొచ్చాడు. బేలగా ఏడిచాడు. జుట్టు



# పండు చేప

## దాట్ల దేవదానం రాజు

పెదాల్ని భుజంతో తుడుచుకుంటూ తిరిగొచ్చాడు రాముడు. నాగమణి బేరం చూసుకుంటోంది. పండుగప్ప లేదు. ఏమైంది? ఎవరికీ అప్పగించలేదు.

ఆకాశంలో మేఘాలు కమ్ముకుంటున్నాయి. విసురుగా గాలి వీస్తోంది. ఒక్కసారిగా టెంటు పడిపోయింది. చేపల వేలం ఆగిపోయింది. ఎవరి మాటలు వారివే. గోలగా ఉంది. కాసేపటికి రాటను నిలబెట్టి తాడు కట్టి టెంటును మళ్లీ యథాప్రకారంగా బిగించారు.

"ఏదీ... నా చేప? మోజుపడి కొనుక్కున్నానే. పండుగప్ప తిని చాన్నాళ్లయ్యిందే. చేప ఇచ్చెయ్యవే" అడిగాడు జీర గొంతుతో. నాగమణి వినపడనట్లుగా ఉండిపోయింది. రాముడికి కోపం వచ్చింది. దొంగ నా కొడుకు ఎవరో... బూతులు లంఘించుకున్నాడు. నాగమణి దగ్గరకు వచ్చి చాచి లెంపకాయ కొడుతున్నట్టుగా నటించాడు. బొంగురు గొంతుతో ఏడుపు మొదలెట్టాడు. చేతులతో గుండెలు బాదుకున్నాడు.

"పోరా...తాగుబోతు నాయాలా...నా యాపారం తగలెయ్యకు... దూరంగా పో... సచ్చినోడా... అడ్డు లెగు" విడిన జుట్టు ముడేసుకుంటూ నాగమణి ఈసడించుకుంది. తూలిపోతూ తనలో తాను మాట్లాడుకుంటూ తిట్టుకుంటూ అటూ ఇటూ పీక్కున్నాడు.

"గురువా... మనసున్న మారాజుల్లారా... దయచూపండి, నాయనలారా...పండుగప్ప ఏమిటో నాకు తెలుసు. దాని నడక తెలుసు. నడత తెలుసు. పొగరు తెలుసు. దాని రాజసం తెలుసు. పల్లోళ్ల ధర్మాల మావ పండుగప్ప గురించి కతలు కతలుగా చెప్పాడు. పండుగప్ప గుడ్లు పెట్టడానికి మరుగు కోసం నీటి లోపలకంటా పోతుందట. అక్కడైతే క్షేమం కదా! పిల్లల రక్షణ ముఖ్యం దానికి. అలా అనుకుంటామా...తన పిల్లల్ని తనే తినేయగలదు. ఇప్పుడు గోదారిలోకి దూకేసిందా?" అంటూ పండుగప్ప గురించి ఆరా మొదలెట్టాడు. తాగుడు మాటలు ముద్దగా వస్తున్నాయి. వాడి ధోరణిలో వాడు మాట్లాడేస్తున్నాడు. పట్టించుకునేవారు లేరు.

"అన్ని చేపల చరిత్ర తెలుసు. పండుగప్పకు బతికున్న మేత కావాలి. చచ్చిందాన్ని ఆకలిగా ఉన్నా ముట్టుకోదు. జీవించి ఉన్న వాటినే తింటుందంటే చేపల్లో రారాజు కదా. అడివిలో పులి లాంటిది అన్నమాట. అందుకే బతికున్న చిన్ని చేపల్ని చిన్ని కన్నుల వలలతో పట్టి వేటకెళ్లేపుడు జాగ్రత్తగా తీసుకెళతారు. పండుగప్పను గేలంకు ఎర తగిలించి పడతారు. నీటి బయటకు తెచ్చిన వెంటనే పులసలా

పండుగప్ప ఊపిరి ఆగిపోదు. కొట్టుకుంటూ ఉంటుంది. మటన్ షాపువాడు మేక తలను సాక్ష్యంగా పెట్టినట్టు నోటిలో గేలం వైరుతో పాటు అమ్మకానికి పెడతారు. వేటాడి పడవలో ఎత్తువలలో దాచేస్తారు. చేతితో పట్టుకుంటే 'కోర'తో గుచ్చేస్తుంది. పండుగప్పకు వనామి రొయ్యలిష్టం. వాటిని ఎరగా గేలానికి తగిలిత్తారు" అక్కడున్న వారందరికీ తెలుసున్న సంగతులే ఇవి. పండుగప్ప జీవన చిత్రాన్ని చెప్పుకు పోతున్నాడు రాముడు.

సరిగ్గా అదే సమయానికి ధర్మాల మావ వచ్చాడు. ఇందాకట్నుంచీ దూరంగా ఉండి రాముడి మాటలు వింటున్నాడు. రాముడ్ని కట్టడి చేయగలిగేవాడు అతనొక్కడే. అతని మాటల్ని చక్కగా చేతుల్ని కట్టుకుని వింటాడు.

"అన్నీ బాగానే చెప్పావు గానీ ఒరేయ్... రాముడూ ...పండుగప్ప నీకులా ఒకడి మీద ఆధార పడి బతకదురా. దాని జాతి లక్షణం అది. అదీ గాక పండుగప్ప నిశ్శబ్దాన్ని పాటిస్తుందిరా. లొడలొడ శబ్దాల్ని ఇష్టపడదురా. హాయిగా నీటిలో స్వేచ్ఛగా తిరుగుతుంటాయి. అదేమీ చెడు చేయదు. మనమే దాని పంచకు చేరి పట్టుకుంటాం. రుచిగా ఉంటుం దేమో మప్పిదంగా తింటాం. ఆకాశంలో ఒకే వరుసలో ఎగిరే పిట్టల్లా నీటిలో ఆ చేపలు గిరికీలు కొట్టుకుంటూ ఈదుతుంటాయి. నీకు మల్లే గోల చేయవు. ఎదవ సొద ఆపు...బతికితే పండుగప్పలా బతకాలి. ముందు అది తెలుసుకో" అనడంతో రాముడు కిమ్మనకుండా ఉండిపోయాడు.

పొద్దుపోయేదాక రాముడు తాగుతూనే ఉన్నాడు. గోదారి గట్టంటా తూలుకుంటూ నడిచాడు. ఏటిగట్టు మీద వెలగచెట్టు మీద వాలిన పిట్టల్ని రాయి విసిరి కొట్టాడు. పిట్టలు ఎగిరాయి. వెలక్కాయ నేల రాలింది. తీసుకున్నాడు. మైలురాయి మీద పెట్టి చితక్కొట్టాడు. చిన్న ముక్కను నోటిలో పెట్టుకుని

**ఒరేయ్... రాముడూ ...పండుగప్ప నీకులా ఒకడి మీద ఆధార పడి బతకదురా. దాని జాతి లక్షణం అది. అదీ గాక పండుగప్ప నిశ్శబ్దాన్ని పాటిస్తుందిరా. లొడలొడ శబ్దాల్ని ఇష్టపడదురా. హాయిగా నీటిలో స్వేచ్ఛగా తిరుగుతుంటాయి. అదేమీ చెడు చేయదు. మనమే దాని పంచకు చేరి పట్టుకుంటాం. రుచిగా ఉంటుం దేమో మప్పిదంగా తింటాం. ఆకాశంలో ఒకే వరుసలో ఎగిరే పిట్టల్లా నీటిలో ఆ చేపలు గిరికీలు కొట్టు కుంటూ ఈదుతుం టాయి. నీకు మల్లే గోల చేయవు. ఎదవ సొద ఆపు...బతికితే పండుగప్పలా బతకాలి.**

తిన్నాడు. వగరుగా ఉంది. అయినా బావుంది.

రాముడి బుర్రలో పండుగప్ప ఆలోచనలే. ఎవరు తీశారు? నాగమణి తీసిందా? 'నన్నేడిపించాలని తనే తీసుంటుందేమో' అనుకున్నాడు. నాగమణి పేరు మనసులో రావడంతో ఇక నిలబడలేక పోయాడు. నాగమణి ఇంటికేసి నడక ప్రారంభించాడు.

ఏటిగట్టు దిగువన నాగమణి ఇల్లుంది. సిమ్మెంటు గోడలే గానీ తాటాకు అల్లికల ఇల్లు. ఇంటి ముంగిట అరుగును చక్కగా పేడతో మెత్తి ముగ్గులేసి ఉంది.

గుమ్మంలో నాగమణి మొగుడు నరసింహం నిలబడి ఉన్నాడు.

"మీ ఇంటిలో ఈవేళ ఏం కూర వండారు? బ్రదరూ..." సూటిగా అడిగాడు రాముడు.

"పండుగప్ప... చేపలకూర.ఏం? ఎందుకు అడుగుతున్నావు?" జవాబు విన్న వెంటనే రాముడికి విపరీతమైన కోపం వచ్చేసింది. కళ్లు ఎర్రబడ్డాయి. తీక్షణంగా చూశాడు. గోడ ఆసరాతో నిలబడ్డాడు.




ఒంట్లోని రక్తం సలసల కాగింది.

"ముందు నీ పెళ్లాన్ని పిలు, బ్రదరూ" గుమ్మం దాటి లోపలికి అడుగు పెట్టడానికి ప్రయత్నించాడు.

బాగా తాగాడని అతని వాలకం చూడగానే అర్థమైంది నరసింహానికి. అడ్డగించాడు. రాముడు తోసుకుని ముందుకు వెళ్లడానికి ప్రయత్నించాడు. సాగలేదు. గెంటడంతో వెనక్కి పడిపోయాడు.

నాగమణి వచ్చింది చీరకొంగుతో ముఖం తుడుచుకుంటూ. ఆమెని చూసి నెమ్మదిగా రాముడు పైకి లేచాడు. చేతులు జోడించాడు. వంకరగా నవ్వాడు. పెదాలు చప్పరించాడు. జుట్టు నుదుటి మీంచి వెనక్కి లాక్కున్నాడు. అడుగు ముందుకేసాడు.

"అమ్మా... మహాతల్లీ... నాగమణీ... చేపల పాట దగ్గర నేను కొనుక్కున్న పండుగప్పను నువ్వే తీసావు కదూ. చెప్పు... పర్వాలేదు... చెప్పు... పుస్తెలమ్మైనా పులస తినాలన్నారు గానీ పండుగప్పను కాదు కదా. తాత ఇచ్చిన ఉంగరం దొరికింది. అమ్మి పండుగప్ప కొనుక్కున్నాను. పర్వాలేదు... ఏం అనుకోను... నువ్వు తింటే ఆనందమే నాకు. నువ్వే వండుకుని తిన్నావ్ అంతే కదా. ఒక్క ముక్క పెట్టు తినేసి పోతాను" నరసింహం ముందుకు వచ్చాడు.

"ఏంట్రా... లోపలికి వచ్చావ్. మీ అన్నదమ్ముల్ని కన్న మీ బాబు పెంపకాన్ని అనాలి. ఆయనెంత నెమ్మదో... మంచివారో మీరెలా దాపరించార్రా ఆయనకు... బయటకు నడు... తాగుబోతు ఎదవా" అన్నాడు. మాటామాటా పెరిగింది. తిట్టుకున్నారు. ఒకళ్లనొకళ్లు తోసుకున్నారు. విసురుగా రాముడి చెంప మీద గట్టిగా కొట్టాడు. దిమ్మ తిరిగింది. గోడకు గుద్దుకున్నాడు. కింద పడిపోయాడు. పక్కనే ఉన్న రుబ్బురోలు అంచుకు తల తగిలింది. ఫట్‌మని శబ్దం. చొక్కా పట్టుకుని గుమ్మం దగ్గరకు లాక్కొచ్చాడు నరసింహం. స్పృహ తప్పినట్టుగా వాలిపోయాడు. తీరా చూస్తే రాముడిలో కదలిక లేదు. శంకరం జుట్టు, గెడ్డం పెంచుకున్నాడు. ఆకట్టుకునే రూపు కడకు బికారిని తలపిస్తోంది.

జిహ్వా చాపల్యం కొడుకు ప్రాణాల మీదకు తెచ్చింది.

శంకరం ఏ చిత్రం గీయాలన్నా వంకరటింకరగా మరొక రూపంలోకి మారిపోతోంది. రాయి లోంచి అనవసర పదార్థాల్ని తీసేసి విగ్రహాన్ని వెలికి తీస్తాడు శిల్పి. కుంచె పట్టుకుని ఊహ లోంచి చేతివేళ్ల కదలికతో చిత్రం గీస్తాడు చిత్రకారుడు. కళ అందరికీ సొంతం కాదు.

శంకరం మనసు లగ్నం కావడం లేదు. అతని కళాదృష్టి వెలవెలబోతోంది. మెదడు, చేతివేళ్లకు మధ్య సమన్వయం కుదరడం లేదు.

"సమూహంలో జీవిస్తున్నప్పుడు అందరి హక్కుల్ని గౌరవించాలి. భంగం కలిగించకూడదు" రమణ అన్న మాటలు చెవుల్లో మారుమోగుతున్నాయి. ★

సి ని మా



మలయాళ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ 'మహానటి' సినిమాతో తెలుగువారి ముందుకొచ్చాడు. ఆ తర్వాత తెలుగులోనే సీతారామం, లక్కీభాస్కర్' సినిమాలలో నటించి హ్యాట్రిక్ సాధించాడు. అలానే తాజాగా 'లోక' అనే సినిమాను నిర్మించి, తెలుగులోనూ 'కొత్త లోకం'గా దానిని అనువదించి, చక్కని విజయాన్ని అందుకున్నాడు. దుల్కర్ సల్మాన్ నటించి, నిర్మించిన తమిళ చిత్రం 'కాంత' నవంబర్ 14న జనం ముందుకు వచ్చింది. విశేషం ఏమంటే... 'కాంత' సినిమాలో రానా దగ్గుబాటి ఓ కీలక పాత్రను పోషించడంతో పాటు దీనికి నిర్మాణ భాగస్వామిగానూ వ్యవహరించాడు. ఇద్దరు అనుభవజ్ఞులైన నటులు దుల్కర్, రానా నటించి, నిర్మించిన 'కాంత' మాత్రం కాంతివిహీనంగా ఉండటం శోచనీయం.

# కాంతి విహీనంగా 'కాంత'

'కాంత' సినిమా ప్లానింగ్ జరిగి చాలా కాలమే అయ్యింది. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు ఇదే మొదటి సినిమా. కానీ దీనికంటే ముందు ఆమె నటించిన రెండు సినిమాలు ఇప్పటికే విడుదలైపోయాయి. అయితే 'కాంత'ను 1950 నాటి సినీ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారని తెలియగానే... ఇది సినిమా రంగంలోని ఎవరి బయోపిక్ అయి ఉంటుందనే చర్చ మొదలైంది. ఈ సినిమా టీజర్ విడుదలైన తర్వాత ఓ హత్య నేరంపై జైలు కెళ్లి వచ్చిన ప్రముఖ కథానాయకుడు ఎం.కె. త్యాగరాజ భాగవతార్ కథనే 'కాంత'గా తీస్తున్నారనే ప్రచారం జరిగింది. దాంతో ఆయన వారసులు ఈ సినిమా విడుదలను ఆపు చేయాలంటూ కోర్టు కెక్కారు. ఆ కేసు ఒక కొల్లిక్కి రాకముందే 'కాంత' విడుదలై పోయింది. అయితే సినిమా ప్రచారంలో మేకర్స్ చెప్పినట్టుగా ఇది త్యాగరాజ భాగవతార్ కథ అయితే కాదు. తమిళ సినిమా రంగంలో జరిగిన కొన్ని సంఘటనలను ఆధారం చేసుకుని దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ 'కాంత' కథను తయారు చేశాడు.

ఇంతకూ కథేమిటంటే... ప్రముఖ దర్శకుడు అయ్య (సముతిరకని) అనాథ అయిన టి.కె. మహదేవన్ (దుల్కర్ సల్మాన్)ను చేరదీసి, స్టార్ హీరోగా తీర్చి దిద్దుతాడు. విజయపథంలో సాగుతూ ఉన్న మహదేవన్... తన గురువు పంజరం నుంచి బయటకు ఎగిరిపోతాడు. అయితే తన తల్లి శాంత బయోపిక్ తీయాలనుకున్న అయ్య... మహదేవన్‌తో ఆ సినిమాను మొదలు పెడతాడు. కానీ ఇద్దరి ఇగో క్లాషెస్ కారణంగా సినిమా మధ్యలో ఆగిపోతుంది. 'శాంత' సినిమాను మొదలెట్టిన మోడ్రన్ స్టూడియోస్ అధినేత చనిపోవడంతో అతని కొడుకు కొన్నేళ్ల తర్వాత ఆ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తాడు. అయ్య, మహదేవన్ మధ్య రాజీ కుదర్చుతాడు. అయితే ఈ సినిమాకు తానే దర్శకత్వం వహిస్తానని, తన ఇష్టప్రకారమే షూటింగ్ జరగాలని, క్లైమాక్స్ కూడా తన ఇమేజ్‌కు తగ్గట్టుగా మార్చుతానని ముందే మహదేవన్ చెప్పేస్తాడు. తప్పని పరిస్థితుల్లో అయ్య అందుకు అంగీకరిస్తాడు. కానీ అయ్య తీర్చిదిద్దిన నటి కుమారి (భాగ్యశ్రీ బోర్సే) మాత్రం మహదేవన్ మాట వినకుండా మొండికేస్తూ ఉంటుంది. ఆమెను అతను ప్రేమగా తన వైపు తిప్పుకుంటాడు. ఆ క్రమంలో వీరిద్దరూ ప్రేమలో పడతారు. నిజానికి మహదేవన్‌కు అప్పటికే పెళ్లై ఉంటుంది. సినిమా షూటింగ్ చివరి రోజున ఊహించని విధంగా కుమారి హత్యకు గురౌతుంది. ఆమె మరణానికి కారకులెవరు? ఈ మర్డర్‌ను ఇన్వెస్టిగేషన్ చేయడానికి వచ్చిన ఫీనిక్స్ (రానా దగ్గుబాటి) హంతకులను పట్టుకోగలిగాడా? లేదా? అన్నది మిగతా కథ.

సినిమా నేపథ్యంలో మొదలైన 'కాంత' మర్డర్ మిస్టరీగా మలుపు తీసుకోవడం ఆసక్తికరమైనదే అయినా... దానిని డీల్ చేసిన విధంగా ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టేదిగా మారిపోయింది. దాదాపు 75 సంవత్సరాల నాటి సినిమా వాతావరణాన్ని పునః సృష్టించడంలో దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ సక్సెస్ అయ్యాడు. ఆర్టిస్టుల నుండి చక్కని నటనను రాబట్టుకున్నాడు. ముఖ్యంగా ఇగోయిస్టిక్ హీరోగా దుల్కర్ సల్మాన్, అతని మెంటర్‌గా సముతిరకని చక్కగా నటించారు. ఈ ఇద్దరు ఉద్దండ నటులతో సరి సమానంగా కొత్త అమ్మాయి భాగ్యశ్రీ బోర్సే చక్కగా అభినయించింది. ప్రథమార్ధం అంతా సాఫీగానే సాగిపోయింది. కాకపోతే...కథలోని కొన్ని సన్నివేశాలు, చిత్రీకరణ 'మహానటి' సినిమాలను తలపించే విధంగా ఉన్నాయి. ద్వితీయార్ధం నుంచి సినిమా ఊహించని మలుపులు తిరిగి ప్రేక్షకుల సహనాన్ని పరీక్షించింది. అప్పటి వరకూ సినిమా షూటింగ్ జరిగిన ఫ్లోర్ ఒక్కసారిగా పోలీస్ ఇన్వెస్టిగేషన్ హాల్‌గా మారిపోవడం మింగుపడ లేనిదిగా మారిపోయింది. దానికి తోడు రానా ఓవర్ యాక్షన్ చికాకును తెప్పించేలా ఉంది. ఇంటరాగేషన్ పేరుతో ఒకరి తర్వాత ఒకరిని ప్రశ్నించడం, వారు చెప్పే సమాధానాలతో ఒక్కో సమయంలో ఒక్కో నిర్ణయానికి రావడం... ఇదంతా టైమ్ పాస్ వ్యవహారంగా మారిపోయింది. చివరలో అసలైన హంత కుడిని కూడా వదిలేయడం ప్రేక్షకులకు అహాన్ని దెబ్బతీయడమే అయ్యింది. దాంతో నటీనటుల అద్భుతమైన నటన మొత్తం తుడిచి పెట్టుకుపోయింది. దుల్కర్, రానా వంటి సీనియర్స్ కూడా స్క్రీన్‌ప్లే విషయంలో ఎందుకు దృష్టి పెట్టలేదా? అనిపిస్తుంది. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను రవీంద్ర విజయ్, నెళల్ గళ్ రవి, భగవతి పెరుమాళ్, గాయత్రి శంకర్, వయాపురి, 'ఆడు కాలం' నవీన్ తదితరులు పోషించారు. భారీ అంచనాలతో వచ్చిన 'కాంత' తెలుగువారిని ఏ మాత్రం సంతృప్తి పర్చలేక పోయింది. తమిళ ప్రేక్షకులు సైతం ద్వితీయార్ధంలోని టార్చర్‌ను తట్టుకోలేక చేతులెత్తేసినట్టు సమాచారం!

– **అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

# అత్యంత వైభవోపేతంగా సాగర హారతి





**చీరాల:** నవంబర్ 17న కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా హిందూ చైతన్య వేదిక బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా, చీరాల మండలం, వాడరేవు (సముద్ర తీర ప్రాంతం)లో మహిళాల భాగస్వామ్యంతో లక్ష దీపాలతో సాగరునికి సామూహిక సాగరహారతి కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ స్వయంసేవకులతోపాటు వివిధ క్షేత్రాల సభ్యులు, అశేష భక్త జనం పాల్గొన్నారు.

# వనవాసులు, నగరవాసులు వేరు కాదు



**భాగ్యనగర్ :** వనవాసులు, నగరవాసులు వేరుకాదని ప్రముఖ పాత్రికేయులు, సామాజిక విశ్లేషకులు రాకా సుధాకర్ అన్నారు. నవంబర్ 16న భాగ్యనగర్‌లోని ఏబీవీపి కార్యాలయంలో వనవాసీ కల్యాణ పరిషత్, తెలంగాణ ప్రాంతం ఆధ్వర్యంలో జరిగిన జనజాతీ గౌరవ దివస్ కార్యక్రమంలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఆంగ్లేయులు దురదృష్టవశాత్తు వనవాసులు, నగరవాసులు వేర్వేరు అన్న భావనను రేకెత్తించారని ఆరోపించారు. ప్రతి హిందువు జీవితంలో బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాస ఆశ్రమాలని నాలుగు ఆశ్రమాలుంటాయని తెలిపారు. మనందరమూ జీవితంలో అన్నీ అనుభవించిన తర్వాత వెళ్లాల్సింది వనాలకేనని అన్నారు. ఇదే మన శాస్త్రాలు చెబుతున్నాయని, దీనిని మనం మరిచిపోయామని గుర్తు చేశారు. ప్రస్తుతం బిర్సాముండా 150వ జయంతి జరుగుతోందని, ప్రజలందర్నీ కదిలించి, దేశ స్వాతంత్రం కోసం పనిచేసేట్లు చేసిన వందేమాతరానికి కూడా 150సంవత్సరాలు అని గుర్తు చేశారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ సీహెచ్ వేంకటరమణారెడ్డి మాట్లాడుతూ ముస్లింలు, ఆంగ్లేయులు వచ్చి దేశాన్ని ధ్వంసం చేశారని, అయినా వనవాసులకు ఎలాంటి కల్మషం అంటలేదన్నారు. బిర్సాముండా జీవితం చాలా గొప్పదని, 25 సంవత్సరాల్లోనే గొప్ప పోరాటం చేశారన్నారు. అఖిల భారత ఉపాధ్యక్షుడు హెచ్‌కే నాగు మాట్లాడుతూ గిరిజన నాయకులు తొలి స్వాతంత్ర్య సమరయోధులని అన్నారు. వారు తమ తమ తెగలను రక్షించుకునే క్రమంలో దేశం కోసం పోరాడారు అని తెలిపారు. బిర్సా ముండా అంటే నాయకత్వము- రక్షణ అని, సార్థక నామధేయుడు బిర్సా ముండా అని తెలిపారు. వనవాసీ కల్యాణ ఆశ్రమం తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యుడు నాగేశ్వరరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





# ఝాన్సీలక్ష్మి జీవితం స్ఫూర్తిదాయకం

**సికింద్రాబాద్ :** భారతదేశంలో స్త్రీ ఎప్పటికి అబల కాదు. ఆమె శక్తి స్వరూపిణి అని, ఈ విషయం మనకు తరతరాలుగా తెలుస్తూనే ఉందని, అందుకే ఈరోజు మనము మణికర్ణిక జయంతి నిర్వహించుకుంటున్నామని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ శిల్ప అన్నారు. నవంబర్ 16న రాష్ట్ర సేవికాసమితి తరుణీ విభాగ్, అపరాజిత సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో మణికర్ణిక ఝాన్సీలక్ష్మీబాయి జయంతి మల్కాజ్‌గిరి-ఆనందబాగ్‌లోని అష్టభుజాదేవి ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శిల్ప ప్రసంగిస్తూ జయంతి ఉత్సవం జరుపుకోవడం అంటే మనం మరణించిన తరువాత కూడా జీవించడం. జీవితం అంటే ఈ విధంగా జీవించాలని, దీనికి మహారాణి లక్ష్మీ బాయి జీవితం మనకి గొప్ప ఉదాహరణ అని అన్నారు.

జయంతి వేడుకల్లో భాగంగా 15రోజులపాటు దండయుద్ధ అభ్యాసంచేసిన మల్కాజిగిరి, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న బాలికలు, తరుణులు ప్రదర్శన జరిపారు. ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణతో పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. తెలంగాణ ప్రాంత సహకార్యవాహిక భాస్కర లక్ష్మి, అపరాజిత సేవాసమితి కార్యదర్శి డాక్టర్ కాంచనమాల, తెలంగాణ ప్రాంత వ్యవస్థాప్రముఖ్ అనంతలక్ష్మి, మొత్తంగా 320 మంది స్త్రీ, పురుషులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి





**భీమవరం:** సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని శివకేశవ పీఠం (తాడేపల్లి) సంస్థాపకులు మాతా శివానంద సరస్వతి అన్నారు. నవంబర్ 16న ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భీమవరంలోని వేగిరాజు రామకృష్ణం రాజు తోటలో కార్తిక మాసం సందర్భంగా జరిగిన వనవిహార్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగించారు.

ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రాంత ప్రచారక్ విజయాదిత్య ప్రసంగిస్తూ హిందూ సమాజం, ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సవాళ్లను వివరిస్తూ, సమాజం ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ,, సంఘ స్వయంసేవకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్రీడాకారుల సమావేశం

**సికింద్రాబాద్ :** క్రీడారంగంలో ఆర్ఎస్ఎస్ చేస్తున్న ప్రోత్సాహక కృషి వల్ల యువత తమ ప్రతిభను అభివృద్ధి చేసుకుంటున్నారని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ అన్నారు. నవంబర్ 10న సంఘశతాబ్ది సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విశేష జనజాగరణ అభియాన్‌లో భాగంగా సికింద్రాబాద్‌లోని తాజ్‌త్రై స్టార్ హోటల్ జరిగిన జాతీయ,రాష్ట్ర క్రీడాకారుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తన క్రీడా జీవితంలో కష్టపడి సాధించిన విజయాల వెనుక విశేషాలు సభికులతో పంచుకున్నారు. ముఖ్యవక్త అఖిల భారత పర్యావరణ సహ సంయోజక్ రాకేష్ జైన్ మాట్లాడుతూ సంఘ ప్రారంభానికి దారి తీసిన పరిస్థితుల గురించి వివరించారు. గత శతాబ్దం పాటు సంస్థ ప్రయాణం, దేశ నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ ప్రేరణతో నడుస్తున్న వివిధ సంస్థల గురించి తెలియజేశారు. 2025 విజయ దశమి నుండి ప్రారంభమైన శతాబ్ది కార్యక్రమాల సరళి వివరించారు. వీటిలో ఇంటింటిని కలిసే కార్యక్రమం, దేశవ్యాప్తంగా 80,000కు పైగా స్థలాలలో హిందూ సమ్మేళనాలు జరుగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, సంపర్క ప్రముఖ్ గుర్రం సంజీవరెడ్డితోపాటు క్రీడా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు, కోచ్‌లు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సేవలందిస్తున్న 65 మంది పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ పోస్ట్‌మన్‌కు సన్మానం

**కరీంనగర్ :** నవంబర్ 16న కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ ఖండ, చిగురు మామిడి మండల కేంద్రానికి చెందిన పోస్ట్‌మన్ రవికి జాగృతి మిత్ర బృందం సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాప్రముఖ్ మొగిలి సంపత్, ఖండ కార్యవాహ ఆవులకుమార్, జిల్లా ప్రచార టోలిసభ్యులు పైడిపెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# బాల జాగృతి

## భక్తాగ్రేసరులు



## ఏక్‌నాథ్

ప్రగాఢమైన భక్తికి, ఆదర్శగృహస్థ జీవితానికి ఉత్తమ ఉదాహరణ ఏక్‌నాథ్ అని చెబుతారు. శ్రీకృష్ణుడు ఆరాధ్యదైవం కాగా, గురువు (జనార్దన్ పంత్) ఆజ్ఞ శిరోధార్యం. గురు సందదర్శనను సాక్షాత్తు దైవ సాక్షాత్కారంగా భావించేవాడు. ఒక లెక్కలో తేడా రావడంతో గురువుమాట మేరకు రాత్రంతా కష్టించి వేకువజామున ఆ పొరపాటును కనిపెట్టి గురువుకు విన్నవించాడు. ‘లెక్కల్లో ఒక తప్పు కనిపెట్టినందుకే ఇంత సంబరమైతే, దేవుడిని తెలుసుకుంటే ఇంకెంత ఆనందమో కదా?’ అన్న గురువు మాటలు ఆయనపై ప్రభావం చూపాయి. అప్పటి నుంచి అత్యధిక సమయం ధ్యానంలో, ఆత్మ విశ్లేషణలో గడిపేవాడు. ఫకీర్ రూపంలో దత్తదర్శనమై, ఆయన ఆజ్ఞపై భాగవతాన్ని మరాఠీలో, విఠలుడి కోరిక మేరకు ‘భావార్థ రామాయణం’ రాశారని ప్రతీతి. కోపం ఎరుగని ఏక్‌నాథ్, తనను అవమానించదలచిన వారి పట్ల కూడా సానుకూలంగానే వ్యవహరిస్తూ, వారు తమ తప్పు(లు)తెలుసుకొని మన్నింపు కోరేలా వ్యవహరించేవారు. కన్నవారిని సేవిస్తూ, అతిథి మర్యాదలు, కథాకాలక్షేపాలతో జీవితాన్ని పండిచుకొన్న భక్తుడు ఏక్‌నాథ్.

## కథ | గోవిందుడి తెలివి



ఒక రోజున గోవిందుకి వాళ్లనాన్న ఒక చిన్న వెండి పెట్టెను ఇచ్చి “గోవిందా! ఈ పెట్టెను తీసుకొనివెళ్లి పక్క ఊరిలోనున్న మీ మామయ్యకు ఇచ్చి తిరిగి త్వరగా వచ్చేయ్! నీవు పెందరాళే బయలుదేరివెళ్తే మళ్లీ పొద్దు పోయేలోపు ఇంటికి రావచ్చు!” అని చెప్పాడు.

గోవిందు వెంటనే బయలుదేరి 2 గంటల్లో వాళ్ల మామయ్య గారింటికి చేరుకొన్నాడు. వాళ్ల మామయ్యకు ఆ పెట్టెను ఇచ్చాడు. వాళ్ల అత్తయ్య గోవిందుకు పిండివంటలతో చక్కటి భోజనం పెట్టింది.

కొంతసేపైన తర్వాత వాళ్ల మామయ్య వచ్చి “నేను పెట్టెలోని వస్తువుల్ని తీసుకున్నాను. ఇంక నువ్వు ఈ పెట్టెను తిరిగి తీసుకొని వెళ్లవచ్చు.” అని చెప్పాడు.

మళ్లీ ఆయనే “బాబూ! గోవిందు జాగ్రత్తగా వెళ్లు. దారిలో టక్కరిదొంగలుంటారు.” అని చెప్పి సాగనంపాడు.

కొంతదూరం వెళ్లిన తర్వాత ఎవరో దొంగ తన వెనకే వస్తున్నట్లు గోవిందుకు అనుమానం వచ్చింది. ఏం చేయాలో తోచక పరుగులంకించుకొన్నాడు. ఆ దొంగ కూడా పరుగెత్తడం మొదలుపెట్టాడు. దార్లో ఒక నుయ్యి కన్పించింది. కొంచెం నీళ్లు త్రాగి వెళ్దామని నూతి దగ్గరకు వెళ్లాడు. దొంగ అంతకంతకూ దగ్గరగా వస్తున్నాడు. వెంటనే గోవిందుకు మెరుపులాంటి ఆలోచన ఒకటి తట్టింది.

## పద్యం

మృగ మదంబు చూడ మీద నల్లగనుండు
పరిఢవిల్లు దాని పరిమళంబు
గురువులైన వారి గుణము లీలాగురా
విశ్వదాభిరామ వినురవేమ.

**భావం :** కస్తూరి చూడటానికి నల్లగా ఉన్నప్పటికీ, దాని సువాసన అంతటా వ్యాపిస్తుంది. ఆ రీతిగనే మంచివారి గుణములు పైకి గొప్పగా కనిపించక పోయినా అంతటా వ్యాపిస్తాయి.

## శ్లోకం

మిత్రద్రోహీ కృతఘ్నస్య
స్త్రీఘ్నస్య పిశునస్య చ
చతుర్ణామపి చైతేషాం
నిష్కృతిః నైవ విశ్రుతా

**భావం :** మిత్రద్రోహికి, చేసిన మేలు మరచిన వారికి, మహిళా హంతకులకు, చాడీలు చెప్పేవారి పాపాలకు పరిహారం లేదు.

## జత పర చండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| జాతీయ పక్షి | హాకీ |
| జాతీయ పుష్పం | నెమలి |
| జాతీయ క్రీడ | పులి |
| జాతీయ ఫలం | కమలం |
| జాతీయ జంతువు | మామిడి |

జవాబులు : జాతీయ ‘పక్షి–నెమలి’ జాతీయ ‘పుష్పం–కమలం’ జాతీయ ‘క్రీడ–హాకీ’ జాతీయ ‘ఫలం–మామిడి’ జాతీయ ‘జంతువు–పులి’.

## శాస్త్రవేత్తలు

### సంజయ రాజారాం



**ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త. ప్రపంచ వ్యాప్తంగా గోధుమ దిగుబడులు పెరిగేలా విశేష కృషి చేశారు. రాజారాం రూపొందించిన 480 రకాల గోధుమ వంగడాలు ఆరు ఖండాలు, 51 దేశాల్లో, 5.8 కోట్ల హెక్టార్లలో సాగవుతున్నాయి. ఇందుకు గానూ ఆయనకు ప్రతిష్ఠాత్మక "ప్రపంచ ఆహార బహుమతి" అవార్డు లభించింది. ఈయన కృషి వల్ల ప్రపంచ గోధుమ దిగుబడులు గత నాలుగు దశాబ్దాల్లో ఏటా 1.3 శాతం పెరిగాయని అవార్డు కమిటీ పేర్కొంది.**

## జనరల్ నాలెడ్జ్

1. కౌలాలంపూర్ ఏ దేశ రాజధాని?
2. కెమెరాను ఏ సంవత్సరంలో కనుగొన్నారు?
3. ఒక బేస్‌బాల్ జట్టులో ఎంత మంది ఆటగాళ్లు ఉంటారు?

సమాధానాలు : 1. మలేషియా, 2. 1816, 3. 9 మంది.



పెద్దగా అరుస్తూ "అమ్మోయ్! బాబోయ్! నేనిప్పుడు ఏం చేసేదిరా దేవుడోయ్!" అని కేకలు వేయడం మొదలెట్టాడు.

అప్పుడా దొంగ దగ్గరగా వచ్చి "ఏం బాబూ! ఎందుకేడుస్తున్నావు?" అన్నాడు.

వెంటనే గోవిందు "నేను నీళ్లు తోడుతుంటే నా చేతి గొలుసు, ఉంగరం, వాచీ నూతిలో పడిపోయాయి. అవి లేకుండా ఇంటికి ఎట్లా వెళ్లాలి?" అన్నాడు.

"వెండిపెట్టె కంటే అవే మేలు. బంగారు గొలుసు, ఉంగరం, వాచీ.. వాటిని అమ్ముకొంటే బోలెడంత డబ్బువస్తుంది" అని అనుకొన్నాడు దొంగ.

"బాబూ! నువ్వు ఇక్కడే ఉండు. నేను నీ వస్తువులను పైకితెస్తాను" అని వెంటనే దొంగ నూతిలోనికి దూకాడు.

"నా ఆలోచన ఫలించింది! ఇప్పుడు నేను వెండి పెట్టెతో క్షేమంగా ఇంటికి పోవచ్చు" అనుకొని పరుగెత్తుకొంటూ ఇల్లు చేరాడు గోవిందు. ★

## మెదడుకు మేత

**మేకల్ని తోలేసి తడికలకి పాలు పిండుతారు.. ఏమిటది?**

జవాబు : తేనె పట్టు

## మంచిమాట

**అర్థరహితమైన మాటలకన్నా, అర్థవంతమైన నిశ్శబ్దం గొప్పది!**




# వారఫలాలు

24-30 నవంబర్, 2025



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

నిరుద్యోగులు అవకాశాలు పెరుగుతాయి. కొన్ని ఆసక్తికర విషయాలు తెలుస్తాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు విస్తరణ కార్యక్రమాలు చేపడతారు. ఉద్యోగులకు పనిభారం కొంత తగ్గవచ్చు. రాజకీయవేత్తలకు కొత్త ఆశలు చిగురిస్తాయి. క్రీడాకారులు, పరిశోధకులకు అనుకోని ఆహ్వానాలు రాగలవు. 24,25 తేదీల్లో కుటుంబంలో తగాదాలు. మానసిక ఆందోళన. ఖర్చులు. గణేశ్ స్తోత్రాలు పఠించండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. వ్యాపారులు మరింత లాభపడతారు. భాగస్వాములతో సఖ్యత. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు చేపడతారు. పారిశ్రామికవేత్తల కృషి ఫలిస్తుంది. పరిశోధకులు, కళాకారులు కొత్త ఆశలతో ముందుకు సాగుతారు. 25,26 తేదీలలో కష్టానికి ఫలితం కనిపించదు. సోదరులతో విభేదాలు. ఖర్చులు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

గృహనిర్మాణ యత్నాలు ముమ్మరం. దేవాలయాలు, ఆశ్రమాలు సందర్శిస్తారు. విద్యార్థులకు అనుకున్న అవకాశాలు లభిస్తాయి. వ్యాపారులకు గందరగోళం తొలగి లాభాలు దక్కుతాయి. ఉద్యోగులు విధుల్లో ప్రతిబంధకాలు అధిగమిస్తారు. కళాకారులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. రచయితలు, క్రీడాకారులకు శుభవార్తలు. 26,27 తేదీల్లో కుటుంబసభ్యులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. విష్ణుధ్యానం చేయండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

సమాజంలో విశేష కీర్తి పొందుతారు. ఆశించినంత ఆదాయం. స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారులకు పెట్టుబడుల్లో ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులకు కొన్ని మార్పులు జరుగుతాయి. రాజకీయవేత్తలకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. కళాకారులు, రచయితలు విజయాలు సాధిస్తారు. 29,30 తేదీల్లో విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోండి. ఆదిత్య హృదయం పఠించండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

రాబడి అనూహ్యంగా పెరిగి అవసరాలు తీరతాయి. చిన్ననాటి స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారులకు తగినంత లాభాలు. ఉద్యోగులకు విశేష ఆదరణ లభిస్తుంది. పారిశ్రామికవేత్తలు ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుకుంటారు. రచయితలు, క్రీడాకారుల అంచనాలు ఫలిస్తాయి. 28,29 తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో తగాదాలు. శ్రీరామరక్షాస్తోత్రాలు పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

వివాహ, ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులు ఆశించిన లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు సమస్యల నుంచి విముక్తి. రాజకీయవేత్తలకు నూతన నోత్సాహం. రచయితలు, క్రీడాకారులకు అరుదైన పిలుపు రావచ్చు. 25,26 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. స్నేహితులతో వివాదాలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

బంధువులు మీ అభిప్రాయాలపై సంతృప్తి వ్యక్తం చేస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. దేవాలయాలు సందర్శిస్తారు. కొన్ని కార్యక్రమాలు సమయానికి పూర్తి. ఉద్యోగులు విధుల్లో అవాంతరాలు అధిగమిస్తారు. రాజకీయవేత్తలకు శ్రమ ఫలిస్తుంది. రచయితలు, క్రీడాకారులకు నూతన నోత్సాహం. 27,28 తేదీల్లో బంధువిరోధాలు. అనుకోని ఖర్చులు. లక్ష్మీస్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆస్తుల విషయంలో వివాదాలు తీరతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు లాభనష్టాలు సమానంగా భరించాల్సిన సమయం. ఉద్యోగులు మరిన్ని బాధ్యతల ఉక్కిరిబిక్కిరి కాగలరు. రాజకీయ వేత్తలకు గందరగోళం. కళాకారులు, క్రీడాకారుల కృషి ఫలించదు. 26,27 తేదీలలో శుభ వర్తమానాలు. ధనలబ్ధి. పరిచయాలు పెరుగుతాయి. సుబ్రహ్మణ్య స్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కష్టసాధ్యమైన కార్యక్రమాలను సైతం అవలీలగా పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు. రాబడి అనూహ్యంగా పెరుగుతుంది. విద్యార్థుల యత్నాలలో అనుకూలత. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రాజకీయవేత్తలు అనుకున్నది సాధిస్తారు. కళా కారులు, పరిశోధకుల కృషి కొంత ఫలిస్తుంది. 29,30 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ఆరోగ్య సమస్యలు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

అనుకున్న లక్ష్యాలను సాధిస్తారు. కుటుంబంలో మీపై విశేష ఆదరణ కనబడుతుంది. భూవివాదాలు కొలిక్కి వచ్చి ఊపిరిపీల్చుకుంటారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగులకు విధుల్లో మరింత సానుకూలత. కళాకారులు కొత్త అవకాశాలు దక్కించుకుంటారు. రచయితలు, క్రీడాకారులకు ఊహించని పిలుపు రావచ్చు. 28,29 తేదీల్లో స్నేహితుల నుంచి ఒత్తిడులు. ఖర్చులు అధికంగా ఉంటాయి. దుర్గాస్తోత్రాలు పఠించండి.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

సమాజంలో విశేష గౌరవం లభిస్తుంది. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగులకు ఊహించని మార్పులు సంతోషం కలిగిస్తాయి. పారిశ్రామికవేత్తలకు విదేశీ పర్యటనలు ఉండవచ్చు. కళాకారులు, క్రీడాకారులకు విజయాలు. 26,27తేదీల్లో కుటుంబంలో సమస్యలు. అనారోగ్యం. రాఘవేంద్రస్తోత్రాలు పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

చిన్ననాటి స్నేహితులతో కష్టసుఖాలు విచారిస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారులకు క్రమేపీ లాభాలు అందుతాయి. ఉద్యోగాలలో ఎదురయ్యే ఇబ్బందులు అధిగమించి దూసుకు వెళతారు. రాజకీయవేత్తలకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. కళాకారులు, రచయితలు అనుకున్నది సాధిస్తారు. 28,29 తేదీలలో బంధువర్గంతో తగాదాలు. మానసిక అశాంతి. నవగ్రహ స్తోత్రాలు పఠించండి.

# పదరసం-539

## ఆధారాలు

**అడ్డం**

1. పార్వతి (2)
2. సుంకం, పన్ను (2)
3. శివుడి ఆయుధం (3)
5. కుండ, ఒక రాశి (2)
6. చిత్రకారుడు, దర్శకుడు (2)
7. చూచు, ప్రసవించు (2)
9. వివాహిత గౌరవ వాచకం (3)
11. తెలంగాణలో సరస్వతీ క్షేత్రం (3)
12. అడవి, మరుభూమి (2)
13. దేవుడు, దేవత (2)
15. భార్య, పతివ్రత (2)
16. శత్రువులు (4)
19. ఒడ్డు, సమీపం (2)
20. బేసికి వ్యతిరేకం (2)
21. కానుక, బహుమానం (4)
23. దాహం (3)
24. వేడి, తాపం (2)
25. బతికుంటే ఈ ఆకు తినొచ్చట (3)
27. కాలం... అటు నుంచి (2)
29. నిలువు 22లో పాఠశాల (2)
31. తిరుమలేశుని ప్రసాదం (2)
32. సుభద్రా తనయుడు ముద్దుగా (2)
33. ప్రవర్తన (4)
34. కారాగారం (4)

**నిలువు**

1. తెలంగాణ రాష్ట్ర గీత కర్త (3)
2. మంగళం (2)
3. అగర్తల రాజధానిగా గల రాష్ట్రం (3)
4. రావణ రాజ్యం (2)
5. కర్ణుడి తల్లి (2)
6. ఒట్టు, శపథం (2)
8. భస్మం, బూడిద (2)
10. కలహభోజనుడి వీణ (3)
11. కిరాయి, అద్దె (3)
12. రక్షకుడు (3)
14. నమస్కారాలు (4)
15. తోడపుట్టినది (4)
17. ఖండం, ముక్క (3)
18. ముసలితనం (2)
20. సర్వం, అన్నీ (3)
22. ఆదాయం (3)
26. అలనాటి నాటక సంస్థ (3)
28. ఆదిశంకరుల జన్మస్థలి (3)
29. పోతనామాత్యుడి ఇంటిపేరు (3)
30. చివరి, ముగింపు (2)
32. కెరటం (2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | ■ | 2 | | ■ | 3 | | 4 | ■ |
| | ■ | 5 | | ■ | 6 | | ■ | 7 | 8 |
| 9 | 10 | | ■ | 11 | | | ■ | ■ | |
| ■ | | ■ | 12 | | ■ | ■ | 13 | 14 | ■ |
| 15 | | ■ | 16 | | 17 | 18 | ■ | 19 | |
| | ■ | 20 | | ■ | 21 | | 22 | | ■ |
| 23 | | | ■ | 24 | | ■ | 25 | | 26 |
| | ■ | 27 | 28 | ■ | ■ | 29 | | ■ | |
| ■ | 30 | ■ | 31 | | ■ | | ■ | 32 | |
| 33 | | | | ■ | 34 | | | | ■ |

## పదరసం - 538 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 తు | ల | ■ | 2 పా | 3 న | కం | ■ | 4 కై | లా | 5 సం |
| ల | ■ | 6 కా | ■ | ది | ■ | 7 నా | వ | ■ | ట |
| 8 సి | 9 రి | మా | 10 ను | ■ | 11 మాం | గ | ల్యం | ■ | రా |
| ■ | వా | ■ | 12 దు | 13 ర్గం | ■ | మా | ■ | 14 కీ | లు |
| 15 రో | జు | ■ | 16 రు | మా | ■ | 17 త | 18 గ | డు | ■ |
| క | ■ | 19 కై | ■ | ■ | 20 ప | ■ | గ | ■ | 21 పె |
| 22 లి | 23 ఆ | క | ■ | 24 ప | ర | 25 మా | నం | 26 ద | య్యా |
| ■ | లా | ■ | 27 తో | ■ | 28 కా | యం | ■ | ర్బా | ■ |
| 29 అ | ప | 30 జ | యం | ■ | మ | ■ | 31 పొ | రు | 32 గు |
| 33 జ | న | త | ■ | 34 వా | ణి | ■ | గ | ■ | డి |


RSS@
100
హిందు సంఘటన కోసం ఆవిర్భవించిన
ఆర్ఎస్ఎస్ వందో సంవత్సరంలోకి
అడుగిడుతున్న సందర్భంగా
స్వయంసేవకులకు
సంఘ శతాబ్ది శుభాకాంక్షలు
రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి జీవనాడి.
ప్రజలచే ప్రజల కొరకు రాజ్యాంగం,
రాజ్యాంగం మనందరిని ఏకం చేస్తుంది.
భారత రాజ్యాంగ దినోత్సవ
శుభాకాంక్షలతో...
(నవంబర్ 26)
Rajashekhar Reddy Jejala
Office at Plot No. 5, Road No. 2/1, Suryodaya Colony, Lb Nagar, Hyderabad-68


భారత రాజ్యాంగం మన బాధ్యతలను
ప్రజాస్వామ్య దార్శనికతను గుర్తు చేస్తుంది.
రాజ్యాంగం కేవలం ఒక పత్రం కాదు
ఎంతో ఆదరించే విలువలకు సజీవ నిదర్శనం
భారత రాజ్యాంగ
దినోత్సవ
శుభాకాంక్షలతో...
(నవంబర్ 26)
RSS@
100
హిందూ సంఘటన నిర్మాణమే ధ్యేయంగా
గత 100 సంవత్సరాలుగా నిరంతరం
కృషిచేస్తు నలుదిశల వ్యాప్తి చేస్తున్న స్వయంసేవకులకు
సంఘ శతాబ్ది శుభాకాంక్షలు.
Chendi Mahender Reddy
Advocate, BJP senior leader,
Shadnagar RR Dist.


భారత్‌ను విశ్వగురువుగా
ప్రతిష్ఠించాలన్న
మహదాకాంక్షతో
100 వసంతాలు
పూర్తి చేసుకుంటున్న
ఆర్.ఎస్.ఎస్.కు
RSS@
100
సంఘ శతాబ్ది శుభాకాంక్షలు.
భారతీయులమైన మనము దేశ పౌరులందరికి
రక్షణగా సార్వభౌమ లౌకిక ప్రజాస్వామ్య
గణతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేశాము.
రాజ్యాంగాన్ని గౌరవిద్దాం..
ముందు తరాలకు ఆ ఫలాలను అందిద్దాం..
భారత రాజ్యాంగ
దినోత్సవ
శుభాకాంక్షలతో...(నవంబర్ 26)
కందూరి మనోహర్ రెడ్డి
న్యాయవాది, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, తెలంగాణ
షాద్‌నగర్. 9866638733

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.300/-




వెల : ₹.100/-




వెల : ₹.400/-




వెల : ₹.300/-




వెల : ₹.60/-




వెల : ₹.250/-




వెల : ₹.50/-




వెల : ₹.200/-




వెల : ₹.500/-




వెల : ₹.100/-




వెల : ₹.499/-




వెల:₹.499/-




వెల :₹.450/-




వెల : ₹.999/-




వెల : ₹.125/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

**సాహిత్య నికేతన్ :** కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

**సాహిత్య నికేతన్ :** వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722.

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 06




మిమ్మల్ని ఆలోచింపజేసే ఇంటర్వ్యూలు,
ఆసక్తిని రేకెత్తించే సామాజిక, సాంస్కృతిక అంశాలను
జాగృతి ఇప్పుడు యూట్యూబ్ ద్వారా అందిస్తోంది.
జాతీయ దృష్టికోణంతో వివిధ అంశాలపై
మంచి ఆలోచనలు మన ముందుంచుతోంది.
రండి, జాగృతి యూట్యూబ్ ఛానల్‌ను చూడండి, సబ్‌స్క్రైబ్
చేయండి, మీ అభిప్రాయాలు అందరితో పంచుకోండి.

www.youtube.com/@Jagrititv

చెప్పండి మెచ్చండి పంచండి

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01